తెలంగాణ
# తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :244 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 17 మంగళవారం డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలంగాణ తెలుగు-వెలుగు తెలుగు జాతీయ దినపత్రిక ప్రతిక్షణం ప్రజల పక్షం
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 99484 62690



## సీఎం కావడంతో ఆయన మార్పు

### జమ్ముకశ్మీర్ సీఎంపై కాంగ్రెస్ పార్టీ సెటైర్లు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 16 తెలుగు వెలుగు:**

సీఎం అయిన తర్వాత జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ప్రతిపక్షాలకు సంబంధించిన సమస్యలపై ఆయన వైఖరి మారిందని కాంగ్రెస్ విమర్శించింది. ఒక ఇంటర్వ్యూలో ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ సీనియర్ నేత మాణికం ఠాగూర్ ఖండించారు. 'ఈవీఎంలకు వ్యతిరేకంగా మాట్లాడింది సమాజ్‌వాదీ పార్టీ, ఎన్సీపీ, శివసేన (యూబీటీ)లే. ఒమర్ అబ్దుల్లా దయచేసి మీ వాస్తవాలను పరిశీలించండి. కాంగ్రెస్ సీడబ్ల్యూసీ తీర్మానం ఈసీఐని మాత్రమే స్పష్టంగా సూచించింది. సీఎం అయిన తర్వాత భాగస్వామ్య పార్టీల పట్ల ఈ విధానం ఎందుకు?' అని ఎక్స్ పోస్ట్‌లో ప్రశ్నించారు. కాగా, ఒమర్ అబ్దుల్లా ఆదివారం పీటీఐకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఈవీఎంల పనితీరుపై కాంగ్రెస్ తరచూ విమర్శలు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. ఓటింగ్ పద్ధతిని ప్రశ్నించడంలో స్థిరంగా ఒక విధానానికి కట్టుబడి ఉండాలని అన్నారు. గెలిచినప్పుడు సంబరాలు చేసుకుని, ఓడినప్పుడు విమర్శలు చేయడం సరికాదని కాంగ్రెస్‌ను ఎద్దేవా చేశారు. ఓటింగ్ పద్ధతిపై నమ్మకంలేని పార్టీలు ఎన్నికల్లో పోటీ చేయకూడదని సూచించారు. ఈ నేపథ్యంలో ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ ఈ మేరకు స్పందించింది.

## జాబ్ క్యాలెండర్ ప్రకారమే నోటిఫికేషన్లు

### ఉద్యోగాల ఖాళీల అంచనా వేసి టీజీపీఎస్సీ ద్వారా పరీక్షలు : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**హైదరాబాద్, డిసెంబర్ 16 తెలుగు వెలుగు:**

వివరాలు 2లో

# రాజ్యాంగ పరిక్షణకు తీసుకున్న చర్యలేవీ

### రాజ్యాంగ పరిక్షణకు తీసుకున్న చర్యలేవీ
### నెహ్రూను విమర్శించడం ఎంతవరకు సబబు
### రాజ్యసభలో చర్చలో ఏకిపారేసిన మల్లిఖార్జున ఖర్గే



**న్యూఢిల్లీ,డిసెంబర్16తెలుగు వెలుగు:**

రాజ్యసభలో రాజ్యాంగంపై వాడీవేడి చర్చ కొనసాగింది. ఈ నేపథ్యంలో మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై విమర్శలు చేసిన కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, భాజపాపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే విరుచుకుపడ్డారు. నిర్మలా సీతారామన్ జేఎన్‌యూ నుంచి పట్టభద్రురాలు, ఆర్థిక నిపుణురాలు కావొచ్చు గానీ.. ఆమె చర్యలు మాత్రం బాగాలేవంటూ విమర్శించారు.'భాజపా విభజన సూత్రాన్ని నమ్ముతోంది. ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం కావాలి. భాజపా పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. నెహ్రూ, ఇందిరాగాంధీలను భాజపా కించపరుస్తోంది. దేశం కోసం భాజపా ఎప్పుడూ పోరాటం చేయలేదు. అలాంటి వ్యక్తులు నెహ్రూ గురించి మాట్లాడటం విడ్డూరం. రాజ్యాంగానికి భాజపా అనుకూలమా?

వివరాలు 2లో



### రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన
## చరిత్ర కాంగ్రెస్‌ది

### ఇప్పుడేమో రాజ్యాంగం అంటూ కలవరిస్తోంది
### లోక్‌సభలో దుయ్యబట్టిన మంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ,డిసెంబర్16తెలుగు వెలుగు:**

కుటుంబం కోసం రాజ్యాంగాన్నే మార్చివేశారని కాంగ్రెస్‌ను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ దుయ్యబట్టారు. ఇప్పుడు మాత్రం రాజ్యాంగ పరిరక్షణ గురించి ప్రసంగాలు చేస్తోందని సీతారామన్ మండిపడ్డారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకొని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా రాజ్యసభలో సోమవారం ప్రత్యేక చర్చ జరుగుతోంది. అధికార పక్షం తరఫున కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ చర్చను ప్రారంభించారు. ఈసందర్భంగా కాంగ్రెస్‌పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'రెండో ప్రపంచయుద్ధం తర్వాత దాదాపు 50 దేశాలకు స్వాతంత్ర్యం లభించింది. అవి రాజ్యాంగాన్ని రచించుకున్నాయి.

వివరాలు 2లో

## అప్పులపై ఆర్థిక మంత్రి తప్పుడు నివేదిక



### బీఆర్ఎస్‌కు భంగం కలిగిలా హక్కుల ఉల్లంఘన : మాజీ మంత్రి కేటీఆర్

**హైదరాబాద్, డిసెంబర్ 16 తెలుగు వెలుగు:**

తెలంగాణ అప్పులపై రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఉద్దేశపూర్తంగా తప్పుడు సమాచారం ఇచ్చారని, గత బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించినందుకు సభా హక్కుల ఉల్లంఘటన నోటీసు ఇస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అప్పులపై ఆర్థిక మంత్రి ప్రసంగం పూర్తిగా అవాస్తవం అని 'హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆన్ ఇండియన్ స్టేట్స్' పేరుతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల విడుదల చేసిన నివేదిక నిరూపించింది. 2014-15లో తెలంగాణ మొత్తం రుణాలు రూ.72 వేల 658 కోట్లు ఉండగా, 2024 మార్చి నాటికి ఈ రుణాల మొత్తం రూ.3,89,673 కోట్లకు చేరిందని ఆర్‌బీఐ వెల్లడించింది. అప్పులపై రాష్ట్ర ఆర్థిక మంత్రి ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇచ్చి గత బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించారు. అందువల్ల తెలంగాణ శాసనసభ కార్య విధాన, కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని 168 (1) నిబంధన ప్రకారం భారత రాష్ట్ర సమితి శాసనసభా పక్షం తరఫున ఆర్థిక మంత్రిపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇస్తున్నామని ఎక్స్ వేదికగా కేటీఆర్ వెల్లడించారు.

### వచ్చే ఎన్నికల్లో బీజేపీకి
## ఓటేయొద్దు
### ఢిల్లీ సీఎం అతిషి

**న్యూఢిల్లీ, డిసెంబర్ 16 తెలుగు వెలుగు:**

వచ్చే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఓటేయొద్దని అక్కడి ఓటర్లకు పిలుపునిచ్చారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న అతిషి.. సల్వార్ కమీజ్, శాలువా, రూ.500 మీ ఐదేళ్ల అవసరాలను తీర్చలేవని ప్రజలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

వివరాలు 2లో



### కొత్తగా 10 లక్షల
## రేషన్ కార్డులు
### 31 లక్షల మందికి ప్రయోజనం
### శాసన మండలిలో మంత్రి ఉత్తమ్ ప్రకటన

**హైదరాబాద్,డిసెంబర్16తెలుగు వెలుగు:**

ప్రభుత్వ అంచనా ప్రకారం.. కొత్తగా పది లక్షల కొత్త రేషన్ కార్డుల మంజూరు ఉండవచ్చని..

వివరాలు 2లో



### నేడు లోక్‌సభ ముందుకు
## జమిలి బిల్లు
### సభలో ప్రవేశ పెట్టనున్న న్యాయశాఖ మంత్రి
### అనంతరం జెపిసికి పంపేందుకు సిద్ధం

**న్యూఢిల్లీ,డిసెంబర్16తెలుగు వెలుగు:**

దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి రూపొందించిన రెండు కీలక బిల్లులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఒకే దేశం-ఒకే ఎన్నిక లక్ష్యంతో దేశమంతా ఒకేసారి నిర్వహించే

వివరాలు 2లో



తెలుగు-వెలుగు

# సంపాదకీయం

## రక్షణ కవచం
# నిర్లక్ష్యం ఫలితం

నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ప్రయాణం ప్రమాదకరమైనదిగా మారింది. ఇటీవల కాలంలో పెరుగుతున్న ఘటనలు ..మన ముందున్న లెక్కలు ఈ విషయం చెబుతున్నాయి. ముఖ్యంగా టూవీలర్ ప్రమాదలు ఎక్కువగా జరుగుతున్నాయి. వాహన ప్రమాదాలలో చనిపోతున్న వారు కూడా ద్విచక్ర వాహనదారులే అధికం. దీనికి వారి నిర్లక్ష్యం కూడా కారణమవుతోంది. బైక్ నడపడంలో తాము నేర్పరులమని, హెల్మెట్ అవసరం లేదని, ఇది శిరోభారమని భావించేవారు మనలో చాలా మందే ఉన్నారు. హెల్మెట్ భారం కాదు అది ఒక రక్షణ కవచం.

యువత బైక్ ఎక్కితే చాలు రయ్ రయ్ మని దూసుకుపోతుంటారు. మితిమీరిన వేగం, మద్యం మత్తులో నడపడం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం పరిపాటిగా మారింది. ఇటీవల యువత సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్‌రూట్, ఓవర్‌టేక్ చేయడం, నిర్లక్ష్యంగా హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేస్తూ ప్రాణాలు తీసుకుంటున్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్న సంఘటనలు ఇటీవల ఎక్కువయ్యాయి.

శరీరానికి తలకాయ ప్రధానం, ఇంద్రియాలలో నైనం ప్రధానం, షడ్రుచులలో ఉప్పు ప్రధానం, నదులకు నీరు ప్రధానం' అని సుభాషిత రత్నావళి చెబుతుంది. కానీ, శిరస్సుకు శిరస్త్రాణం ప్రధానం అని జీవితం చెబుతుంది. ఉరుకుల పరుగుల జీవితంలో వేగానికున్న ప్రాధాన్యత భద్రతకు ఇవ్వకపోవడంతో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. హెల్మెట్ లేకపోతే ఏమౌతుందిలే అన్న చిన్నపాటి నిర్లక్ష్యం వల్ల ఎంతోమంది యువకులు ప్రాణాలను కోల్పోతున్నారు. దేశంలో ఏడాదికి సగటున 1.78లక్షల మంది రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారని, అందులో 60మంది 18నుంచి 34 ఏళ్లలోపు వారేనని సాక్షాత్తూ కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఇటీవల లోక్‌సభలో వెల్లడించారు. దేశంలో ప్రతి గంటకూ దాదాపు 53 ప్రమాదాలు, 19 మరణాలు జరుగుతున్నాయి. దీనిలో 45శాతం ద్విచక్ర వాహన ప్రమాదాలే. దేశంలో ప్రస్తుతం యువ జనాభా ఎక్కువగా వుంది. అయితే, ప్రస్తుతం 15 ఏళ్ల లోపు వున్న బాలల శాతం 2036 నాటికి గణనీయంగా తగ్గనుందని 'భారతదేశంలో మహిళలు-పురుషులు 2023' నివేదిక వెల్లడిస్తోంది. దీనికంటే ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే ద్విచక్ర వాహన ప్రమాదాలలో చనిపోతున్న వారిలో ఎక్కువమంది యువతే కావడం. తెలుగు రాష్ట్రాలలో హెల్మెట్ ధరించకుండా బైక్‌లు నడుపేవారి సంఖ్య అధికంగా ఉంది. హెల్మెట్ ధారణ తప్పనిసరి చేయాలని ఎ.పి హైకోర్టు గతంలోనే స్పష్టం చేసింది. తాజాగా 'హెల్మెట్ పెట్టుకోకపోవడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నా యని, గత జూన్ నుంచి సెప్టెంబర్ మధ్యకాలంలో హెల్మెట్ ధరించకపోవడం వల్ల ఏపీలో 667 మంది చనిపోయారని' తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. హెల్మెట్ వినియోగించేలా చేయడంలో పోలీసులు కఠినంగా వ్యవహరించకపోవడం వల్లే అంతమంది చనిపోయారని, పోలీసుల అలసత్వం వల్లే ఈ పరిస్థితి నెలకొందని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఒక పరిమితి వరకే బండి వేగం మన చేతుల్లో వుంటుంది. ఆ పరిమితి దాటితే ఆ వేగాన్ని కంట్రోల్ చేయడం కష్టం. వేగాన్ని నియంత్రిం చుకోలేకపోతే అది ప్రమాదానికి దారితీస్తుంది. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ పెట్టుకోవాలని 'మోటారు వాహనాల చట్టం

1998లోని 129, 177 సెక్షన్లు చెబుతున్నాయి. దీని ప్రకారం జరిమానా విధించడమే కాదు, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే అవకాశం కూడా వుంటుంది.

మనం ప్రయాణించే రోడ్డు రేస్ ట్రాక్ కాదు. వాహనం ఎక్కగానే రేసింగ్ మూడ్‌లోకి వెళ్లిపోవడం వల్ల కోరి ప్రమాదాన్ని తెచ్చుకోవడమే అవుతుంది. టైర్లు, బ్రేకులు, బైక్ కండిషన్ పట్ల శ్రద్ధ పెట్టాలి. చాలావరకు రోడ్డు ప్రమాదాలు, టైర్లు, బ్రేకులు విఫలమవడం వల్లనే జరుగుతాయి. హెల్మెట్ ధరిస్తే? ప్రాణాలు కోల్పోకుండా కనీసం గాయాలతోనైనా బయటపడే అవకాశం వుంటుంది. హెల్మెట్లు ప్రమాదాలలో మరణాన్ని నివారించగలవు, నిరోధించగలవు. అయితే, అది మాత్రమే చాలదు. బైక్ నడిపేటప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరించడం మీకే కాదు, తోటి ప్రయాణీకులకు కూడా ప్రమాదమే నన్న విషయం గుర్తించాలి.

## వచ్చే ఎన్నికల్లో బీజేపీకి
# ఒటేయొద్దు

మొదటి పేజీ తరువాయి

ఎన్నికలప్పుడు బీజేపీ ఇచ్చే వాటి కోసం ఆశపడొద్దని అతిషి సూచించారు. అర్వింద్ కేజ్రీవాల్ ఆలోచనల నుంచి వచ్చిన ఉచిత కరెంట్, ఉచిత తాగునీరు, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మొహల్లా క్లినిక్‌లలో ఉచిత వైద్యం లాంటి మీ ఐదేళ్ల అవసరాలను తీర్చగలుగుతాయని చెప్పారు. ఢిల్లీలో పేదల కోసం పనిచేసే నాయకుడు అర్వింద్ కేజ్రీవాల్ ఒక్కరేనని అతిషి అన్నారు. కాబట్టి పేదలు బీజేపీ నాయకులతో చాలా జాగ్రత్తగా ఉండాలని అతిషి చెప్పారు. ఎందుకంటే బీజేపీ నాయకులు అభివృద్ధి పేరుతో పేదల ఆవాసాలను ధ్వంసం చేస్తారని, పేదల ఓట్లను తొలగిస్తారని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అధికార ఆప్, ప్రతిపక్ష బీజేపీ నేతలు ఇప్పటి నుంచే వ్యూహాలకు పదును పెడుతున్నారు.

## రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన
# చరిత్ర కాంగ్రెస్‌ది

మొదటి పేజీ తరువాయి

కాలక్రమంలో పలు దేశాలు తమ రాజ్యాంగం అసలు ఉద్దేశాన్ని మార్చివేశాయి. కానీ మన రాజ్యాంగం మాత్రం కాలపరీక్షలను తట్టుకొని నిలబడింది. వాక్ స్వాతంత్ర్యాన్ని అణచివేసేందుకు కాంగ్రెస్ సవరణలు చేసింది.ఇందిర హయాంలో విధించిన ఎమర్జెన్సీ, 42వ రాజ్యాంగ సవరణ గురించి ఆమె ప్రస్తావించారు. 'కాంగ్రెస్ చేసిన సవరణలు రాజ్యాంగం బలోపేతానికి కాదు. అధికారంలో ఉన్నవారిని రక్షించుకోవడానికి.. కుటుంబం కోసం ఈ పక్రియను ఉపయోగించారు' అని వ్యాఖ్యలు చేశారు. ఇందిర అధికారంలో ఉన్నప్పుడు రాజ్యాంగాన్ని నిలిపివేయాలని ప్రయత్నించారని భాజపా చీఫ్, కేంద్రమంత్రి జేపీ నడ్డా విమర్శించారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ (అనీనిణస।బబ) నుంచి అభ్యంతరం వ్యక్తమైంది.

## జాబ్ క్యాలెండర్ ప్రకారమే
# నోటిఫికేషన్లు

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్లు జాబ్ కేలండర్ ఆధారంగా ఉంటాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఉద్యోగాల ఖాళీలు అంచనా వేసి టీజీపీఎస్సీ ద్వారా పరీక్షలను నిర్వహిస్తామన్నారు. ప్రశ్నపత్రాల లీక్, మాల్ ప్రాక్టీస్ జరుగకుండా పారదర్శకంగా పరీక్షల నిర్వహణ చేపడుతున్నామని తెలిపారు. శాసన మండలిలో ఆయన మాట్లాడారు. ఉద్యోగాల భర్తీ కోసమే జాబ్ క్యాలెండర్ ప్రకటించామని దశలవారీగా భర్తీ చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో నియామకాలు చేపడతామన్నారు. కాగా, 'అదిగో జాబ్ క్యాలెండర్.. ఇదిగో జాబ్ క్యాలెండర్' అంటూ నిరుద్యోగులను ఊరించిన రేవంత్‌రెడ్డి సర్కారు, ఈ ఏడాది ఆగస్టు 3న గత అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఖాళీల వివరాల్లేని.. నోటిఫికేషన్, పరీక్షల తేదీల్లేని జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి ఉసూరుమనిపించింది. జాబ్ క్యాలెండర్‌లో మొత్తం 20 రకాల షెడ్యూళ్లను ప్రకటించగా వీటిలో అర్హత పరీక్ష అయిన టెట్ రెండు సార్లు ఉన్నది. మిగతా 18లో గ్రూప్-1, 2, 3 నోటిఫికేషన్లు గతంలో జారీ అయినవే కావడం గమనార్హం. పరీక్షలు మాత్రమే నిర్వహించాల్సి ఉన్న వీటిని కూడా కొత్త జాబ్ క్యాలెండర్‌లో ప్రకటించి కాంగ్రెస్ సర్కారు తన ఖాతాలో వేసుకున్నది. యూపీఎస్సీ ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తుంది. నోటిఫికేషన్ తేదీ, దరఖాస్తు గడువు, రాత పరీక్ష తేదీ లాంటి పూర్తి వివరాలు అందులో పొందుపరుస్తుంది. కానీ రేవంత్ సర్కారు ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌లో ఇవేవీ లేవు. కేవలం ఫలానా నెలలో నోటిఫికేషన్ ఇస్తాం.. ఫలానా నెలలో పరీక్ష నిర్వహిస్తామన్న వివరాలు మాత్రమే ప్రకటించారు.

# నెహ్రూ లేఖలను మాకు అప్పగించండి

## రాహుల్ గాంధీకి కేంద్ర ప్రభుత్వం లేఖ

**న్యూఢిల్లీ, డిసెంబర్ 16 తెలుగు వెలుగు:**

భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ రాసిన లేఖల విషయంపై కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి కేంద్ర ప్రభుత్వం లేఖ రాసింది. నెహ్రూ రాసిన లేఖలను తిరిగి అప్పగించాలని ప్రధానమంత్రి సంగ్రహాలయం కోరింది. 2008లో ఆ లేఖలను సోనియా గాంధీ తీసుకెళ్లినట్లు పేర్కొంది. వాటిని తిరిగి అప్పగించే విషయంలో సహకరించాలని లేఖలో విజ్ఞప్తి చేసింది. చరిత్రక ప్రాముఖ్యత కలిగిన నెహ్రూ లేఖలను జవహర్‌లాల్ నెహ్రూ మెమోరియల్ 1971లో నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీకి అప్పగించింది. అయితే 2008లో యూపీఏ ప్రభుత్వ హయాంలో ఆ లేఖలను సోనియా గాంధీకి పంపారు. అప్పటి నుంచి అవి సోనియా వద్దే ఉన్నాయి. ఆ లేఖలను తిరిగి అప్పగించాలని ఈ ఏడాది సెప్టెంబర్‌లోనే ప్రధాన మంత్రి లైబ్రరీ కోరింది. దీనిపై స్పందించకపోవడంతో రాహుల్ గాంధీకి డిసెంబర్ 10న మరోసారి లేఖ రాసింది. కనీసం ఫొటో కాపీలు లేదా డిజిటల్ కాపీలైనా అందజేయాలని అందులో కోరింది.

# బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు

## లోక్‌సభలో ఆందోళన వ్యక్తంచేసిన ప్రియాంక

## తక్షణ చర్యలకు ప్రభుత్వానికి డిమాండ్

**న్యూఢిల్లీ,డిసెంబర్16తెలుగు వెలుగు:**



బంగ్లాదేశ్ ఘటనలపై కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేసింది. ఆ దేశంలో మైనారిటీలు, హిందువులపై దాడులు జరుగుతున్న ఘటనలపై లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ మాట్లాడారు. ఆ దాడులపై భారత్ గళం విప్పాలని కోరారు. 'బంగ్లాదేశ్ లో మైనారిటీలైన హిందూ, క్రిస్టియన్‌లపై జరుగుతున్న దాడులపై భారత ప్రభుత్వం గళం విప్పాలి. ఆ దేశంతో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దేందుకు అక్కడి ప్రభుత్వాన్ని కోరాలని అన్నారు. విజయ దివస్ సందర్భంగా 1971 యుద్ధంలో అమరులైన వారికి లోక్‌సభ వేదికగా సెల్యూట్ చేశారు. ఆనాటి తూర్పు పాకిస్థాన్ పరిస్థితిని ఇందిరాగాంధీ ధైర్యంగా చక్కదిద్దారని కొనియాడారు. ఇకపోతే ప్రియాంకా బ్యాగ్ అందరి దృష్టిని ఆకర్షించింది. దానిపై 'పాలస్తీనా' అని ఇంగ్లీష్‌లో రాసి ఉంది. ఇజ్రాయెల్ దాడులతో దుర్భర పరిస్థితులను అనుభవిస్తోన్న పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా ఆమె దానిని తీసుకువచ్చారు. ఇదిలా ఉంటే.. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్‌హసీనా దేశం విడిచివెళ్లిన తర్వాత బంగ్లాలో హిందూ మైనార్టీలపై దాడులు పెరిగి పోతున్నాయి. ముఖ్యంగా ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టుతో పరిస్థితి మరింత దిగజారింది. ఆయనకు న్యాయసాయం అందించడంపై కూడా ఆందోళనలు నెలకొన్నాయి.దీనిపై ఇటీవల విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ మాట్లాడుతూ.. దాడులను నివారించడానికి ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం మైనారిటీలు, హిందువుల భద్రతకు తగిన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. ఈవిషయంపై ఇటీవల భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బంగ్లాదేశ్‌కు వెళ్లి అక్కడి నేతలతో చర్చలు జరిపారన్నారు.

## రాజ్యాంగ పరిక్షణకు తీసుకున్న
# చర్యలేవీ

మొదటి పేజీ తరువాయి

వ్యతిరేకమా? ప్రాథమిక సమస్యల పరిష్కారానికి భాజపాకు ఆసక్తిలేదు అంటూ విమర్శలు చేశారు.. జాతీయ జెండా, రాజ్యాంగాన్ని ఎప్పుడూ గౌరవించని వారు.. రాజ్యాంగంపై మాకు పాఠాలు చెబుతున్నారు. అవాస్తవాలతో దేశాన్ని తప్పుదోవపట్టిస్తున్నారు. గోబెల్స్ కంటే కూడా అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ తెచ్చిన ఆహార భద్రత చట్టం కొవిడ్ సమయంలో పేదలను ఆదుకొంది. రాజ్యాంగం బలోపేతానికి ప్రధాని ఏం చర్యలు తీసుకున్నారు? ఏం సాధించామో ఎవరికి వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలి' అన్నారు. 'మనుస్మృతి ఆధారంగా లేదని రాజ్యాంగాన్ని ఆరెస్సెస్ వ్యతిరేకించింది. రాజ్యాంగాన్ని, జాతీయ జెండాను వారు అంగీకరించలేదు. 2002 జనవరి 26న తొలిసారి ఆరెస్సెస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఎగురవేయాల్సిన తప్పనిపరిస్థితి ఎదురైంది. ప్రధాని నరేంద్ర మోదీ అవాస్తవాలు చెబుతున్నారు. ప్రజలకు రూ.15లక్షలు చొప్పున వేస్తానని అవాస్తవాలు చెప్పారు. రాజ్యాంగాన్ని బలోపేతం చేసేందుకు గత 11 ఏళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ ఏం చేశారు? 1971లో పాకిస్థాన్‌ను భారత్ ఓడించి తూర్పుపాకిస్థాన్‌కు (నేటి బంగ్లాదేశ్) విముక్తి కల్పించిన రోజు (డిసెంబర్ 16న)ను విజయ్ దివస్‌గా చేసుకొంటున్నాం. బంగ్లాదేశ్‌లో మైనార్టీలను ఆదుకోవడంలో ఇందిరా గాంధీని భాజపా నేతలు స్ఫూర్తిగా తీసుకోవాలి' అని సూచించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళు పూర్తయిన సందర్భంగా రాజ్యసభలో చర్చ మొదలయ్యింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేత మల్లికార్జున ఖర్గే సోమవారం సభలో ప్రసంగిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 'అమిత్ షా పెద్ద వాషింగ్ మిషన్ కొన్నాడు. ఆ మెషిన్‌లోకి ఎవరెళ్లినా.. వారు పరిశుద్ధులై బయటకొస్తారు' అని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షపార్టీ నేతలపై ఈడి దాడులతో కేంద్రం అవినీతిపరులుగా ముద్ర వేస్తోంది. ఆ సమయంలో వారు బిజెపిలోకి చేరుతున్నారు. వీరలా బిజెపిలోకి చేరగానే.. అవినీతిపరులు కాస్తా.. నీతిపరులైపోతున్నారన్న అర్థం వచ్చేలా సభలో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఏదైనా రాష్ట్రం లేదా ప్రాంతంలో మీకు వ్యతిరేకంగా ఓటు వేస్తే? వ్యతిరేకంగా మీరు ప్రతీకారం తీర్చుకోకూడదు' అని ఖర్గే హితవు పలికారు. కాగా, ఎగువ సభలో మణిపూర్ సంక్షోభం అంశాన్ని ఖర్గే లేవనెత్తారు. ప్రధాని మోడీ ఎన్నికలు ఎక్కడుంటే అక్కడికి వెళ్తారు. కానీ ఆయన ఇంతవరకు మణిపూర్ వెళ్లలేదు. అక్కడికెళ్లేందుకు ఆయన ఇష్టపడడం లేదు అని ఖర్గే విమర్శించారు. అదే సమయంలో రాహుల్ మణిపూర్‌కి వెళ్లారని, అక్కడి యాత్ర చేపట్టారని ఖర్గే గుర్తు చేశారు. 'మీకు చాలా భద్రత ఉంది. అయినా మణిపూర్‌కి మీరెందుకు వెళ్లడం లేదు? మీరు ఈ సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదు' అని ఖర్గే ప్రధానిని నిలదీశారు.

## కొత్తగా 10 లక్షల
# రేషన్ కార్డులు

మొదటి పేజీ తరువాయి

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. తద్వారా 31 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. కొత్త రేషన్ కార్డుల మంజూరికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వేను కుడా ఆధారం చేసుకుంటామన్నారు. కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరీతో.. ప్రభుత్వంపై అదనంగా రూ.956 కోట్ల భారం పడుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ కార్డులను జారీ చెయ్యబోతున్నట్లు ఉత్తమ్ వెల్లడించారు ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులలో అదనపు పేర్ల నమోదుకు.. మీ సేవ కేంద్రం ద్వారా గడిచిన పదేళ్లుగా వచ్చిన 18 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ ఉపసంఘం నియమించారని చెప్పారు. తనను ఛైర్మన్‌గా, సహచర మంత్రులు దామోదరం రాజనరసింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు సభ్యులుగా ఉన్నారని వెల్లడించారు. ఈ ఉప సంఘం పలుమార్లు సమావేశమై.. సిఫారసులను కేబినెట్ ఆమోదం కోసం పంపించినట్లు తెలిపారుతెల్ల రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియలో సుప్రీంకోర్టుకు సక్సేనా కమిటీ సమర్పించిన సిఫారసులను పరిగణనలోకి తీసుకున్నట్లు ఉత్తమ్ చెప్పారు. అంతే గాకుండా రాష్ట్రంలోని శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లోక్‌సభ, రాజ్యసభ సభ్యుల నుండి సేకరించిన సూచనలను కుడా మంత్రివర్గ ఉప సంఘం పరిగణనలోకి తీసుకున్నట్లు ఆయన చెప్పారు. వీటన్నింటినీ అధ్యయనం చేసిన ఉపసంఘం.. కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరికి అర్హతా ప్రమాణాలు నిర్ణయిస్తూ చేసిన సిఫారసులు.. కేబినెట్ ముందుంచినట్లు ఆయన వివరించారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న చౌక ధరల దుకాణాల డీలర్ల భర్తీ ప్రక్రియను చేబడతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. కొత్తగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీలతో పాటు తాండాలలో కుడా చౌక ధరల దుకాణాల ఏర్పాటు చేస్తామన్నారు. చౌక ధరల దుకాణాల ద్వారా ఇప్పటి వరకు పంపిణీ చేస్తున్న దొడ్డు రకం బియ్యాన్ని ప్రజలెవ్వరు వినియోగించక పోవడంతో.. దారి మళ్లుతున్న వాస్తవాన్ని ప్రభుత్వం గుర్తించిందన్నారు. అందుకే తెల్ల రేషన్ కార్డు దారులందరికి ఇకపై సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు స్పష్టం చేశారు.తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా ప్రాంతంలో.. 91 లక్షల 68 వేల 231 రేషన్ కార్డులు ఉందేవన్నారు. మొత్తం లబ్ధిదారుల సంఖ్య 3.38 కోట్లని ఆయన సభకు వివరించారు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం ఇక్కడి నుండి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు తమ తమ ప్రాంతాలకు తిరిగి వెళ్లారని.. 2 లక్షల 46 వేల 324 రేషన్ కార్డులు రద్దు అయినట్లు ఉత్తమ్ వెల్లడించారు. తెలంగాణా ఏర్పడ్డాక 2.7 కోట్ల లబ్ధిదారులకు గాను మొత్తం 89 లక్షల 21 వేల 907 తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయన్నారు.

## నేడు లోక్‌సభ ముందుకు
# జమిలి బిల్లు

మొదటి పేజీ తరువాయి

జమిలి ఎన్నికలపై లోక్‌సభలో బిల్లులను ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమైనట్లు తెలిసింది. మంగళవారం లోక్‌సభలో ఈ బిల్లులను ప్రవేశ పెట్టనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తాజాగా వెల్లడించాయి. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ 129వ రాజ్యాంగ సవరణ బిల్లు కింద జమిలి బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు తెలిపాయి. ఆ తర్వాత దీనిని చర్చ కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపనున్నారు. వాస్తవానికి రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు, కేంద్ర పాలిత ప్రాంత చట్టాల సవరణ బిల్లును సోమవారం సభలో ప్రవేశ పెట్టనున్నట్లు ముందుగా వార్తలు వచ్చాయి. అయితే తాజాగా రివైజ్ చేసిన లోక్‌సభ బిజినెస్ జాబితాలో వీటిని తొలగించారు. లోక్‌సభ కార్యదర్శి విడుదల చేసిన రివైజ్డ్ జాబితాలో సోమవారం ఈ రెండు బిల్లులకు సంబంధించిన అజెండాను పెట్టలేదు. దీంతో ఈ బిల్లులు నేడు సభ ముందుకు రాలేదు. మంగళవారం ఈ బిల్లులు లోక్‌షభ ముందుకు రానున్నట్లు ప్రభుత్వ వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడమే జమిలి ఎన్నికల ప్రధాన ఉద్దేశం. వాస్తవానికి మన దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ కొత్తదేమీ కాదు. 1952లో తొలి సాధారణ ఎన్నికలు మొదలుకొని, 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే అనంతర కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం తదితర కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది. ఈ క్రమంలో మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకు ఉద్దేశించిన 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' ప్రణాళికకు శ్రీకారం చుట్టారు. ఎట్టకేలకు పార్లమెంట్ ముందుకు ఈ బిల్లు రానుంది. దీనికోసం ప్రతిపాదించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా మరో బిల్లును కేంద్రం మంగళవారం లోక్‌సభ లో ప్రవేశపెట్టనుంది. జమిలి ఎన్నికల నిర్వహణపై అనేక అనుమానాలు నెలకొన్నవేళ దీనిపై విస్తృత సంప్రదింపుల కోసం బిల్లులను జాయింట్ పార్లమెంటరీ కమిటీ (ఏఖఅ)కి పంపించాలని స్పీకర్ ఓం బిర్లాను కేంద్రమంత్రి అభ్యర్థించనున్నారు. అనంతరం దీనిపై ప్యానెల్ కమిటీ ఏర్పాటుకు సభ్యులను ప్రతిపాదించాలని సభాపతి పార్టీలను కోరనున్నారు. సాయంత్రానికి కమిటీ సభ్యులను ప్రకటించే అవకాశం ఉంది. పార్లమెంట్‌లో పార్టీల సంఖ్యాబలం ఆధారంగా కమిటీలో వారికి చోటు దక్కుతుంది. అంటే అతిపెద్ద పార్టీ అయిన భాజపా నుంచి ఒక ఎంపీ కమిటీ ఛైర్మన్‌గా ఉంటారు. తొలుత ఈ ప్రతిపాదిత కమిటీకి 90 రోజుల సమయం కేటాయిస్తారు. అవసరాన్ని బట్టి ఆ తర్వాత దాన్ని పొడిగిస్తారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలతో పాటే స్థానిక సంస్థల ఎన్నికలనూ నిర్వహించాలని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆధ్వర్యంలోని కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో జమిలి ప్రణాళికకు ఇటీవల కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. స్థానిక సంస్థల ఎన్నికల విషయాన్ని ప్రస్తుతానికి పక్కనబెట్టి.. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కోసం రూపొందించిన రెండు బిల్లులను కేంద్ర కేబినెట్ ఈనెల 12న ఆమోదించింది. వీటిని ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే లోక్‌సభ ముందుకుతీసుకురావాలని కేంద్రం కృతనిశ్చయంతో ఉంది. ప్రస్తుత శీతాకాల సమావేశాలు ఈనెల 20తో ముగియనున్నాయి.

## సమాచార హక్కు చట్టం

# సామాన్యుడి చేతిలో వజ్రాయుధం

### సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి రంగారెడ్డి జిల్లా**



సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రంగారెడ్డి జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులుగా రామగళ్ళ శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మల్లం శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షురాలిగా వేముల పుష్పలత, సంయుక్త కార్యదర్శిగా దీపక్ కులకర్ణి, గ్రేటర్ హైదరాబాద్ అధికార ప్రతినిధిగా రాసునూరి లక్ష్మణ్ ను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పకడ్బందీగా అమలు చేయాలని, ఆర్‌టిఐ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలుకోరిన సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాలని, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగినప్పుడు, ప్రాణహాని ఉన్నప్పుడు కేవలం 48 గంటలలో సమాచారం అధికారులు ఇవ్వాలని అన్నారు.సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం అని ప్రజలతోపాటు అధికారులు కూడా ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ పంచాయతి నుండి మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని 30 రోజుల్లో సమాచారం తీసుకోవచ్చని అన్నారు. ఈ చట్టాన్ని ప్రజా ప్రయోజనాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని దుర్వినియోగం చేయకూడదని అవసరమైన సమాచారం మేరకే ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం తీసుకోవాలని సూచించారు. రంగారెడ్డి జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులుగా ఎన్నికైన రామగళ్ళ శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మల్లం శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షురాలుగా వేముల పుష్పలత, సంయుక్త కార్యదర్శిగా దీపక్ కులకర్ణి, గ్రేటర్ హైదరాబాద్ అధికార ప్రతినిధిగా రాసునూరి లక్ష్మణ్ లు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీలు మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రతి పౌరుడు దరఖాస్తు చేసుకొని తనిఖీ చేయవచ్చున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెన్నెముక అయిన సమాచార హక్కు చట్టం 2005 కు సంబందించిన 4 (1) బి సంబంధించిన 17 అంశాల సమాచారం, రిజిస్టర్ 1, రిజిస్టర్ 2 న గల కాపీలను ఉచితంగా, స్వచ్ఛందంగా ప్రజలకు కోరినప్పుడు



అధికారులు ఇవ్వాలని అన్నారు.మూడో వ్యక్తి సమాచారం విషయంలో ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే సమాచారం అయితే సెక్షన్ 11 (1) ప్రకారంగా దరఖాస్తుదారునికి అధికారులు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇవ్వని అధికారులకు కనిష్టంగా 250 నుండి గరిష్టంగా 25 వేల వరకు జరిమానాలు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ విధిస్తారు అని అన్నారు.సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సిబిఐ, సిఐడి, కోర్టు జడ్జిమెంట్, దేశ భద్రత సమాచారం, పోలీస్ స్టేషన్ భద్రత, ఆయుధాల సమాచారాన్ని మినహాయించబడిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని బయటకు తీయాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి, రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శి ఎర్రబెల్లి ప్రగతి,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ముచ్చర్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన

### ఖేడ్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 15**

నారాయణఖేడ్ పట్టణంలో కరసగుత్తి రహదారి నుండి కంగ్టి రహదారి వరకు ఫార్మేషన్ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్, కౌన్సిలర్లతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ఆదేశాల మేరకు నారాయణఖేడ్ పట్టణంలోని కాశినాథ్ మందిరం వెనుక నుండి మూడు కిలోమీటర్ల మేరకు ఫార్మేషన్ రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. ఈ రోడ్డు నిర్మాణం వల్ల నారాయణఖేడ్ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ జరుగుతుందని, అంతే కాకుండా కంగ్టి నుండి బీదర్ వెళ్లే వాహనదారులకు సౌకర్యం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజేష్, మాజీ ఎంపీటీసీలు రామకృష్ణ, పండరీ రెడ్డి, స్థానికులు రాములు తదితరులు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన

### మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి డిసెంబర్ 15**

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని రాంతీర్థ్ గ్రామానికి చెందిన నరసింహులు గారి ఆసుపత్రి వైద్య ఖర్చులకొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 60,000 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు యువ నాయకులు ప్రశాంత్ సాగర్, మహేందర్ గౌడ్, ప్రమోద్ గౌడ్ తదితరులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## కాంగ్రెస్ పాలనలో ఏడాది కాలం ముగిసినా

# ఆర్థిక సమస్యల పరిష్కారంలో అలసత్వమేల?

### టీపీటీఎఫ్ హైదరాబాద్ జిల్లా మెమోరాండం.

**(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

ప్రజా పాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా టీచర్లకు, విద్యారంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ, విద్యారంగానికి, ఉపాధ్యాయులకు ఇచ్చిన చాలా హామీలు నేటికీ నెరవేర్చకపోవడం, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ జిల్లా అదనపు కలెక్టర్ ముకుంద రెడ్డి గారి ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారికి టీపీటీఎఫ్ హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆధ్వర్యంలో మెమోరాండం అందజేశారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఉపాధ్యాయులకు హామీ ఇచ్చిన ప్రకారం రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న అన్ని రకాల బిల్లులను సత్వరమే విడుదల చేయాలని, ఇకనుంచి ఎప్పటి బిల్లులు అప్పుడే చెల్లించాలని, ఉద్యోగ విరమణ పొందిన వారికి ఇవ్వాల్సిన చెల్లింపులు వెంటనే అందజేయాలని ఆ లేఖలో డిమాండ్ చేశారు.జి.ఓ.317 వల్ల స్థానికత కోల్పోయిన అందరిని బేషరతుగా సొంత జిల్లాలకు పంపాలని, పెండింగ్లో ఉన్న డి. ఏ. లను విడుదల చేయాలని, అధికారంలోకి వచ్చిన ఆరు నెల్లలో పి.ఆర్.సి. అమలు చేస్తామన్న, సీపీఎస్ ను రద్దు చేస్తామన్న వాగ్దానాన్ని ఇప్పటికైనా నిలుపుకోవాలని, విద్యారంగానికి బడ్జెట్ లో 15 శాతం నిధులు కేటాయించి పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.వేంకటేశ్వర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బి.రాంబాబు, రాష్ట్ర కౌన్సిలర్ ఏ.రమణారావు, ఉపాధ్యక్షులు జి.గీత, బాలాజీ మరియు రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీర్ఘకాలంగా టీచర్లు ఎదురుచూసిన బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేసినందుకు, %ఙజుజు%-24 ద్వారా నూతన ఉపాధ్యాయులను భర్తీ చేసినందుకు, పారిశుద్ధ్య సిబ్బందిని తాత్కాలిక ప్రాతిపదికన నియమించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామని అయితే వీటితో పాటు ఎన్నికల సమయంలో ప్రభుత్వం విద్యారంగానికి, ఉపాధ్యాయులకు ఇచ్చిన ఇంకా కొన్ని ముఖ్యమైన హామీలను ఏడాది పాలన సందర్భంగా గుర్తు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ కు దీటుగా తీర్చి దిద్దుతామని అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ప్రారంభించి కొన్ని పనులు పూర్తి చేశారు. వాటితో పాటు అవసరమైన చోట తరగతి గదులు, అదనపు గదులు నిర్మించాల్సిందిగా




కోరుతున్నామనిబీ అలాగే ప్రజల్లో ప్రైవేట్ పాఠశాలల పట్ల ఉన్న ఆకర్షణను తగ్గించి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వ పరంగా నిర్మాణాత్మక కృషి కొనసాగించాల్సిందిగా కోరుతున్నామన్నారు.ఈ సందర్భంగా పెండింగ్లో ఉన్న అన్ని రకాల బిల్లులను తక్షణమే చెల్లించాలి. ఇకమీద పెండింగ్లో ఉంచకుండా ఎప్పటికప్పుడే చెల్లించాలి. ఉద్యోగ విరమణ చేసిన వారికి అన్ని రకాల చెల్లింపులు వెంటనే పూర్తి చేయాలి. %ఙూా% ను రద్దు చేసి %ఙూా% ను అమలు చేయాలిపెండింగ్లో ఉన్న అన్ని %ఇూా%.లను ప్రకటించాలి. %+.ూ%.317 ద్వారా స్థానికత కోల్పోయిన అందరినీ బేషరతుగా స్థానిక జిల్లాలకు పంపాలి. మ్యూచువల్ బదిలీ పొందిన వారికి సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలి.అరు నెల్లలోగా %ూఙజ% అమలు చేస్తాం వాగ్దానం మేరకు వెంటనే అమలుకు చర్యలు చేపట్టాలి. ఇచ్చిన హామీ మేరకు విద్యారంగానికి బడ్జెట్లో 15% నిధులు కేటాయించాలి.అన్ని యాజమాన్యాల్లో హెల్త్ కార్డులు మంజూరు చేసి, అన్ని రకాల వ్యాధులకు ప్రభుత్వ ప్రైవేట్ హాస్పిటల్స్ లో మెరుగైన వైద్యం అందించాలి.సర్వీస్ నిబంధనల సమస్యలు పరిష్కరించి, %ఙజూా, ఇఎ. ఇజూా, డీ.జుఎ., ఐ×జు% లెక్చరర్, %జీూ% వంటి పదోన్నతులు కల్పించాలని వారు ఓ పత్రికా ప్రకటనలో డిమాండ్ చేశారు.

## ఈనెల 18 న శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**తెలుగు వెలుగు ప్రతినిధి. రాయికల్. డిసెంబర్ 16.**

రాయికల్ పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 18 నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ మరియు పురోహితులు వేణుగోపాలస్వామి, శ్రీకాంత్ తెలిపారు. 18వ తేదీ బుధవారం సాయంత్రం పుణ్యావాచన%శీ%, 19వ తేదీ గురువారం ఉదయం మరియు సాయంత్రం హోమము, 20వ తేదీ శుక్రవారం రోజు ఉదయము హోమము మధ్యాహ్నం 11 గంటలకు స్వామి వారి కళ్యాణము అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించబడును అని, ఇట్టి కార్యక్రమానికి సహాయ, సహకారాలు అందించేవారు పురోహితులు శ్రీకాంత్ ఫోన్ నెంబర్ 99082 41835,వేణుగోపాలస్వామి ఫోన్ నెంబర్ 99495 94377 లను సంప్రదించాలని కోరారు. వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆలయ అభివృద్ధి కమిటీ వారు కోరారు.





## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో హైదరాబాద్ ఏసిపి ప్రత్యేక పూజలు

**తెలుగు వెలుగు డిసెంబర్ 16 శంకర్‌పల్లి**

శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సోమవారం హైదరాబాద్ ఏసిపి విక్రమ్ దేవ్ కరణ దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. ప్రధాన అర్చకులు ఏసీపీ దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి ఏసీపీని స్వామివారి శేష వస్త్రంతో సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ధనుర్మాసం ఆరుద్ర నక్షత్రం రోజున స్వామివారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు.



## రైతులకు బేడీల సిగ్గు సిగ్గు అంటు అసెంబ్లీ వద్ద ప్లకార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేసిన

### బిఅర్ఎస్ ఎమ్మెల్యేలు ...

**హైదరాబాద్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి :-**

రైతులకు బేడీల సిగ్గు సిగ్గు అంటు అసెంబ్లీ వద్ద ప్లకార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ... నిరసనలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు... లగచర్ల రైతులకు బేడీలు వేయడం సిగ్గు సిగ్గు అంటూ నినాదాలు చేశారు... అక్రమంగా అరెస్టు చేసిన గిరిజన రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు... నిరసనలో మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు కేటీఆర్ ,హరీష్ రావులు ఉన్నారు..



# లోక్ అదాలత్ ద్వారా సైబర్ బాధితులు పోగొట్టుకున్న నగదు తిరిగి అందజేత

**కామారెడ్డి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి:-**



"జనవరి 2024లో 1930 అనే హెల్ప్‌లైన్‌ని సైబర్ నేరాల రిపోర్టింగ్ కొరకు ప్రారంభించడం జరిగినది. ఆదేవిదముగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిదిలో సైబర్ యోధులను కూడా ఏర్పాటుచేసుకోడవడం జరిగినది. మన రాష్ట్రం యందు %ు+జూదీ% (తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో) ఆదేవిదముగా జిల్లాల్లో కూడా డిస్ట్రిక్ట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరోలను ఏర్పాటు చేసి వెంటనే సైబర్ హెల్ప్ లైన్ నంబర్ ద్వారా గాని వెబ్సైట్ ద్వారా గాని సైబర్ నేరాల రిపోర్టింగ్ చేయడం జరుగుతున్నది. తద్వారా బాదితులు పోగొట్టుకున్న నగదు భద్రపరిచే అవకాశం కలదు. ఈ నెల 14 న జరిగిన లోక్ అదాలత్ ద్వారా మన జిల్లాలో సైబర్ నేరస్తుల మోసలకు గురి అయిన 64 మంది బాదితుల యొక్క వెల కట్టలేని విలువైన రూ. 9,14,599/- బాదితులు తిరిగి పొందే విధముగా కోర్ట్ ద్వారా వివిద బ్యాంక్ అధికారులకు ఉత్తర్వులు జారి చేయడం జరిగినది. గత లోక్ ఆధాలత్ నందు కూడా 62 కేసులలో 12 లక్షలు బాదితులకు తిరిగి ఇవ్వడం జరిగినది.

**లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించబడిన సైబర్ కేసుల వివరాలు**

25 వేల లోపు నగదు మోసపోయిన కేసులు-(32), 25 వేల పై బడిన నగదు మోసపోయిన కేసులు-(32), మొత్తం కేసులు (64) మొత్తం నగదు-9,14,599. సైబర్ మోసాలలో ముఖ్యంగా క్రెడిట్/డెబిట్ కార్డ్ మోసాలు, ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్ మోసాలు, %ఖీవసజుఇ%, బ్లూ డార్ట్, కంపెనీల వలె నకిలీ కస్టమర్ కేర్ సర్వీస్ మోసాలు, ఆదాయపు పన్ను మోసాలు, %ూువీ% కార్డ్‌ని బ్లాక్ చేయడం, పరిమితి పెంపుదల, %ఖజ% అప్‌డేషన్, పాన్ కార్డ్ లింకేజీ, కార్డ్ రీప్లేస్‌మెంట్ మరియు రివార్డ్ పాయింట్ల పేరుతో మోసగాళు అమాయక ప్రజలను మభ్యపెట్టి మోసలకు గురిచేయుచున్నారు. ప్రజలందరూ ఎప్పటికప్పుడు సైబర్ మోసాగాళ్ల మోసాల తీరులు తెలుసుకొని వాటి బారీనా పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎట్టి పరిస్తుతులలో కూడా %ూువీ% పిన్ నంబర్ కానీ మన సెల్ ఫోన్ లకు వచ్చిన %ూూ% లను కానీ ఎవరికి తెలియజేయరాదు.

# ప్రశ్నిస్తే కేసుల సిగ్గు సిగ్గు మాచర్ల భద్రయ్య

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి రంగారెడ్డి**



చట్టసభల్లో ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చించుకోకుండా కక్షపూరితమైన మాటలు మాట్లాడుకోవడం ఎంతవరకు సమంజసం అని రంగారెడ్డి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ మాజీ డైరెక్టర్ మాచర్ల భద్రయ్య ఘాటుగా విమర్శించారు. ప్రశ్నిస్తే ప్రభుత్వాలు కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ఎవరికైనా ఉందని గుర్తు చేశారు. ప్రభుత్వాలు తప్పులు చేసినప్పుడు వాటిని ఎత్తిచూపడానికి ప్రతిపక్షాలు వివిధ సంఘాలు విమర్శించడం ప్రజాస్వామ్యంలో ఒక భాగమని తెలిపారు వాటిని సరి చేసుకోకుండా ప్రభుత్వాలు వారిపై కేసులు పెట్టడం మంచి పద్ధతి కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు రైతు రుణమాఫీ రైతుబంధు వితంతువు వికలాంగులు వృద్ధాప్య పింఛన్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని ప్రజలు తిరుగుబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని భద్రయ్య పేర్కొన్నారు రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని జోశ్యము చెప్పారు. ఏ గ్రామంలో చూసిన ఏ మండలాల్లో చూసిన పట్టణాలలో చూసిన ప్రభుత్వం పై మండిపడుతున్నారని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు. గత టిఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలుగా ఎంతో మేలు జరిగిందనరు. రెండు లక్షల ఉద్యోగాలు సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి తీరుతామని ప్రగాల్బాలు పలికారని సంవత్సర కాలం గడిచిన ఇప్పటివరకు నిరుద్యోగుల సమస్యలు అలాగే ఉన్నాయని ఉద్యోగాలు ఇవ్వకపోవడం నిరుద్యోగులను మోసం చేశారని మాచర్ల భద్రయ్య ఘాటుగా విమర్శించారు. ప్రశ్నిస్తే ప్రభుత్వాలు చేసిన తప్పును సరిదిద్దుకోవాలికానీ కేసులు పెట్టి జైలు పంపడం సిగ్గుగా అనిపించడం లేదా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అని ఆయన సూటిగానే విమర్శించారు. చేసిన తప్పులను ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే సరిదిద్దుకొని అమలుపరచాలని తెలిపారు

# అంతరాష్ట్ర డ్రగ్స్ ముఠా గుట్టు రట్టు...

## భారీగా డ్రగ్స్ స్వాధీనం..

**హైదరాబాద్:తెలుగు వెలుగు ప్రతినిధి**

డ్రగ్స్‌ను నియంత్రించేందుకు పోలీసులు, ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఏదో రకంగా డ్రగ్స్ సరఫరా మాత్రం కొనసాగుతూనే ఉంది. డ్రగ్స్ కేసులో పట్టుబడితే కఠిన చర్యలు తప్పవన్న పోలీసుల హెచ్చరికలను కూడా డ్రగ్ ఫెడ్లర్‌లు పట్టించుకోని పరిస్థితి. షరా మామూలే అన్న చందంగా డ్రగ్స్ సరఫరా చేసేందుకు ప్రయత్నిస్తూ ఉన్నారు. పోలీసులకు చిక్కడం.. ఆపై బయటకు వచ్చిన తర్వాత కొద్ది కాలం గ్యాప్ ఇచ్చి మళ్లీ డ్రగ్స్ సరఫరా చేయడం అనేది వారికి పరిపాటిగా మారింది. ఒకేసారి పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించాలనే అత్యాశతో చాలామంది డ్రగ్స్‌ను సరఫరా చేస్తూ పోలీసులకు చిక్కుతున్నారు. చాలాసార్లు యువకులు, స్టూడెంట్స్ కూడా డ్రగ్స్ సరఫరా చేస్తూ పట్టుబడిన సందర్భాలు ఎన్నో. విలాసవంతమైన జీవితం గడపాలని, అతి తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే అత్యాశతో యువత ఈ దారిని ఎంచుకున్నట్లు సమాచారం. వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కౌన్సెలింగ్ ఇస్తున్నారు. అయితే తాజాగా ఎల్బీనగర్‌లో భారీగా డ్రగ్స్ పట్టుబడటం సంచలనంగా మారింది. కోటి 25 లక్షల విలువచేసే 53.5 కిలోల మాదకద్రవ్యాలను రాచకొండ పోలీసులు పట్టుకున్నారు. మధ్యప్రదేశ్ నుంచి హైదరాబాద్ మాదకద్రవ్యాల అక్రమ రవాణా చేస్తున్న అంతరాష్ట్ర రాకెట్‌ను మీర్‌పేట్ పోలీసులతో కలిసి ఎల్బీనగర్ జోన్ %ూూ% పోలీసులు ఛేదించారు. నిందితుల నుంచి కోటి 25 లక్షల విలువచేసే 53.5 కిలోల గసగసాల మాదక ద్రవ్యాలు స్వాధీనం చేసుకున్నారు. సోమవారం ఉదయం 11:30 గంటలకు ఎల్బీనగర్ క్యాంప్ ఆఫీసులో మీడియా సమావేశంలో రాచకొండ సీపీ సుధీర్ బాబు వివరాలు వెల్లడించనున్నారు. ముగ్గురు అంతరాష్ట్ర ముఠాను ఎస్ఓటి పోలీసులు అరెస్టు చేశారు. గసగసాల , %ఖీవీ% వంటి మాదక ద్రవ్యాలను మధ్యప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కి తరలిస్తుండగా పట్టుకున్నారు.



# ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి

## జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమశేఖర్, అనుముల రాంచందర్

**( తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)**

ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని నెరవేరిచాలని, పెండింగులో ఉన్న బిలకులన్ని చెల్లించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా పక్షాన ప్రభుత్వాన్ని కోరుతూ, గౌరవ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్రం , హైదరాబాద్ గారికి, గౌరవ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ద్వారా మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమశేఖర్, అనుముల రాంచందర్ లు మాట్లాడుతూ ప్రజా పాలనకు ఏడాది సందర్భంగా టీచర్లకు, విద్యారంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని విజ్ఞప్తి చేయుటకై, తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) సంగారెడ్డి జిల్లా పక్షాన ప్రభుత్వానికి శుభాకాంక్షలు. దీర్ఘకాలంగా టీచర్లు ఎదురుచూసిన బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేసినందుకు, డీఎస్సీ 2024 ద్వారా నూతన ఉపాధ్యాయులను భర్తీ చేసినందుకు, పారిశుద్ధ్య సిబ్బందిని తాత్కాలిక ప్రాతిపదికన నియమించినందుకు ధన్యవాదాలు. వీటితో పాటు ఎన్నికల సమయంలో ప్రభుత్వం విద్యారంగానికి, ఉపాధ్యాయులకు ఇచ్చిన ఇంకా కొన్ని ముఖ్యమైన హామీలను ఏడాది పాలన సందర్భంగా గుర్తు చేస్తున్నాము. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ కు దీటుగా తీర్చి దిద్దుతామని అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ప్రారంభించి కొన్ని పనులు పూర్తి చేశారు. వాటితో పాటు అవసరమైన చోట తరగతి గదులు, అదనపు గదులు నిర్మించాల్సిందిగా కోరుతున్నాము. అలాగే ప్రజల్లో ప్రైవేట్ పాఠశాలల పట్ల ఉన్న ఆకర్షణను తగ్గించి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వ పరంగా నిర్మాణాత్మక కృషి కొనసాగించాల్సిందిగా కోరుతున్నాము. వీటితో పాటు పెండింగులో ఉన్న మెడికల్ బిల్లులు, ఉద్యోగ విరమణ చెల్లింపులు, ప్రోవిడెంట్ ఫండ్ రుణాలు, సరెండర్ బిల్లులను వెంటనే చెల్లించి, ఇక మీద పెండింగులో ఉంచకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. చాలా బిల్లులు గత ప్రభుత్వ కాలం నుంచి అంటే దాదాపు రెండేళ్లుగా పెండింగులో ఉన్నాయి. సిపిఎస్ ను రద్దు చేసి, ఓపియస్ ను అమలు చేస్తామని కూడా ఇచ్చిన హామీని నెరవేర్చడానికి ఇప్పటివరకు ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. జి.ఓ. 317 వల్ల స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేస్తామన్న హామీ మేరకు ఏర్పాటు చేసిన కేబినేట్ కమిటీ నివేదిక ఆధారంగా చేపడుతున్న చర్యలు టీచర్లకు న్యాయం చేసే విధంగా లేని విషయాన్ని గుర్తు చేయదలిచాము. పెండింగులో ఉన్న అన్ని డీఏ లను ప్రకటిస్తామని ఒకే డీఏ ను ప్రకటించారు. పీఆర్సీ ని అమలు చేయడానికి ఇప్పటివరకు ఏ చర్యలు



చేపట్టడం లేదు. వీటన్నింటినీ సానుకూలంగా పరిశీలించి వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయగలరని తమకు విజ్ఞప్తి చేస్తున్నాము.

**డిమాండ్లు:**

పెండింగులో ఉన్న అన్ని రకాల బిల్లులను తక్షణమే చెల్లించాలి. ఇకమీద పెండింగులో ఉంచకుండా ఎప్పటివప్పుడే చెల్లించాలి. ఉద్యోగ విరమణ చేసిన వారికి అన్ని రకాల చెల్లింపులు వెంటనే పూర్తి చేయాలి. సిపిఎస్ ను రద్దు చేసి ఓపియస్ ను అమలు చేయాలి. 2004 నవంబర్ కు ముందు నోటిఫికేషన్ల ద్వారా నియమకమైన డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ మేమో 57 ఆధారంగా పాత పెన్షన్ వర్తింపచేయాలి. పెండింగులో ఉన్న అన్ని డీ ఏ లను ప్రకటించాలి. విద్యారంగంలో కాంట్రాక్టు పద్ధతికి స్వస్తి చెప్పి సమగ్ర శిక్ష ఉద్యోగులను, కెజిబివి సిబ్బందికి కనీస వేతనం తక్షణమే అమలు చేసి వీరందరినీ రెగ్యులరైస్ చెయ్యాలి. 317 ద్వారా స్థానికత కోల్పోయిన అందరినీ బేషరతుగా స్థానిక జిల్లాలకు పంపాలి. మ్యూచువల్ బదిలీ పొందిన వారికి సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలి. ఆరు నెలల్లోగా పిఆర్సీ అమలు వాగ్దానం మేరకు వెంటనే అమలుకు చర్యలు చేపట్టాలి. ఇచ్చిన హామీ మేరకు విద్యారంగానికి బడ్జెట్లో 15% నిధులు కేటాయించాలి. అన్ని యజమాన్యాల్లో హెల్త్ కార్డులు మంజూరు చేసి, అన్ని రకాల వ్యాధులకు ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్స్ లో మెరుగైన వైద్యం అందించాలి. ఏకీకృత సర్వీసు నిబంధనల అమలుకు ఉన్న అడ్డంకులను తొలగించాలి. జిల్లాస్ విద్యాధికారి, డిప్యూటీ విద్యాధికారి, బీఈడీ డైట్ కాలేజి లెక్చరర్, జూనియర్ లెక్చరర్ వంటి పదోన్నతులు కల్పించాలి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మయ్య యాదవ్, రాష్ట్ర కౌన్సిలర్ సంజీవయ్య, కంరోద్దీన్ జిల్లా ఉపాధ్యక్షులు నాసర్ పటేల్, విజయ భాస్కర్ జిల్లా కార్యదర్శి బాణోత్ రవీందర్, సీనియర్ నాయకులు వెంకట రాజయ్య, జగన్నాథం, పుండరీకం, కృష్ణయ్య, ప్రవీణ్, సంతోష్, రాములు, నర్సింలు, శ్రీనివాసా చారీ, ప్రకాష్ మొదలగు వారు పాల్గొన్నారు

# ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదిత్య రెడ్డి లబ్ధిదారులకు అందజేత

**తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల్ల చిన్నారెడ్డి ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ అండ్ చెక్కులను పెబ్బేర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన జిల్లెల్ల ఆదిత్య రెడ్డి వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మన ప్రియతమా నాయకుడు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల్ల చిన్నారెడ్డి ఆదేశానుసారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఏఐపిసి స్టేట్ కో-ఆర్డినేటర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి సోమవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపించేశారు పెబ్బేరు మండలం వ్యాప్తంగా18 మందికి చెక్కులను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి సంకల్పంతో ప్రతి పేద కుటుంబానికి అందించే సీఎం సహాయనిధి చెక్కులు ఈరోజు పెబ్బేరు పట్టణ మండల కేంద్రానికి చెందిన 18మందికి నాలుగు లక్షల 90 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను చెక్కులను జిల్లేల ఆదిత్యా రెడ్డి వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు మరియు కారుపాకుల వెంకట్ రాములు యాదవ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాధితులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి రాంపురం సహదేవుడు శ్రీరంగాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాముల్



యాదవ్ రణధీర్ రెడ్డి రాగి వేణు రాజు నాయక్ హరిబాబు ఎల్ల స్వామి కృష్ణయ్య ఎండి ముస్తాక్ అనీల్ ఈశ్వర్ రెడ్డి విజయ్ గౌడు గంధం అంజి నరేష్ శివ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి గ్రేడ్ వన్ మున్సిపాలిటీ ఇన్చార్జిగా వచ్చిన ట్రైనింగ్ కలెక్టర్ మనోజ్

**సంగారెడ్డి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి :-**

లిసంగారెడ్డి గ్రేడ్ వన్ మున్సిపాలిటీ ఇన్చార్జిగా వచ్చిన ట్రైనింగ్ కలెక్టర్ మనోజ్ ను సీఐటీయూ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న సీఐటీయూ నాయకులు సంగారెడ్డి మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని, కార్మికులకు పెరిగిన వేతనాలు అమలు చేయాలని ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని ట్రైనింగ్ కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళారు సమస్యల మీద సానుకూలంగా స్పందించిన ట్రైనింగ్ కలెక్టర్ అన్ని సమస్యలు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు





# గ్రూప్-2 పరీక్షల రెండవ రోజు సందర్భంగా జిల్లాలోని ఎన్ టి ఆర్ డిగ్రీ కళాశాల నందు పోలీసు బద్రత ఏర్పాట్లను పరిశీలించిన

## మల్టీ జోన్-2 ఐజి సత్యనారాయణ,

**( మహబూబ్ నగర్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)**

ఐజి మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లాలో ఎస్పీ శ్రీమతి డి. జానకి ఆధ్వర్యంలో 54 పరీక్షా కేంద్రాలలో 20584 అభ్యర్థులు పరీక్ష కు హాజరైతున్నారు, ఎక్కడ కూడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘాను మరింత పటిష్టంగా కొనసాగిస్తున్నారు. అందరూ కూడా ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కి పాల్పడకుండా %ణఖీవీణ% లతో చెక్ చేసి ఎలాంటి ఎలక్ట్రానిక్ గడ్జెస్ మరియు సెల్ ఫోన్ లని పరీక్ష హాల్ లోకి అనుమతించకుండా పటిష్టమయిన ఏర్పాట్లు చేయడం జరిగినది అలాగే మహిళా అభ్యర్థులకి మహిళా పోలీసు సిబ్బందితో చెక్ చేయించడం జరుగుతుంది. మల్టీ జోన్ 2 క్రింద మొత్తం 9 జిల్లాల ఎస్పీ లు నిన్నటి నుండి ఇప్పటి వరకు పూర్తి స్తాయి నిఘా పెట్టి విజయవంతంగా జరుపుటకు కృషి చేస్తున్నారు. ఈ పరీక్షలు అయ్యాక తెలంగాణ పబ్లిక్ సర్విస్ కమిషన్ ఆదేశాల మేరకు ప్రాపర్ బందోబస్తు తో హైదరాబాద్ కి పంపడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీమతి డి జానకి అదనపు ఎస్పీ రాములు, ఏఆర్ అదనపు సురేష్ కుమార్, డిఎస్పి వెంకటేశ్వర్లు మరియు ఇతర పోలీసు సిబ్బంది వున్నారు.



# పైసా మే పరమాత్మ
# డబ్బు కొట్టు రిజిస్ట్రేషన్ పట్టు

## అంతా మా ఇష్టం నో రూల్స్ నో ఫార్మాలిటీస్ నో ఎవిడెన్స్

**ఎలాంటి యాక్ట్ ఉన్నా డబ్బు ముందు ఫెయిల్**

**సింగరేణి తాసిల్దార్ ఆఫీస్లో సింగరాలు కురిపిస్తున్న భూములు రిజిస్ట్రేషన్ ప్రక్రియ**

**అంతా ఆ ఆర్ఐ %××% మహిమ, అయన గారు ఏది చెబితే అదే ఎంతంటే అంతే**

**పిసా చట్టం 1/70 యాక్ట్ గిరిజన చట్టాలు ఏంచేక్క తుంగలో తొక్కుతున్న వైనం**

**మొద్దు నిద్రలో ప్రభుత్వ యంత్రాంగం ఇటు వైపు జిల్లా కలెక్టర్ సాబ్ నజర్ పెట్టాలి**

**మొత్తం ఈ డబ్బు దందా పై విచారణ చేపట్టాలి అని కోరుకుంటున్న గిరిజన సంఘాలు**

(మంచిర్యాల తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )

**కారేపల్లి ధ్వని..**

తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా సంచలన చర్చలకు దారి తీసిన ఖమ్మం జిల్లా సింగరేణి మండల తాసిల్దార్ ఆఫీస్లో సిరులు కురిపిస్తున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎన్నో అనూహ్య విషయాలు బయటకు వస్తున్నాయి. అసలు పైసా లేనిదే ఫైలు కదలదట పైసా పెంకో తమాషా దేకో అనే చందంగా ఈ వ్యవహారం మారిందంటే ఆలోచన చెయ్యండి. తాసిల్దార్ ఆఫీస్ని ప్రజలకు కావాల్సిన ధ్రువీకరణ పత్రాలను జారీ చేసే ఆఫీస్ లా కాకుండా పైసలు సంపాదించే ఆఫీస్లా తయారు చేసారంటే నమ్మక తప్పదు. ప్రతి పనికొ రేటు అది భూ రిజిస్ట్రేషన్ కానివ్వండి, కుల ధ్రువీకరణ పత్రం కానివ్వండి, రెసిడెన్సిల్ పత్రం కానివ్వండి చివరికి ప్రభుత్వం ఇచ్చే కళ్యాణ లక్ష్మి పథకం తాలూకు వెరిఫికేషన్ అయినా పత్రం ఏదైనా రేటు మాత్రం నోట్లు పెట్టాల్సిందే ఇందులో ప్రముఖ పాత్ర, దర్శకత్వం నిర్మాత, కథ, స్క్రిన్ ప్లే అన్ని మన అయ్యవారు శ్రీ ఆర్ఐ %××% అంట. నటీనటులు పెద్ద నటుడు తాసిల్దార్ వారు సహ నటుడు అస్సలు ప్రభుత్వ ఉద్యోగి కానీ ఉద్యోగి చీమ గారంట. ఈ కధతో వారు అనుకున్న పెద్ద సినిమానే నిర్మించేషరంటే నమ్మాల్సిందే. కోట్లు కుమ్మరిస్తున్న ఈ కధలో ప్రభుత్వ వర్గాలు ప్రేక్షక పాత్ర వహించడం ఆనవాయితీ.

**కలెక్టర్ సారు మా హక్కులను కాపాడండి కోర్టు ఆదేశాలు పాటించండి**

భూ బధలయింంపు అనేది స్థానిక ఎంఆర్ఓ గారి పరిధిలోని ముఖ్యమైన అంశం అది కూడ 1/70యాక్ట్ లో ఉన్నా ప్రభుత్వ భూమిని గిరిజనేతరుల నుండి గిరిజనేతరుల మధ్య జరగడం పై గిరిజన సంఘాలు భగ్గు మంటున్నాయి. గిరిజనుల భూమిని గిరిజనేతర వ్యక్తులు తమ పేర్లలో రిజిస్ట్రేషన్ చేస్తుంటే స్థానిక ఎంఆర్ఓ గారు ఎం చేస్తున్నారు. చట్టాన్ని కాపాడాల్సిన ఎంఆర్ఓ గారు చోద్యం చూస్తూ పర్సు నింపుకుంటున్న వైనం ఏర్పడింది. గిరిజనులకు సంబంధించి భూమి గిరిజనేతరులు కోన కూడదు అని ఎన్ని చట్టాలు ఉన్నా అనేక కేసుల్లో క్లియర్ కట్ గా కోర్టులు తెల్చేసిన తర్వాత కూడ తనకేం పట్టదు అన్నట్టు ఆర్ఐ %××% వ్యవహరించిన తీరు చూసి ఇందులో స్థానిక ఎం ఆర్ ఓ గారి పాత్ర పై కూడ అనుమానాలు రెకేతిస్తున్నాయి. ఒక వేళ ఎంఆర్ఓ గారి కనుసన్నలో ఇది జరగకపోతే ఈ విషయం పై ఎందుకు కినుకు వహిస్తున్నారు అని గిరిజన ప్రజలు మండి పడుతున్నారు.

**ఎంఆర్ఓ గారు షెడ్యూలు ప్రాంతపు భూమి బదలాయింపు చట్టం(%ూ=%)1959 ఎం చెబుతుంది**

ఆంధ్రప్రదేశ్ భూమి బదలాయింపు చట్టం అమలులో ఉన్న ఏ చట్టమైనా,రూల్సు అయినా ఈ చట్టం ముందు నిలవవు. షెడ్యూలు ప్రాంతంతో



స్థిరాస్తి నూటికి నూరు శాతం గిరిజనులే సభ్యులుగా ఉన్న సహకార సంఘాలకు తప్పించి ఎవరికి బదిలీ చేయడానికి వీలు లేదు. గిరిజనేతరుల మధ్య భూమి బదలాయింపు షెడ్యూలు ప్రాంతంలో చెల్లదు. షెడ్యూలు ప్రాంతంలో గిరిజనేతరులకు ఏదైనా భూమి ఉంటే అటువంటి భూమి చట్టబద్దంగా తమదేనని ఋజువు చేసుకోవాల్సిన బాధ్యత వారిదే. ఋజువు చేసుకోలేకపోతే గిరిజనుల నుండి అక్రమంగా సంపాదించిందేనని భావించాలి. ఈ చట్టానికి వ్యతిరేకంగా చర్యలు తీసుకున్న వారందరూ శిక్షార్హులే

**1/70 యాక్ట్ ఎం చెబుతుంది తాసిల్దార్ సారు**

ఆంధ్రప్రదేశ్ షెడ్యూలు ప్రాంతపు భూమి బదలాయింపు చట్టం,1959ను 1970 లో 1/70 చట్టంగా మార్పు చేయటం జరిగింది. ఈ చట్టం ప్రకారం షెడ్యూలు ప్రాంతంలో గిరిజనులకు 100% ,గిరిజనులు సభ్యులుగా ఉండే కో-ఆపరేటివ్ సొసైటీకి తప్ప వేరెవారికి భూమి (స్థిరాస్తి )బదలాయింపు అనగా అమ్మకం ,కోనడం,బహుమతి లాంటివే కాక మరే విధమైన బదలాయింపు చెల్లదు. షెడ్యూలు ప్రాంతాలలో గిరిజనేతరులు ఎవరి దగ్గరైనా స్థిరాస్తి ఉంటే అది గిరిజనుల దగ్గర నుండి కాని వారి పూర్వీకుల నుండి కాని తీసుకున్నదే ఆ స్థిరాస్తి చట్టపరంగా తమదే అని నిరూపించుకోవాల్సిన బాధ్యత గిరిజనేతరులదే అనమాట. గిరిజనేతరుల మధ్య కూడా భూమి బదలాయింపు నిషేధించబడినది. ఈ చట్టం ప్రకారం సహకార సంసచథలకు ఋణాలాలకై తాకట్టు పెట్టవచ్చు. 1978లో చేసిన మార్పు ప్రకారం భూమి బదలాయింపు చట్ట ఉల్లంఘన చేసిన వారిని అరెస్టు చేసి జైలుకు కూడా పంపవచ్చు ఇదిగో గిరిజనుల కోసం రూపొందించిన చట్టం. గిరిజన భూమిని గిరిజనేతరులు కొనుగోలు చెయ్యెద్దు అని చట్టం చెబితే ఈ విధంగా క్షుణంగా ఇలా చెబుతుంటే గిరిజనుల భూమి అదికూడా 1/70యాక్ట్ కింద ఉన్నా భూమి అసలు గిరిజనుల నుండి గిరిజనేతరులకు భూ బధలాయింపు ఏ విధంగా జరిగింది అనేది కోటను కోట్ల ప్రశ్న. భూ బదలైంపే నేరం అంటే అందులో డబ్బులు తీసుకోని తాసిల్దార్ కార్యాలయ వర్గాలు ఇష్టనుసారం వ్యవహారించడం పై పైసా మె పరమాత్మ అని మీరు ఎంత గట్టిగా నమ్ముతున్నారు. గిరిజనేతరులు అని తెలిసి ఈ రిజిస్ట్రేషన్ చేస్తున్నారు అంటే అన్ని తెలిసి డబ్బుతో ఏమైనా చెయ్యొచ్చు అనే అహకారం అని ఈ విషయం తెలిసిన పలువురు చర్చించుకుంటున్నారు. కాబట్టి ఇకనైనా కలెక్టర్ గారు జోక్యం చేసుకొని సింగరేణి తాసిల్దార్ ఆఫీస్లో సింగరేణి భూముల పై సిరులు సంపాదించినా వారి గుట్టు రట్టు చెయ్యాలి. సమగ్ర విచారణకు ఆదేశాలు ఇవ్వాలి గిరిజనుల హక్కులను కాలరాస్తున్న వారిని చట్ట పరంగా శిక్షించి ప్రజల్ని డబ్బుల కోసం వెనుకబడిన గిరిజన ప్రజల చెమట రక్తాన్ని డబ్బుగా మార్చుకుంటున్నా వారిని ఉద్యోగం నుండి సర్వీస్ ఫ్రం డిస్మిస్ చెయ్యాలని ప్రజలు వేడుకుంటున్నారు.

# ఆత్మరక్షణకు కరాటే,కుంగ్ఫు అవసరం

తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్. డిసెంబర్ 16.

రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న కడకుంట్ల సాత్విక్, హైదరాబాదులోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో కుంగ్ ఫు డో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఐదవ జాతీయ కుంగ్ ఫు ఛాంపియన్ షిప్ లో పాల్గొని బ్రౌన్జ్ మెడల్ సాధించగా, సోమవారం రోజు ప్రగతి పాఠశాల యాజమాన్యం విద్యార్థిని మెమొంటోతో సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ...ఆత్మరక్షణ అనేది సమాజంలో ప్రతి వ్యక్తికి అవసరమని,ఈ నేపథ్యంలో కుంగ్ ఫు, కరాటే వంటి ఆత్మరక్షణ కళలు ఎంతో ప్రాధాన్యం సంతరించుకున్నాయనీ,ఈ విద్యార్థి కేవలం కుంగ్ ఫు మాత్రమే కాదు, తన వ్యక్తిత్వాన్ని కూడా మెరుగుపరచుకున్నాడని, ఇది మిగతా విద్యార్థులకు ఒక ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. ఇతని విజయంతో ప్రేరణ పొందిన పాఠశాల మిగతా విద్యార్థులు కూడా ఆత్మరక్షణ కళలు నేర్చుకునే దిశగా ఆసక్తి చూపాలని,కుంగ్ ఫు వంటి కళలు కేవలం శారీరక శక్తిని పెంచడమే కాకుండా,మానసిక స్థైర్యాన్ని కూడా పెంపొందిస్తాయని, విద్యార్థుల అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు మరింత మేలుచేసే అవకాశముందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి ని కరాటే మాస్టర్లు ప్రభాకర్,ప్రవీణ్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన

## " జాతీయ క్యాన్సర్, మధుమేహ,గుండె నియంత్రణ "

(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )

కేంద్రంలో అవసరమైన అన్ని వైద్య సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ఆమె జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటు చేయనున్నజాతీయక్యాన్సర్ ,మధుమేహ,గుండె నియంత్రణ కేంద్రాన్ని తనిఖీ చేసి సౌకర్యాలను పరిశీలించారు. ఈ కేంద్రంలో ఫిజీషియన్ తో పాటు, ఆంకాలజిస్ట్, గుండె వైద్య నిపుణులు,అవసరమైన అన్ని మౌలిక వసతులను, స్పెషలిస్టను ఏర్పాటు చేయాలని చెప్పారు. ఇందుకు అవసరమైతే నిధులను మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రి లోని క్యాజువాలిటీ,సి టి స్కాన్, ఎస్ ఎన్ సి యు, ఎమర్జెన్సీ, ఐసియు వార్డులను పరిశీలించారు. ఐ సి యు ,ఎమర్జెన్సీ వార్డుల్లో 24 గంటల సేవలందించే విధంగా వైద్యులు అందుబాటులో ఉండాలని,ఆసుపత్రి ద్వారా మెరుగైనసేవలు అందించే విధంగా చూడాలని చెప్పారు. ఆస్పత్రికి వస్తున్న అవుట్ పేషెంట్ల వివరాలు,ఐసియు ,ఎస్ ఎన్ సియు ద్వారా ఆనందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు . డయాగ్నిస్టిక్, ల్యాబ్ పరీక్షల ను పరిశీలించారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటిండెంట్ అరుణకుమారి, డిఎంహెచ్ఓ పుట్లశ్రీనివాస్, డిప్యుటీ డి ఎం హెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, ప్రభుత్వాసుపత్రి డాక్టర్లు, తదితరులు ఉన్నారు. జారీ చేసిన వారు సహాయ సంచాలకులు, సమాచార శాఖ, నల్గొండ



# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు..!!

(గద్వాల తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 16):

రెండు రోజుల పాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (%ుఈూజ%) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ -%××% పరీక్షల ను జిల్లాలో 25 పరీక్ష కేంద్రాల లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఎస్పీ శ్రీ టి శ్రీనివాస రావు తెలిపారు. రెండవ రోజు గ్రూప్ -%శ్రీశ్రీ% పరీక్షల సందర్భంగా జిల్లా ఎస్పీ ఈ రోజు జిల్లా కేంద్రం లోని %పీూూణ% కళాశాలను సందర్శించి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తద్వార రెండవ రోజు కూడా పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి అని అన్నారు. జిల్లా లోని 25 పరీక్ష కేంద్రాల్లో 8722 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా, మొదటి రోజు ఆదివారం రెండు సెషన్లలో పరీక్షకు 49.48 శాతం మంది హాజరయ్యారు మరియు రెండవ రోజు సోమవారం రెండు సెషన్లలో 48.06 శాతంమంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. ఈ పరీక్ష సజావుగా సాగేందుకు అభ్యర్థులు కూడా చక్కగా సహకరించారని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రశాంత వాతావరణంలో పరీక్ష జరిగేలా చూసిన నోడల్ ఆఫీసర్, జిల్లా అదనపు ఎస్పీ, డి.ఎస్.పి, సిఐలు, పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.






# తాళం వేసి ఉన్న ఇంటికి తాళాలు పగలకొట్టి ఇంట్లో చోరీ చేసిన దుండగులు

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి డిసెంబర్ 15

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని దెగుల్ వాడి గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న బంగారు నగలు, నగదు చోరీ చేసిన ఘటన సోమవారం సాయంత్రం చోటు చేసుకున్నట్లు ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు కంగ్టి మండల పరిధిలోని దేగుల్ వాడి గ్రామానికి చెందిన ధనరాజ్ అతని తల్లి ఇంటికి తాళం వేసి పొలం పని నిమిత్తం తమ సొంత వ్యవసాయ క్షేత్రానికి వెళ్లింది. తిరిగి ఇంటికి వచ్చేసరికి తాళాలు పగలగొట్టి ఉండడంతో అనుమానం వచ్చి బీరువా తెరిచి చూడగా 5 తులాల బంగారం లక్ష రూపాయలు దొంగిలించినట్లు గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ పనుల సీజన్ కావడంతో ఇంట్లో ఎవరు ఉండకపోవడాన్ని గమనించిన దుండగులు దొంగతనాలకు పాల్పడ్డారు అని ఎస్ ఐ,విజయ్ కుమార్ అన్నారు. కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.







# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ 2 పరీక్షలు .

## పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్, అదనపు కలెక్టర్ లు.

సంగారెడ్డి, తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 16:-

సంగారెడ్డి జిల్లాలో 41 పరీక్ష కేంద్రాలలో ఆది సోమవారాలలో నాలుగు సెషన్లలో జరిగిన గ్రూప్2 పరీక్షలు ప్రశాంత వాతావరణం లో జరిగాయి. జిల్లాలో 41 పరీక్ష కేంద్రాలలో 15218 మంది అభ్యర్థులకు గాను మొదటి రోజు మొదటి సెషన్ పరీక్షకు47.4 శాతం మంది అభ్యర్థులు రెండవ సెషన్ పరీక్షకు47.3 శాతం మంది అభ్యర్థులు, సోమవారం జరిగిన సోమవారం ఉదయం జరిగిన మూడవ సెషన్ పరీక్షకు47.3 శాతం మంది అభ్యర్థులు.... మధ్యాహ్నం జరిగిన నాలుగవ సెషన్ పరీక్షకు47.3 శాతం మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. జిల్లాలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగాయి. సోమవారం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని వీరభద్ర నగర్ లోని ఎస్వీ జూనియర్ కళాశాల , నల్సాబ్ గడ్డ లోని సాహితి పాఠశాల పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులను, అభ్యర్థుల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు .పరీక్షా కేంద్రాల్లో మౌలిక సదుపాయలతో పాటు వైద్య సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. గ్రూప్ 2 పరీక్షలు ప్రశాంతంగా ముగియడానికి ఏర్పాట్లు చేసిన అధికారులను పోలీసు సిబ్బందిని కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.



# ఎం.బీ.కృష్ణ యాదవును ఘనంగా సన్మానించిన

## ప్రభుత్వ సిటీ కళాశాల ప్రొఫెసర్లు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం.బీ.కృష్ణ యాదవును ప్రభుత్వ సిటీ కళాశాల ప్రొఫెసర్లు ఘనంగా సన్మానించారు. ప్రభుత్వం నుంచి రావలసిన అన్ని రకాల బెనిఫిట్స్ని పొందే విధంగా వివిధ రూపాలలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సభ్యుల సమస్యలను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కృష్ణ యాదవ్ పేర్కొన్నారు. సిటీ కళాశాల ప్రొఫెసర్లు తమకు ఉన్నటువంటి సమస్యలు పిఆర్సి ఏరియాస్. సిపిఎస్ రద్దు, మెడికల్ రియంబర్స్మెంట్ తదితర మానిటరి బెనిఫిట్స్ పైన ప్రభుత్వంతో మాట్లాడి త్వరలోనే పరిష్కరించేటట్టు టీజీవో పనిచేస్తుందని అధ్యక్షుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ ఏలూరు యాదయ్య, ప్రభుత్వ కళాశాల గజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కే. భాస్కర్ నాయకత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కృష్ణ పాత్ర అద్భుతమైనది వారు అధ్యక్షుడిగా కావడం గర్వంగా ఉందని కొనియాడారు. డాక్టర్ భాస్కర్, కృష్ణ యాదవ్, అనేక సమస్యల పైన పోరాటం చేశారని పోరాటం చేసిన నాయకుడు అధ్యక్షుడిగా కావడం ఒక వరం లాంటిదని ముందు ముందు కృష్ణతో సిటీ కళాశాల ప్రొఫెసర్లందరూ సహాయ సహకారాలు అందించి వారి చేసేటువంటి అనేక రకాల కార్యక్రమంలో భాగం పాలుపంచుకుంటామని పేర్కొన్నారు. డాక్టర్ శంకర్ నాయక్ 2003 జేఎల్ నోటిఫికేషన్ ద్వారా రిక్రూట్ అయిన అధ్యాపకులకు పాత పెన్షన్ కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్నప్పటికీ తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం దానిని ఆచరించడం జరగడంలేదని రాష్ట్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తెచ్చి దీనిని తొందరగా సాధించాలని పేర్కొన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శుక్ల కృష్ణ యాదవ్ తెలంగాణ ఉద్యమ పాత్రని కొనియాడారు.మహిళ ప్రొఫెసర్లు అవధానం సుజాత ప్రభుత్వం నుంచి మాకు రావలసిన బెనిఫిట్స్ని తొందరగా ఇప్పించాలని వేడుకున్నారు. సభ్యులందరూ టిజిఓకు ఎప్పుడు కూడా మా వంతు సహకారాలు ఉంటాయని మా సమస్యలను సాధించాలని కృష్ణ యాదవ్ ని కోరారు. సన్మాన కార్యక్రమంలో చిత్తరంజన్ నాగరాజు, తిరుపతి, రవికుమార్, ఆనంద్ , కోటేశ్వరరావు, రాజేందర్ పర్వతాలు, రతన్ కుమార్ తదితర సభ్యులు పాల్గొన్నారు.



# వివేకానంద నగర్ డివిజన్ నెలకొని ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని జోనల్ కమీషనర్ కు విద్యా కల్పన ఏకాంత్ గౌడ్ వినతి...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లో పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ జిహెచ్ఎంసి కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు విద్యా కల్పన ఏకాంత్ గౌడ్ సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూకఆమెపల్లి, మూసాపేట్ రెండు సర్కిల్లకు ఒక్కరే ఎంటమాలజీ అధికారి ఉండడంతో కూకట్పల్లి సర్కిల్ కు కనీసం అసిస్టెంట్ ఎంటమాలజీ సిబ్బంది కూడా లేకపోవడంతో ఫాగింగ్ పై పర్యవేక్షణ లోపించడం అదనపు బాధ్యతను ఇతర అధికారులు ఇవ్వడంతో ఫాగింగ్ పై పర్యవేక్షణ లోపించడంతో ఫాగింగ్ సరిగ్గా జరగడంలేదని, కమీషనర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే సుమిత్ర నగర్ లోని గోపాలకృష్ణ అపార్ట్మెంట్ వద్ద పీజేఆర్ ఫంక్షన్ హాల్ వద్ద చెట్లు భారీగా పెరిగి చుట్టు పక్కన ఇండ్లకు ఇబ్బందికరంగా మారిన విషయాన్ని కూడా కమీషనర్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏకాంత్ గౌడ్, గణేష్ గౌడ్, నియోజకవర్గం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యస్. పి. జీతేందర్, డివిజన్ నాయకురాలు నాగమణి పాల్గొన్నారు.



# వెంకటేశ్వర నగర్ లో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం...

## ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ రోజా దేవి...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ వెంకటేశ్వర నగర్ 35 బ్లాక్ లో స్థానిక నాయకులు ఎర్ర లక్ష్మయ్య ఆధ్వర్యంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్ప పూజలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమం నిర్వహించారు ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు తదితరులు పాల్గొన్నారు.



# శరవేగంగా సాగుతున్న సమ్మర్ యాక్షన్ ప్లాన్ పనులు

**(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)**

రానున్న వేసవి కాలంలో పెరగనున్న డిమాండ్ కు తగ్గట్టు విద్యుత్ సరఫరా కోసం దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ తగు చర్యలు చేపట్టింది. సంస్థ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ముషారఫ్ ఫరూఖీ, ఐఏఎస్ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ వేసవి సన్నాహక చర్యల్లో భాగంగా జరుగుతున్న పనులను తనిఖీ చేసారు. మేడ్చల్ పరిధిలో బౌరంపేట్ లో నిర్మితవుతున్న 132 కేవీ సబ్ స్టేషన్ ను, టవర్ నిర్మాణ పనులు తనిఖీ చేసిన సీఎండీ, బౌరంపేట్ 33 / 11 కేవీ సబ్ స్టేషన్ లో అదనంగా ఏర్పాటు చేసిన 8 %వీఖా% పవర్ ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించారు.గ్రేటర్ హైదరాబాద్ నగరం లో వేసవి కాల సన్నాహక చర్యల్లో భాగంగా చేపట్టిన పనుల్లో హైదరాబాద్ సెంట్రల్ సర్కిల్ పరిధిలో 35 11 కేవీ ఫీడర్ల విభజన/ఇంటర్లింకింగ్, 149 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్సఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు, హబ్సి గూడ సర్కిల్ పరిధిలో 90 11 కేవీ ఫీడర్ల విభజన/ఇంటర్లింకింగ్, 14 33 కేవీ ఫీడర్ల విభజన/ఇంటర్లింకింగ్, 14 పవర్ ట్రాన్సఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు, 545 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్సఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు, సైబర్ సిటీ సర్కిల్ పరిధిలో 127 11 కేవీ ఫీడర్ల విభజన/ఇంటర్లింకింగ్, 4 33 కేవీ ఫీడర్ల విభజన/ఇంటర్లింకింగ్, 25 పవర్ ట్రాన్సఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు, 232 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్సఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు, సరూర్ నగర్ సర్కిల్ పరిధిలో 49 11 కేవీ ఫీడర్ల విభజన/ఇంటర్లింకింగ్, 7 33 కేవీ ఫీడర్ల విభజన/ఇంటర్లింకింగ్, 23 పవర్ ట్రాన్సఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు, 309 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్సఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు, బంజారా హిల్స్ సర్కిల్ పరిధిలో 46 11 కేవీ ఫీడర్ల విభజన/ఇంటర్లింకింగ్, 73 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్సఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు, రాజేంద్ర నగర్ సర్కిల్ పరిధిలో 67 11 కేవీ ఫీడర్ల విభజన/ఇంటర్లింకింగ్, 9 33 కేవీ ఫీడర్ల విభజన/ఇంటర్లింకింగ్, 24 పవర్ ట్రాన్సఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు, 171 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్సఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు, హైదరాబాద్ సౌత్ సర్కిల్ పరిధిలో 18 11 కేవీ ఫీడర్ల విభజన/ఇంటర్లింకింగ్, 6 పవర్ ట్రాన్సఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు, 137 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్సఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు వంటి వివిధ పనులు చేపట్టారు. విద్యుత్ డిమాండ్ లో భారీ పెరుగుదలకు అవకాశమున్న రంగారెడ్డి జోన్లో పరిధిలో 254 11 కేవీ ఫీడర్ల విభజన/ఇంటర్లింకింగ్, 26 33 కేవీ ఫీడర్ల విభజన/ఇంటర్లింకింగ్, 81 పవర్ ట్రాన్సఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు, 1252 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్సఫార్మర్ల స్థాయి పెంపు/ అదనంగా ఏర్పాటు చేయనున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విద్యుత్ డిమాండ్ వినియోగం గతేడాది ఎండా కాలంతో పోల్చుకుంటే గణనీయంగా పెరుగుతున్నది. గతేడాది 3756 మెగావాట్లుగా నున్న గరిష్ట డిమాండ్ ఈ ఏడాది దాదాపు 16 % వృద్ధి తో 4352 మెగావాట్ల గా నమోదయ్యింది, గతేడాది 81.39 మిలియన్ యూనిట్లుగా నున్న వినియోగం దాదాపు 12 % వృద్ధితో 90.68 మిలియన్ యూనిట్లకు చేరింది. రాబోయే 2025 వేసవిలో సైతం విద్యుత్ డిమాండ్ గతం కంటే ఎక్కువగా రికార్డు స్థాయిలో గణనీయమైన వృద్ధి నమోదు అవుతుందని అంచనా వేశారు. డిమాండ్ ఎంతగా పెరిగినా సరఫరాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలనే ప్రభుత్వ ఆదేశాలనుసారం, విద్యుత్ సంస్థల యాజమాన్యాలు, అధికారులు సిబ్బంది సెక్షన్ స్థాయిలో డిమాండ్ ను ముదింపు చేస్తూ తగు ఏర్పాట్లు చేసే పనుల్లో నిమగ్నం అయి వున్నారు.ఈ తనిఖీల్లో %ట+త్రాణజా% చీఫ్ ఇంజినీర్ మేడ్చల్ శ్రీ అట్లూరి కామేష్, ట్రాన్స్ కో చీఫ్ ఇంజినీర్ శ్రీ %% చిరంజీవులు, ట్రాన్స్ కో సూపెరింటెండింగ్ ఇంజినీర్ శ్రీ రాంజీ, సూపెరింటెండింగ్ ఇంజినీర్ మేడ్చల్ శ్రీ రవి కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.






# కుల మతాలకతీతంగా బట్టల పంపిణీ చేసిన ఘనత కేసీఆర్ దే...

## కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా అన్ని మతాల ప్రత్యేక పండుగలకు బట్టలు పంపిణీ చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందనీ కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.కూకట్ పల్లి నియోజక వర్గంలో క్రిస్మస్ సందర్భం బిఆర్ఎస్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు డేవిడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,ఎమ్మెల్సీ నవీన్ కుమార్,ఫాస్టర్ ఐజాక్ లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.అనంతరం నియోజక వర్గంలోని ఫాస్టార్లకు ఎమ్మెల్యే సొంత నిధులతో బట్టల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుండి తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో అన్ని మతాల అన్ని కులాలకు వారి ప్రత్యేక పండగలకు బట్టలు పంపిణీ చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతు0దన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో ఆడపడుచులకు బతుకమ్మ చీరలను, ముస్లింలకు రంజాన్ తోఫా, క్రిస్మస్ వేడుకలకు పాస్టర్లకు బట్టల పంపిణీ చేయడంలేదని ఇలాంటి దౌర్భాగ్యమైన ప్రభుత్వం ఉండడం మన దురదృష్టకరమని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గంలోని క్రిస్టియన్ మతస్తులకు తామెప్పుడు అండగా నిలబడతామని ఎల్లవేళలా ఎవరికి ఎలాంటి కష్టం వచ్చినా తాము అండగా నిలబడతామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హామీ ఇచ్చారు. అనంతరం పాస్టర్ ఐజాక్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కేసీఆర్ ప్రభుత్వం స్థానికంగా ఎమ్మెల్యే కృష్ణారావు క్రిస్టియన్ వేడుకలకు మరియు ప్రజలందరికీ అండగా నిలబడుతూ నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పరిష్కరించే నాయకుడికి ప్రజల అభిమానం ఎప్పటికీ ఉంటుందని పాస్టర్ ఐజాక్ అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ ,ఆవుల రవీందర్ రెడ్డి, పండల సతీష్ గౌడ్, సబిహా గౌసుద్దీన్ ,శిరీష బాబురావు, మందడి శ్రీనివాసరావు ,శ్రీహరి మహేశ్వరి, రోజా రంగారావు, మాజీ కార్పొరేటర్,తూము శ్రావణ్ కుమార్, సతీష్ రావు మరియు రేవరన్. పరలోక నేస్తం పి. ఐజాక్, ఫాస్టర్లు డానియల్, డేవిడ్, సువార్తమ్మ, రాజు, స్వామి, విజయపాల్, జాన్ పాల్, లాల్ బాబు, దేవదానం, సాంసన్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.




# ఆల్విన్ కాలనీ డివిజన్లో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు..

## కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**తెలుగు వెలుగు ప్రతినిధి**

శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్లో గల అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి, పేదవారి సొంతింటి కల నెరవేర్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేరకు శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దత్తాత్రేయ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక కొరకు నిర్వహిస్తున్న సర్వేను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ లు జిహెచ్ఎంసి అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి అధికారులు వారి ఇళ్ల వద్దకు వెళ్లి సర్వే నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సర్వే కోసం ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్ లో లబ్ధిదారుల వివరాలు పొందుపరచడం జరుగుతుందని అన్నారు. సొంత స్థలం ఉండి లేదా రేకుల ఇల్లు ఉన్న లబ్ధిదారులను ఎంపికచేసి వారు స్లాబు, ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం తరపునుండి ఐదు లక్షల రూపాయల ఆర్థికసాయం అందించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పాండుగౌడ్, రామకృష్ణ, సత్యనారాయణ, ఎ.ఎం.సి కె.శ్రీనివాస్, సర్వేయర్లు ముస్తఫా, కుమార్, జయలక్ష్మి, సుమన్, అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధిలో సంక్షేమ సంఘాలు భాగస్వామ్యం కావాలి..

## కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**తెలుగు వెలుగు ప్రతినిధి**

స్థానికంగా జరిగే అభివృద్ధి విషయంలో సంక్షేమ సంఘాలు భాగస్వామ్యం కావాలనీ ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సూచించారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ 1వ, ఫేస్ లో జరిగిన కాలనీ అసోసియేషన్ ఎన్నికల్లో గెలిచిన నూతన సభ్యులు సోమవారం డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గెలుపొందిన సభ్యులను కార్పొరేటర్ శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి.వెంకటేష్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ రామ్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కుమార చారి, జాయింట్ సెక్రటరీ రఘు, కోశాధికారి లక్ష్మీ, కల్చరల్ సెక్రటరీ హేమలత, అడ్వైజర్లు నరసింగరావు, యాదవ రెడ్డి, బిష్మ కుమార్, మనోహర్, మోహన్ రావు, మనోహర్ రెడ్డి, శంకర్, లక్ష్మయ్య, బాలరాజు, దత్తు, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.





# శ్రీశ్రీశ్రీ కొమురెల్లి మల్లన్న మందిరం ద్వితీయ వార్షికోత్సవ కార్య క్రమంలో పాల్గొన్న

## డిసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 15**

నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన శ్రీశ్రీశ్రీ కొమురెల్లి మల్లన్న ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్ల చంద్రశేఖర్ రెడ్డి అనంతరం వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించు కోవడం జరిగింది అనంతరం వారిని గ్రామ పెద్దలు శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ స్వప్న శంకరయ్య స్వామి. గొల్ల నరసయ్య రాములు. శంకర్ సాయిలు. విట్టల్ భాషయ్య. మల్లేష్ ఈశ్వర్ గౌడ్ కమ్మరి అశోక్ . హనుమయ్య. హనుమాన్లు. రాజా గౌడ్ శివ ప్రకాష్ గౌడ్. సారా అశోక్.గౌస్.నర్సింలు తదితరులు పాల్గొన్నారు





# మార్చి 5నుంచి ఇంటర్ పరీక్షలు

## ఫిబ్రవరి 3 నుంచి ప్రాక్టికల్స్


## తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్,డిసెంబర్16తెలుగు వెలుగు:**

తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. వచ్చే ఏడాది మార్చి 5 నుంచి 25 వరకు పరీక్షలు జరగనున్నాయి. ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. జనవరి 29న ఎథిక్స్ అండ్ హ్యూమస్ వ్యాల్యూస్ పరీక్ష, 30న పర్యావరణ పరీక్ష జరగనుంది. ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షను ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు జనవరి 1న, సెకండియర్ విద్యార్థులకు ఫిబ్రవరి 1న నిర్వహించనున్నారు. రెగ్యులర్, ఒకేషనల్ విద్యార్థులకు ఒకేసారి ఈ పరీక్షను నిర్వహిస్తారు.ఇంటర్ రెగ్యులర్, ఒకేషనల్ విద్యార్థులకు ఫిబ్రవరి 3, 2025 నుంచి ఫిబ్రవరి 22, 2025 వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. రెండు సెషన్లలో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి. మరోవైపు ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల టైమ్ టేబుల్ విడుదలైంది. మార్చి 1నుంచి ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా ప్రకటించారు. ఇంటర్మీడియట్ రెగ్యులర్,ఒకేషనల్ విద్యార్థులకు మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు 9 గంటల నుంచి 12 గంటల వరకు జరుగుతాయి.

**తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ ఇదే..**

ఫస్ట్ ఇయర్ పరీక్షల తేదీలు ఇవే



05-03-2025 - పార్ట్-2 సెకండ్ ల్యాంగ్వేజ్,,07-03-2025 - పార్ట్-1 ఇంగ్లీష్ పేపర్,11-03-2025 - మాథ్స్ పేపర్ 1%ూ%, బోటని పపెర్-1 , పొలిటికల్ సైన్స్ పేపర్-1,13-03-2025 - మ్యాథ్స్ పేపర్ 1%దీ% , జూలాజి పేపర్ -1, హిస్టరీ పేపర్-1,17-03-2025 - ఫిజిక్స్ , ఎకనామిక్స్,19-03-2025 - కెమిస్ట్రీ , కామర్స్,సెకెండ్ ఇయర్ పరీక్షల తేదీలు ఇవే,06-03-2025 - పార్ట్-2 సెకండ్ ల్యాంగ్వేజ్ 10- 03-2025 - పార్ట్-1 ఇంగ్లీష్ 12-03-2025 - మాథ్స్ పేపర్ 2%ూ%, బోటని , పొలిటికల్ సైన్స్,15-03-2025 - మ్యాథ్స్ పేపర్ 2%దీ% , జూలాజి, హిస్టరీ,18-03-2025 - ఫిజిక్స్ , ఎకనామిక్స్,20-03-2025 - కెమిస్ట్రీ , కామర్స్

# శ్రీశైలంలో ఘనంగా స్వర్ణరథోత్సవం

## మల్లికార్జున స్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు

**శ్రీశైలం,డిసెంబర్16తెలుగు వెలుగు:**

నంద్యాల జిల్లా శ్రీశైలంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా లోకాకల్యాణార్థం శ్రీస్వామి అమ్మవారికి దేవస్థానం ఈవో శ్రీనివాసరావు స్వర్ణరథోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అరుద్ర నక్షత్రం సందర్భంగా వేకువజామునే శ్రీమల్లికార్జునస్వామికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించారు. అనంతరం స్వర్ణరథోత్సవంలో ఆశీనులైన శ్రీస్వామి అమ్మవారికి అర్చకస్వాములు ప్రత్యేక పూజలు చేసి కర్పూర హారతులిచ్చారు. స్వర్ణరథాన్ని ఆలయ మాడవీధులలో రాజగోపురం, హరిహరరాయ గోపురం, బ్రహ్మానందరాయ గోపురం, శివాజీ గోపురం మీదుగా మాడవీధులలో భక్తుల కోలాహలం నడుమ కోలాటాలు, గిరిజనుల నృత్యాలు మేళతాళాలతో వైభవంగా జరిగింది. స్వర్ణరథోత్సవంలో వందలాదిగా స్థానికులు, భక్తులు తరలివచ్చి స్వర్ణరథోత్సవం తిలకించారు. స్వర్ణరథంలో ఆశీనులైన శ్రీస్వామి అమ్మవారు మాడవీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. అయితే ప్రతీమాసం ఆరుద్ర నక్షత్రం రోజు ఈ స్వర్ణరథోత్సవాన్ని నిర్వహిస్తామని ఈవో శ్రీనివాసరావు తెలిపారు.



# పోలవరంపై చంద్రబాబు అబద్ధాలు

## మండిపడ్డ మాజీమంత్రి అంబటి రాంబాబు

**గుంటూరు,డిసెంబర్16తెలుగు వెలుగు:**

పోలవరం ప్రాజెక్టు విషయంలో మరోసారి కూటమి సర్కార్.. వైసీపీ మధ్య మాటల యుద్ధం ప్రారంభమైంది.. పోలవరం ప్రాజెక్టును పరిశీలించిన సీఎం చంద్రబాబు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో.. గత ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించిన నేపథ్యంలో.. మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు కౌంటర్ ఎటాక్‌కు దిగారు.. పోలవరం పర్యటన తర్వాత చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగించాయి.. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు, అనేక అబద్దాలు చెబుతున్నారు.. అసలు పోలవరాన్ని ప్రారంభించింది కట్టాలనుకున్నది దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని.. కానీ, పోలవరాన్ని తానే కడుతున్నట్లుగా చంద్రబాబు కథలు చెబుతున్నారు.. కేంద్రం కట్టాల్సిన ప్రాజెక్టుని, బతిమిలాడి మేం కడతామని చెప్పి తీసుకున్నారు? ఇది చారిత్రాత్మక తప్పిదం అంటూ ఫైర్ అయ్యారు.. స్పిల్ వే గేట్లు కూడా అమర్చామని అబద్ధం చెపుతున్నారు.. ఈ అబద్దాలు వింటే ప్రజలు నవ్విపోతారు.. స్పిల్ వే పూర్తి చేసింది వైసీపీ, స్పిల్ వే గేట్లు పెట్టింది వైసీపీ.. ఒక రేకు తీసుకువచ్చి అక్కడ పెడితే, స్పిల్ వే గేట్లు అమర్చినట్లు కాదు అని హితవు చెప్పారు అంబటి రాంబాబు.. వైసీపీ చేసిన పనిని, మీరు చేసినట్లుగా చెబుతున్నారు.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అంతర్జాతీయ సైంటిస్టుల బృందం వచ్చింది.. 2014 ? 19 మధ్య పోలవరం కట్టడంలో తప్పులు జరిగాయని, అంతర్జాతీయ నిపుణుల కమిటీ తేల్చిందన్నారు. అసలు, డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోవడానికి కారణాలేంటి..? కాపర్ డ్యామ్‌లు కట్టకుండా, డయాఫ్రంవాల్ కట్టడం చారిత్రాత్మక తప్పిదం అన్నారు. మీరు చేసిన తప్పిదం వల్లే మళ్లీ 900 కోట్లతో డయాఫ్రం వాల్ కట్టాల్సి వస్తుంది.. దీనికి బాధ్యుడు చంద్రబాబు అని వ్యాఖ్యానించారు.. అయితే, పచ్చి అబద్దాలు ఆడే ప్రయత్నం చంద్రబాబు చేశారని దుయ్యబట్టారు.. టీడీపీ, చంద్రబాబు అసమర్థత, అవగాహన రాహిత్యం వల్లే పోలవరం ప్రాజెక్టు దెబ్బతిందన్న ఆయన.. నదిని డైవర్ట్ చేయకుండా ఏ దేశంలో నైనా ప్రాజెక్టులు కడతారా..? అని నిలదీశారు.. వేరే దేశాల్లో అయితే ఇలాంటి తప్పులకు ఉరి శిక్షలు వేస్తారు అని హెచ్చరించారు అంబటి రాంబాబు. గతంలో పోలవరంలో అవినీతి జరిగిందని ప్రధాని నరేంద్ర మోడీయే



చెప్పారని వ్యాఖ్యానించారు అంబటి.. పోలవరాన్ని ఏటీఎం కింద వాడుకుంటున్నారని చంద్రబాబుపై మోడీ ఆరోపించారు? పోలవరానికి నిధులు తెస్తుంటే, పొత్తుల పేరుతో వచ్చే నిధులుకు అడ్డం పడ్డారు.. కరోనా నేపథ్యంలో మూడు సంవత్సరాలు కూలీలు దొరకకపోయినా, ప్రత్యామ్నాయ మార్గాలలో, నదిని డైవర్ట్ చేసి ,స్పిల్ వే పూర్తి చేసిన ఘనత వైసీపీదే అన్నారు. చంద్రబాబు పోలవరాన్ని 2027కి పూర్తి చేస్తామని చెప్తున్నారు.. 2018 పూర్తి చేస్తామన్న చంద్రబాబు మాటలు ఏమయ్యాయి..? అన్ని ÷ర్ అయ్యారు.. కేంద్రం మొదటి దశకు 12 వేల కోట్ల రూపాయలు విడుదల చేసింది.. ఆ నిధుల విడుదల వెనక ఓ కుట్ర ఉంది.. 41.15 కు మాత్రమే ఈ ప్రాజెక్టును పరిమితం చేయడానికి చంద్రబాబు ఒప్పందం కుదుర్చుకున్నారు.. రెండవ దశ నిర్మాణాలు ఉండవు.. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఎగ్గొట్టడానికి జరుగుతున్న కుట్ర ఇది అంటూ సంచలన ఆరోపణల చేశారు.. నిమ్మల రామానాయుడు పచ్చ చొక్కా వేసుకొని పిచ్చి మాటలు మాట్లాడుతున్నాడు.. చంద్రబాబు 100 అబద్దాలు ఆడితే, నిమ్మల రామానాయుడు, 102 అబద్దాలు ఆడుతున్నాడు.. ఇలాంటి అబద్దాలు ఆడితే ప్రయోజనం లేదన్నారు మాజీ మంత్రి అంబటి రాంబాబు..

# గురుకులాలంటేనే కేసీఆర్ గుర్తుకొస్తారు

## సమస్యలపై చర్చించాలంటే పారిపోతున్న కాంగ్రెస్

## కాంగ్రెస్ వద్ద సరైన లెక్కలు కూడా లేవు : మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 16 తెలుగు వెలుగు:**



కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద స్కూళ్లపై సరైన లెక్కలు కూడా లేవని, స్కూళ్లలో జీరో ఎన్‌రోల్‌మెంట్‌పై చర్చించాలని కోరామని, విద్యాలయాలపై తమ ప్రశ్నను చర్చకు అనుమతించలేదని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. గురుకులాలు అంటే ఈ ప్రభుత్వానికి కేసీఆర్‌నే కనిపిస్తున్నారని తెలిపారు. కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన గురుకులాల్లో 5 లక్షల మంది చదువుతున్నారని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో ఈ ఏడాది 2 లక్షల మంది తక్కువగా చేరారని పేర్కొన్నారు. దీనిపై ప్రభుత్వం ఎందుకు ఆలోచించడం లేదని ప్రశ్నించారు. కేవలం 10 మంది విద్యార్థులున్న దాదాపు 4 వేల స్కూళ్లు ఉన్నాయని చెప్పారు. 10 మందికి లోపు విద్యార్థులున్న స్కూళ్ల టీచర్లను వేరే చోటికి బదిలీ చేస్తున్నారని మండిపడ్డారు. దాదాపు 6 వేల స్కూళ్లు మూసివేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. కేసీఆర్ హయాంలో విద్యార్థులకు మార్నింగ్ బ్రేక్‌పాస్ట్ ఇచ్చామని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఈ ప్రభుత్వం మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్ ఎత్తిసిందని అన్నారు. విషాహారం, కుక్క, పాముకాట్లతో గురుకులాల్లో విద్యార్థులు చనిపోతున్నారని సబితా ఇంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపై అసెంబ్లీలో బీఆర్ఎస్ అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం పారిపోయిందని అన్నారు. అటు అసెంబ్లీలో.. ఇటు బయట ప్రభుత్వం సమాధానం చెప్పడం లేదని విమర్శించారు. మేం స్కూళ్లకు వెళ్లి చూస్తామంటే కూడా అనుమతించడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యారంగం నిర్వీర్యమైందని పేర్కొన్నారు. విద్యారంగానికి సంబంధించి కాంగ్రెస్ 20 హామీలు ఇచ్చిందని తెలిపారు. కానీ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని చెప్పారు. మూసివేయాలని చూస్తున్న స్కూళ్లపై రాష్ట్ర ప్రభుత్వం సమీక్షించాలని సూచించారు.


# సజ్జల భార్గవ రెడ్డి పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

## రెండు వారాలపాటు అరెస్ట్ నుంచి మినహాయింపు

**అమరావతి,డిసెంబర్16తెలుగు వెలుగు:**

సోషల్ మీడియాలో పోస్టుల వ్యవహారంలో వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి తనయుడు సజ్జల భార్గవ రెడ్డి పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. తన పై నమోదైన తొమ్మిది కేసులు కొట్టివేయాలని భార్గవ్ రెడ్డి.. హైకోర్ట్‌ను ఆశ్రయించారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులకు న్యాయస్థానం ఆదేశించింది. అలాగే సజ్జల భార్గవకు రెండు వారాల పాటు అరెస్ట్ నుంచి రక్షణ కల్పిస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.సజ్జల భార్గవ రెడ్డి వైసీపీ సోషల్ మీడియాకు సంబంధించి కంటెంట్ తయారు చేసి ఇవ్వడమే కాకుండా.. రాష్ట్రంలో ఉన్న వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలు అందరికీ కూడా కంటెంట్‌ను పంపి.. వాటిని సోషల్ మీడియాలో పెట్టి ప్రతిపక్ష నేతలను కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఆయనపై కేసులు నమోదు అయ్యాయి. దీంతో పాటు పులివెందులలో పోలీసులు అరెస్ట్ చేసిన వర్రా రవీందర్ రెడ్డి కూడా తనకు ఈ కంటెంట్ అంతా కూడా తాడేపల్లి నుంచి వస్తుందని.. సజ్జల భార్గవ రెడ్డి వైసీపీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా ఉన్నారని పోలీసుల విచారణలో వర్రా తెలిపారు. ఈ నేపథ్యంలో వర్రా ఇచ్చిన స్టేట్‌మెంట్‌తో పాటు రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో కూడా సోషల్ మీడియా కంటెంట్‌ను సజ్జల ఇవ్వడం వల్లే తమపై అసభ్యకరమైన పోస్టులు పెట్టారని పలువురు ఫిర్యాదు చేశారు. దీంతో సజ్జలపై రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 9 కేసులు నమోదు అయ్యాయి. దీంతో ఈ కేసులన్నింటినీ కొట్టివేయాలని సజ్జల భార్గవ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అయితే సజ్జల భార్గవ రెడ్డి వైసీపీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా వ్యవహరించారు. అధికారం కోల్పోయే వరకు కూడా వైసీపీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా సజ్జల భార్గవ రెడ్డి వ్యవహరించారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది కేసులు నమోదు అవగా.. మరికొన్ని కేసులను కూడా సజ్జలపై నమోదు చేసే అవకాశం ఉంది. దీంతో ఈ కేసులను కొట్టివేయాలని సజ్జల హైకోర్టును ఆశ్రయించగా.. కేసు విచారణను రెండు వారాలకు ధర్మాసనం వాయిదా వేసింది. ఈ రెండు వారాల్లోపు పోలీసులు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. అప్పటి వరకు భార్గవపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.






# ఏపీ వ్యాప్తంగా లక్షల్లో ఆధార్ లేని చిన్నారులు

## దాదాపు 12లక్షల మంది చిన్నారుల గుర్తింపు

## నేటి నుంచి అంగన్‌వాడీల్లో ఆధార్ క్యాంపులు

**అమరావతి,డిసెంబర్16తెలుగు వెలుగు:**



ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద సంఖ్యలో చిన్నారులకు ఆధార్ కార్డులు లేకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్ వాడీ కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపుల్ని నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో డిసెంబర్ 3, 4 వారాల్లో ఇందుకోసం స్పెషల్ క్యాంపులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆధార్ కార్డులు లేని చిన్నారులు అందరికి నమోదు చేసేందుకు డిసెంబర్ 17 నుంచి రెండు వారాల పాటు ప్రత్యేక క్యాంపుల్ని నిర్వహించాలని నిర్ణయించారు. ఏపీలో ఆధార్ నమోదు కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపులతో పూర్తి స్థాయి ఫలితాలు రాకపోవడంతో మరికొన్ని రోజుల పాటు గ్రామ, వార్డు సచివాలయాల్లో క్యాంపులను కొనసాగించాలని నిర్ణయించారు. ఈ ఏడాది నవంబర్‌లో నిర్వహించిన క్యాంపుల్లో కొందరి వివరాలను నమోదు చేశారు. ఈ క్యాంపుల తర్వాత కూడా మరో 12లక్షల మందికి ఆధార్ కార్డులు లేవని తెలియడంతో పూర్తి స్థాయిలో ఆధార్ నమోదు పూర్తి చేయాలని నిర్ణయించారు.డిసెంబర్ 17వ తేదీ మంగళవారం నుంచి 20వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా క్యాంపుల్ని సచివాలయాల పరిధిలో నిర్వహిస్తారు. డిసెంబర్ 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకు మరోసారి అంగన్ వాడీ కేంద్రాల్లో ఆధార్ నమోదు కార్యక్రమాలను నిర్వహిస్తారు. ప్రతి ఒక్కరిని ఆధార్ పరిధిలోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాలకు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నవంబర్‌లో నిర్వహించిన క్యాంపుల్లో కేవలం 64,441మందిని మాత్రమే నమోదు చేశారు. ఇంకా దాదాపు 11లక్షల మంది ఆధార్‌కు దూరంగా ఉన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో ఆధార్ నమోదు క్యాంపుల్ని అంగన్ వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తారు. ఆధార్ నమోదు క్యాంపుల కోసం ప్రత్యేక క్యాంపుల్ని నిర్వహిస్తున్నందున సిబ్బందికి అదనపు విధుల విషయంలో మినహాయిపు ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అప్పుడే పుట్టిన వారి నుంచి ఆరేళ్ల లోపు వయసున్న ప్రతి ఒక్కరిని ఆధార్ నమోదు చేయాలని సూచించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో పంచాయితీ సెక్రటరీ గ్రేడ్ 6, డిజిటల్ అసిస్టెంట్లను ఆధార్ క్యాంపులకు కేటాయించాలని సూచించారు.జిల్లాల వారీగా చూస్తే కర్నూలులో 10694, ప్రకాశంలో 82369, అనంతపురంలో 75287, అల్లూరి సీతారామజు జిల్లాలో 72259, తిరుపతిలో 63,381, ఎస్పీఎస్సార్ నెల్లూరులో 62,847, పల్నాడులో 52,407, తూర్పు గోదావరిలో 49,189, ఏలూరులో 43,524, శ్రీ సత్యసాయిలో 43,355, శ్రీకాకుళంలో 38,321, వైఎస్సార్ జిల్లాలో 38,547, ఎన్టీఆర్ జిల్లాలో 36,577, గుంటూరులో 36,321, నంద్యాలలో 34,660, అనకాపల్లిలో 31,422, కృష్ణాలో 31,421, బాపట్లలో 31,386, అన్నమయ్యలో 28,528, కోనసీమలో 27,452, పార్వతీపురంలో 26,139, చిత్తూరులో 27,859, విజయనగరంలో 25,666, పశ్చిమలో 25,423, విశాఖలో 18,990మంది ఆధార్ కార్డులు లేవని గుర్తించారు.

# దేశం కోసం మోడీ మూడు గంటలు మాత్రమే నిద్రపోతున్నారు

## ప్రధానిపై సైఫ్ అలీఖాన్ ప్రశంసలు

## ప్రధాని మోడీతో కపూర్ ఫ్యామిలీ భేటీ

**న్యూఢిల్లీ, డిసెంబర్ 16 తెలుగు వెలుగు:**

దివంగత నటుడు రాజ్ కపూర్ శత జయంతి సందర్భంగా కపూర్ కుటుంబం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించింది. ఈ ఈవెంట్ కు ప్రధాని మోడీని కూడా ఆహ్వానించారు. ఇందుకోసం ఇటీవలే కపూర్ ఫ్యామిలీ ఢిల్లీ వెళ్లి మోడీని ప్రత్యేకంగా కలిసింది. కరీనా కపూర్, నీతూ కపూర్, కరిష్మా కపూర్, రణబీర్ కపూర్, అలియా భట్, రిద్ధిమా కపూర్ సహానీ, సైఫ్ అలీ ఖాన్ అందరూ మోడీని కలిశారు. ఆయనతో సరదాగా ముచ్చటించారు. తాజాగా ప్రధానితో జరిగిన సంభాషణను దేవర విలన్ సైఫ్ అలీఖాన్ పంచుకున్నారు. 'పార్లమెంటు సమావేశాల తర్వాత మమ్మల్ని కలవడానికి మోదీ గారు వచ్చారు. కాబట్ అప్పటికే వారు కాస్త అలసిపోయి ఉంటారని నేను ఊహించాను. కానీ ఆయన మా అందరినీ చూడగానే నవ్వుతూ చాలా బాగా మాట్లాడారు. కరీనా, కరిష్మా, రణబీర్.. అంటూ పేరు పేరునా పలకరించారు. మోడీని ఇలా కలవడం కపూర్ కుటుంబానికి చాలా గౌరవప్రదమైన విషయం'."ఈ పర్యటనలో ప్రధాని మోడీ వ్యక్తిగతంగా నా తల్లిదండ్రుల గురించి అడిగారు. అలాగే నా బిడ్డలు తైమూర్ , జహంగీర్ ల గురించి కూడా ప్రస్తావించారు. అలాగే ఆయన మాకోసం ఒక స్పెషల్ ఆటోగ్రాఫ్ ఇచ్చారు. ప్రధాని హెూదాలో మన దేశాన్నిఅభివృద్ధి చేసేందుకు మోడీ చాలా కష్టపడుతున్నారు.



# నేడు ఎయిమ్స్ స్నాతకోత్సవం ముఖ్య అతిథిగా రాష్ట్రపతి ముర్ము

**విజయవాడ,డిసెంబర్16తెలుగు వెలుగు:**



రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఏపీలో పర్యటించనున్నారు. ఉదయం రాష్ట్రానికి రానున్న రాష్ట్రపతి అదే రోజు సాయంత్రం హైదరాబాద్‌కు బయలుదేరతారు. పర్యటన షెడ్యూల్ ప్రకారం, ఉదయం 8.35 గంటలకు రాష్ట్రపతి ముర్ము ఢిల్లీ నుంచి విజయవాడకు బయలు దేరతారు. ఉదయం 11.30 గంటలకు విజయవాడ విమానాశ్రయానికి చేరుకుంటారు.అనంతరం 12.05 గంటలకు మంగళగిరి ఎయిమ్స్‌లో స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరువుతారు. ఇందులో భాగంగా 49 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు పట్టాలు, నలుగురు విద్యార్థులకు బంగారు పతకాల బహూకరిస్తారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతితో పాటు రాష్ట్ర గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా పాల్గొంటారు. కార్యక్రమం అనంతరం రాష్ట్రపతి విజయవాడ విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి హైదరాబాద్‌కు ప్రయాణమవుతారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో పోలీసులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎయిమ్స్ మంగళగిరి పరిసరాల చుట్టూ పోలీసు పహారా ఏర్పాటు చేశారు.

# ప్రజా సమస్యల నుంచి పారిపోతున్న కాంగ్రెస్

**ఎంత తప్పించుకున్న కాంగ్రెస్ పాలనను ఎండగడతాం : జగదీశ్‌రెడ్డి**

**హైదరాబాద్, డిసెంబర్ 16 తెలుగు వెలుగు:**



ప్రజా సమస్యల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు జగదీశ్ రెడ్డి విమర్శించారు. ఎంత తప్పించుకున్నా ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఎండగడుతూనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద సోమవారం జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సమయం ఇవ్వాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెప్పారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ మాత్రం అధికారంలోకి వచ్చిన రోజు నుంచే ప్రజలపై పడిందని విమర్శించారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూల్చివేసిందని మండిపడ్డారు. మూసీ సుందరీకరణ పేరుతో బడాబాబులకు దోచిపెట్టే కుట్రకు తెరతీసిందని ఆరోపించారు. లగచర్ల రైతులపై ప్రభుత్వం నిర్బంధం ప్రయోగిస్తోందని తెలిపారు. జైలులో ఉన్న లగచర్ల గిరిజన రైతులపై ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుండెపోటు వచ్చిన రైతుకు బేడీలు వేసి ఆస్పత్రికి తీసుకెళ్లారని అన్నారు. లగచర్ల ఘటనపై చర్చకు కోరితే ప్రభుత్వం పారిపోయిందని తెలిపారు. అసెంబ్లీ స్పీకర్ రాష్ట్ర ప్రభుత్వంలో భాగం కాదన్న విషయం గుర్తించాలని జగదీశ్ రెడ్డి సూచించారు. స్పీకర్ మా నోరు నొక్కుతున్నారని తిట్లు తిట్టేవారికే అవకాశం కల్పిస్తున్నారని ధ్వజమెత్తారు. లగచర్ల రైతుల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తిపై ప్రభుత్వం కాకి లెక్కలు చెబుతోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యలన నుంచి పారిపోతోందని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఎండగడుతూనే ఉంటామని స్పష్టం చేశారు.

# జై శ్రీరామ్ నినాదాలు చేయడం ఎలా నేరపూరిత చర్య?

**మసీదు లోపల నినాదాలు చేసిన వారిని ఎలా గుర్తించారు?**

**ఫిర్యాదుదారున్ని ప్రశ్నించిన సుప్రీంకోర్టు**

**న్యూఢిల్లీ, డిసెంబర్ 16 తెలుగు వెలుగు:**

జై శ్రీరామ్ నినాదాలు చేయడం నేరపూరిత చర్య ఎలా అవుతుందని సుప్రీంకోర్టు సోమవారం ప్రశ్నించింది. మసీదు లోపల నినాదాలు చేశారనే ఆరోపణలతో ఇద్దరు వ్యక్తులపై విచారణను కొట్టివేస్తూ కర్ణాటక హైకోర్టు ఇచ్చిన తీర్పుపై అప్పీల్‌ను సమీక్షిస్తూ న్యాయమూర్తులు పంకజ్ మిథాల్, సందీప్ మెహతా ఈ అంశాన్ని లేవనెత్తారు. మసీదు లోపల 'జై శ్రీరామ్' నినాదాలు చేసిన ఇద్దరు వ్యక్తులపై విచారణను రద్దు చేసిన కర్ణాటక హైకోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ చేపట్టిన భారత అత్యున్నత న్యాయస్థాన ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. హైదర్ అలీ సిఎం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఒక నిర్దిష్ట మతపరమైన పదబంధాన్ని లేదా పేరును అరుస్తుంటే అది ఎలా నేరం అని బెంచ్ ప్రశ్నించింది. మసీదు లోపలికి వచ్చి నినాదాలు చేసిన వారిని ఎలా గుర్తించారని సుప్రీంకోర్టు ఫిర్యాదుదారుని ప్రశ్నించింది. విచారణ సందర్భంగా, పిటిషనర్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది దేవదత్ కామత్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది.ఈ ప్రతివాదులను ఎలా గుర్తిస్తారు? అవన్నీ సీసీటీవీలో రికార్డయ్యాయని అంటున్నారు. లోపలికి వచ్చిన వ్యక్తులను ఎవరు గుర్తించారని బెంచ్ ప్రశ్నించింది. భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 503 లేదా సెక్షన్ 447లోని నిబంధనలను అభియోగాలు తాకడం లేదని హైకోర్టు గుర్తించిందని ధర్మాసనం పేర్కొంది. భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 503 క్రిమినల్ బెదిరింపులకు సంబంధించిందని, అయితే సెక్షన్ 447 నేరపూరిత అతిక్రమణకు శిక్షను సూచిస్తుందని సుప్రీంకోర్టు పేర్కొంది. ఫిర్యాదును ప్రస్తావిస్తూ, ఎఫ్ఐఆర్ నేరాల ఎన్‌సైక్లోపీడియా కాదని కామత్ అన్నారు. మసీదులోకి ప్రవేశించిన అసలు వ్యక్తులను మీరు గుర్తించగలిగారా? దీనిపై రాష్ట్ర పోలీసులు వివరణ ఇవ్వాల్సి ఉంటుందని కామత్ అన్నారు. దీనిపై ధర్మాసనం పిటిషన్ కాపీని రాష్ట్రానికి ఇవ్వాలని పిటిషనర్‌ను కోరగా, కేసు తదుపరి విచారణను 2025 జనవరికి వాయిదా వేసింది.అంతకుముందు సెప్టెంబర్ 13న, ఈ కేసులో ఇద్దరు వ్యక్తులపై క్రిమినల్ ప్రొసీడింగ్‌లను కర్ణాటక హైకోర్టు రద్దు చేసింది. ఎవరైనా 'జై శ్రీరామ్' అంటూ నినాదాలు చేస్తే ఏ వర్గానికి చెందిన వారి మనోభావాలను ఎలా దెబ్బతీస్తారన్నది అర్థం కావడం లేదని కర్ణాటక హైకోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ ఘటనలో ఎలాంటి ప్రజా విఘాతం లేదా ఎలాంటి చీలిక ఏర్పడినట్లు ఎలాంటి ఆరోపణలు లేవని వ్యాఖ్యానించింది. ఐపిసి సెక్షన్ 506 ప్రకారం నేరపూరిత బెదిరింపు నేరానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ఎవరో కూడా ఫిర్యాదుదారు చూపలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. మసీదులోకి ప్రవేశించి మతపరమైన నినాదాలు చేశారనే ఆరోపణలతో ఇద్దరు వ్యక్తులు దాఖలు చేసిన పిటిషన్‌పై కర్ణాటక హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్, ప్రొసీడింగ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటన 2023 సెప్టెంబర్ 24న జరిగింది. పుత్తూరు సర్కిల్‌లోని కడప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మసీదులోకి ప్రవేశించి 'జై శ్రీరామ్' నినాదాలు చేయడంతో బెదిరింపులకు దిగారని ఫిర్యాదుదారు ఆరోపించారు. ఎలాంటి ఆరోపణ చేసిన నేరాలకు సంబంధించిన ఆధారాలు లేకుండా, పిటిషనర్‌లపై విచారణ కొనసాగించడం చట్టపరమైన దుర్వినియోగం అవుతుందని, న్యాయపరమైన అనుచితానికి దారి తీస్తుందని హైకోర్టు నిర్ధారించింది.



# బీఏసీ లేకుండానే 2 బిల్లులు

**ఎన్ని రోజులు సభ నడుపుతారో స్పష్టతలేదు**

**సభ కనీసం 15 రోజులు నడపాలి**

**అసెంబ్లీలో ప్రభుత్వ ఆంక్షలపై హరీశ్‌రావు మండిపాటు**

**శాసనసభలో విపక్ష సభ్యుల నినాదాలు**

**ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డుల ప్రదర్శన**

**సభా మర్యాదలు దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారు**

**ఆవేదన వ్యక్తం చేసిన శాసనసభ స్పీకర్**

**సభా సంప్రదాయాలను విపక్షసభ్యులు పట్టించుకోవట్లేదు**

**బీఆర్ఎస్? తీరును ఖండించిన మంత్రులు**

**ఎలాంటి నిర్ణయాలు లేకుండానే ముగిసిన బీఏసీ సమావేశం**

**21వరకు అసెంబ్లీ సమావేశాలు**

**బిఎసిలో శాసనసభ స్పీకర్ నిర్ణయం**

**బీఏసీ సమావేశం నుంచి బీఆర్ఎస్, ఎంఐఎం వాకౌట్**

**హైదరాబాద్,డిసెంబర్16తెలుగు వెలుగు:**

హరీశ్ రావు ప్రభుత్వ తీరును తప్పుపట్టారు. బీఏసీ లేకుండానే 2 బిల్లులు ప్రవేశపెట్టి, చర్చ పెట్టడం సంప్రదాయ విరుద్ధమని, కనీసం బీఏసీ మీటింగ్?లో ఎన్ని రోజులు సభ నడుపుతారో కూడా స్పష్టంగా చెప్పడం లేదన్నారు. సభ కనీసం 15 రోజులు నడపాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం మాత్రం 3, 4 రోజులు సభ నడుపుతామని చెబుతోందని ఇలా అయితే ప్రజా సమస్యలపై చర్చ ఎలా సాధ్యమని ప్రశ్నించారు. అసెంబ్లీలో ప్రభుత్వ ఆంక్షలపై కూడా హరీశ్ రావు మండి పడ్డారు. తొలిరోజు టీ షర్టులతో వస్తే ఎందుకు ఆపారని మీటింగ్?లో నిలదీశామని హరీశ్‌రావు తెలిపారు. టీషర్టుతో పార్లమెంటుకు రాహుల్ వెళ్లట్లేదా అని ప్రశ్నించారు. లగచర్ల రైతులకు బేడీలపై చర్చించాలంటే స్పందించట్లేదన్నారు. సభలో పర్యాటకం కంటే లగచర్ల రైతులపై చర్చే ముఖ్యమని చెప్పామన్నారు. ప్రతి రోజూ జీరో అవర్ ఉండాలని కోరినట్లు హరీశ్‌రావు తెలిపారు.అయితే ఈ ఆరోపణలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖండించారు. అసెంబ్లీ నిబంధనల మేరకే బీఏసీ జరిగిందని స్పష్టం చేశారు. బీఏసీలో బీఆర్ఎస్ వ్యవహరించిన తీరు సరిగ్గాలేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. అసెంబ్లీ లాబీలో ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. అసెంబ్లీ ఎన్ని రోజులు నడుపాలన్నది స్పీకర్ నిర్ణయిస్తారని, ఈ విషయం పదేళ్లు పాలించిన వారికి ఇది తెలియదా అంటూ ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి హరీష్‌రావు చెప్పినట్లు సభ పనిదినాలు ఉండాలంటే ఎలా అని ప్రశ్నించారు. తాను ఎల్‌వోపీగా ఉన్నప్పుడు గత ప్రభుత్వం ఇలాగే చేసిందన్న విషయం తనకు తెలియదా అన్నారు. ఇప్పుడు కూడా సభ ఎన్ని రోజులు జరపాలో స్పీకరే నిర్ణయిస్తారని తేల్చి చెప్పారు.శాసనసభలో విపక్ష సభ్యుల నినాదాల మధ్య సభ రేపటికి వాయిదా పడింది. సభా మర్యాదలు దెబ్బతీసేలా సభ్యులు వ్యవహరిస్తున్నారని స్పీకర్? ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మధ్యాహ్నం అసెంబ్లీలోని స్పీకర్ ఛాంబర్‌లో బీఏసీ సమావేశమైంది. అయితే బీఏసీ సమావేశం నుంచి బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు వాకౌట్ చేశారు. సభా పని దినాలు, సబ్జెక్ట్‌పై క్లారిటీ ఇవ్వనందుకు వాకౌట్ చేసిన బీఆర్ఎస్ ప్రకటించింది. మరోవైపు టీ షర్ట్స్‌పై బీఏసీలో వాడి వేడి చర్చ జరిగింది. టీ షర్ట్స్ వేసుకుని వస్తే తప్పేంటని బీఆర్ఎస్ సభ్యులు ప్రశ్నించారు. పార్లమెంట్‌కు రాహుల్ గాంధీ టీ షర్ట్స్ వేసుకుని వెళ్లడం లేదా అని సమావేశంలో హరీష్ రావు ప్రశ్నించారు. బీఏసీ సమావేశంపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మిడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. గంట సేపు సమావేశం జరిగినా సభ పనిదినాలపై స్పష్టత ఇవ్వడం లేదని ఆయన అన్నారు. అందుకే బీఏసీ నుంచి వాకౌట్ చేసినట్ల మాజీ మంత్రి తెలిపారు. 'మేము 15రోజులు సభ పెట్టాలని అడిగాము. సభను నాలుగైదు రోజులే నడిపే మూడ్‌లో ఉన్నారు. మమ్మల్ని అడ్వయిజ్ మాత్రమే ఇవ్వాలని సీఎం అన్నారు. కేవలం సలహా మాత్రమే ఇవ్వాలని అంటున్నారు. ఇదే విషయంపై ఎంఐఎం కూడా వాక్ ఔట్ చేసింది. ప్రోటోకాల్ పాటించడం లేదని స్పీకర్‌కు చెప్పాం. బీఏసీ పెట్టకుండానే బిల్స్ ఎలా పెడతారు అని అడిగాము. పెళ్ళిళ్లు ఉన్నాయని సభ పెట్టకపోవడం ఏంటని అడిగాము. కనీసం 15 రోజులు ఈసారి సభ నడపాలని బీఆర్ఎస్ నుంచి అడిగాం. ప్రతిరోజూ జీరో అవర్ పెట్టాలని అడిగాం. టీషర్టలతో ఎందుకు రానియడం లేదని గట్టిగా అడిగాము. మీ నాయకుడు రాహుల్ గాంధీ టీ షర్టలతో వెళ్ళాడు కదా అని గుర్తు చేశాము. బీఏసీ అంటే బిస్కెట్ అండ్ చాయ్ లాగా చేశారు' అంటూ హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు.బీఏసీ అంటే బిస్కెట్ అండ్ చాయ్ లాగా చేశారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. స్పీకర్ ఛాంబర్ లో బీఏసీ భేటీ జరిగింది. ఈ సభలో సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం హరీష్ రావు, ఎంఐఎం సభ్యులు హాజరయ్యారు. కాగా.. సభలో మీరు కేవలం సలహా మాత్రమే ఇవ్వాలని అనడంతో బీఆర్ఎస్ వాకౌట్ చేసిందన్నారు. ఇదే విషయంపై ఎంఐఎం కూడా వాక్ ఔట్ చేసిందని హరీష్ రావు తెలిపారు. సభ పని దినాలు అజెండా పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని నిరసన తెలిపామన్నారు. సభ గంటన్నర పాటు కొనసాగిందన్నారు. సభలో మంత్రి ప్రసంగిస్తున్న సమయంలో బీఆర్ఎస్? సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులను ప్రదర్శించారు. దీంతో సభ్యుల వద్ద ప్లకార్డులను తీసుకురావాలని మార్షల్స్?కు స్పీకర్? ఆదేశించారు. ప్లకార్డులను మార్షల్స్?కు ఇస్తే మాట్లాడే అవకాశమిస్తామని స్పీకర్? సభ్యులకు సూచించారు. విపక్ష సభ్యుల నినాదాల మధ్య సభను రేపటికి వాయిదా వేశారు. శాసనసభలో బీఆర్ఎస్? నేతల తీరును ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్? బాబులు ఖండించారు. పర్యాటక అంశంపై మంత్రి మాట్లాడుతుంటే అడ్డుకున్నారని మండిపడ్డారు. సభా సంప్రదాయాలను విపక్షసభ్యులు పట్టించుకోవట్లేదని ఆక్షేపించారు. సభా మర్యాదకు భంగం కలిగించడం సరికాదని భట్టి విక్రమార్క హితవుపలికారు. సభాపతిపై విపక్ష సభ్యులకు గౌరవం ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మరోవైపు శాసనసభలో బీఆర్ఎస్ నాయకులు ప్లకార్డులు ప్రదర్శించడాన్ని మంత్రి శ్రీధర్?బాబు తప్పుపట్టారు. సభా సంప్రదాయాలను విపక్షాలు గౌరవించట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్పీకర్? ఆదేశాలను సభ్యులు పక్కనపెట్టడం సరికాదన్నారు. విపక్షాలు లేవనెత్తిన ప్రతి అంశంలో ప్రభుత్వం జవాబిస్తుందన్నారు. బీఏసీ భేటీలో విపక్షాలు అభిప్రాయాలు తీసుకున్నారని తెలిపారు. విపక్షసభ్యులు సభా సమయం వృథా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మరో ఐదు రోజుల పాటు జరుగనున్నాయి. ఈ మేరకు బీఏసీలో నిర్ణయం తీసుకున్నారు. ఈనెల 21 వరకు అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయి.



# ఎలాంటి విపత్తులనయినా ఎదుర్కొంటాం

**హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి**

**అమరావతి,డిసెంబర్16తెలుగు వెలుగు:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎటువంటి ప్రకృతి విపత్తులు సంభవించినా ఎదుర్కొనేందుకు పూర్తిగా సన్నద్ధం అవుతున్నట్లు ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత చెప్పారు. విజయవాడను బుడమేరు వరదలు ముంచెత్తినప్పుడు ఎన్ఐడీఎమ్, ఎస్టీఆర్ఎఫ్ బృందాలు ద్వారా సమర్థవంతంగా ఎదుర్కొన్నామని ఆమె చెప్పారు. కృష్ణా జిల్లా గన్నవరం మండలం కొండపావులూరు లోని జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ సౌత్ క్యాంపస్‌ను హోంమంత్రి అనిత సందర్శించారు. రాష్ట్రంలో విపత్తు రిస్క్ తగ్గింపుపై మూడ్రోజులపాటు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని అనిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఏ విధంగా ఎదుర్కోవాలనే అంశంపై వివిధ శాఖల అధికారులకు మూడ్రోజులపాటు అవగాహన కల్పించనున్నారు. బుడమేరు వరదలు, హుద్ హుద్ తుపాను, ఇతర విపత్తులను సీఎం చంద్రబాబు సారథ్యంలో సమర్థవంతంగా ఎదుర్కొన్నామని హోంమంత్రి అనిత చెప్పారు. సముద్రంలో వేటగాళ్లను అప్రమత్తం చేసే సాంకేతిక పరికరాలను గత వైసీపీ ప్రభుత్వం మూలన పడేసిందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అలా చేయడం ద్వారా మత్స్యకారుల ప్రాణాలకు హాని పొంచి ఉందని అనిత చెప్పారు. రాష్ట్రంలో ఎటువంటి విపత్తు వచ్చినా ఎదుర్కొనేలా సీఎం చంద్రబాబు ఆదేశాలతో అన్ని శాఖల అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం అభినందనీయమని అనిత అన్నారు. విపత్తు నిధుల గురించి ఎన్డీయే ప్రభుత్వంలో ఏమాత్రం డోకా లేదని ఆమె చెప్పారు. ఎన్ఐడీఎమ్ వంటి సంస్థలు ఇస్తున్న శిక్షణను అన్ని శాఖల అధికారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ప్రమాద అంచనా, ముందస్తు అవగాహన, విపత్తులు సంభవించినప్పుడు స్పందనపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని హోంమంత్రి అనిత సూచించారు.





# చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల భేటీ

**తాజా రాజకీయాలపై ఇరునేతల చర్చ**

**అమరావతి,డిసెంబర్16తెలుగు వెలుగు:**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మధ్య ఆసక్తికర భేటీ జరిగింది. ఏపీ సచివాలయంలో సీఎం, డిప్యూటీ సీఎం దాదాపు అరగంటపాటు సమావేశం అయ్యారు. ఇద్దరూ కలిసి ఏపీ తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. ఇటీవల జరిగిన నీటి సంఘాల ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించడంపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.సహకార సంఘాల ఎన్నికల్లో ఇదే విధంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్లు సమాచారం. మరోవైపు నామినేటెడ్ పదవులపైనా చర్చించినట్లు సమాచారం. నామినేటెడ్ పోస్టులకు సంబంధించి జనసేన తరఫున మూడో జాబితాను చంద్రబాబుకు డిప్యూటీ సీఎం అందించినట్లు తెలుస్తోంది. ఇద్దరూ అరగంటపాటు కీలక అంశాలపై చర్చించిన అనంతరం సచివాలయం నుంచి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెళ్లిపోయారు. ఈ భేటీ అనంతరం సీఎం చంద్రబాబు నేతృత్వంలో 43వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం ప్రారంభమైంది. సమావేశానికి మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. అయితే జనసేన నేత కొణిదెల నాగబాబును ఏపీ క్యాబినెట్‌లోకి తీసుకోవడంపై ప్రధానంగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది.మంత్రిగా నాగబాబు ప్రమాణ స్వీకారం ముహూర్తంపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. ఇప్పటికే పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబుకు సీఎం చంద్రబాబు ఏపీ క్యాబినెట్‌లో బెర్తు కన్ఫార్మ్ చేసిన సంగతి తెలిసిందే. అయితే మంత్రివర్గంలోకి ఎప్పుడు తీసుకోవాలనే అంశంపై తాజాగా ఇద్దరూ చర్చించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీగా ఎన్నిక అయ్యాక మంత్రివర్గంలోకి తీసుకుంటారా లేక మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఎమ్మెల్సీ పదవి ఇస్తారా అనే అంశంపై ప్రధానంగా చర్చ సాగినట్లు తెలుస్తోంది.





# పోలవరం ఎపికి గేమ్ ఛేంజర్

## నదుల అనుసంధానంతో నీటి సమస్యకు చెక్

**రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రాజెక్ట్ సరర్వనాశనం**

**పోలవరంపై అధికారులతో సమీక్ష..సందర్శన**

**పోలవరం, అమరావతి రెండు కళ్లు**

**సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి**

**ఏలూరు,డిసెంబర్16తెలుగు వెలుగు:**

ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత పోలవరం, అమరావతి రెండు కళ్లు అని.. పోలవరం రాష్ట్రానికి జీవనాడి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శించిన సీఎం అనంతరం మీడియాతో మాట్లాడుతూ... రివర్స్ టెండరింగ్ పేరుతో అప్పటి కాంట్రాక్టర్‌కు నోటీసులు ఇచ్చి బయటకు పంపేశారని.. అప్పటి కాంట్రాక్టర్‌ను మార్చి రాటిఫికేషన్‌కు పంపించారు దుర్మార్గులు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి అవినీతి, కుట్ర, అనుభవరాహిత్యం వలన అంతా నాశనం చేశారన్నారు. దీంతో ఐదేళ్ల పోలవరం వెనకబడిందన్నారు. పోలవరం పూర్తి చేసి, నదుల అనుసంధానం చేస్తే రాష్ట్రానికి లైఫ్ లైన్ అవుతుందన్నారు. గొల్లపల్లి, బనకచర్లకు మూడు దశల్లో అనుసంధానం చేయవచ్చన్నారు. ఈ సందర్భంగా పోలవరం నిర్మాణ పనులపై అధికారులు, కాంట్రాక్ట్ సంస్థలతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలవరంకు పనులకు సంబంధించిన వివరాలను సీఎం చంద్రబాబు అధికారులు వెల్లడించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రంలో అన్ని జిల్లాలకు నీటి సమస్య లేకుండా చేయొచ్చని ఆయన అన్నారు. పోలవరం ఎంతో ప్రాముఖ్యత ఉన్న ప్రాజెక్టు.. 2014-19 మధ్య రేయింబవళ్ళు పని చేశామని ఆయన అన్నారు. టీడీపీ హయాంలో 72శాతం పనులు చేశామని సీఎం చంద్రబాబు అన్నారు. 2019లో ప్రభుత్వం మారిన వెంటనే కాంట్రాక్టర్లను మార్చారని, రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రాజెక్టు ను నాశనం చేసారన్నారు. కుట్ర, కుతంత్రాలు, రాజకీయాలతో ప్రాజెక్టు సర్వ నాశనం చేసారని, 2020తర్వాత వచ్చిన వరదలతో గ్యాప్ 1 లో రెండు వందల మీటర్ల మేర అగాధాలు ఏర్పడ్డాయని, వైబ్రో కాంపాక్షన్ ద్వారా ఇసుకతో ఆగాధాలు పూడ్చి పనులు చేయాలన్నారు. ప్రాజెక్టు నిర్లక్ష్యం చేయడం వల్ల2,400 కోట్లు అదనంగా ఖర్చు అవుతుందని, ఖీఓఅ, ఒఓఅ కెనాల్ పనులు పూర్తి చేయాల్సి ఉందని, పోలవరం 2026అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంతో ఉన్నామన్నారు సీఎం చంద్రబాబు. ఎప్పుడెప్పుడు ఏ పని చేయాలనే విషయంలో అధికారులు పూర్తి క్లారిటీతో ఉండాలి..ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని ఆయన అధికారులకు సూచించారు. టీడీపీ ప్రభుత్వం కొనసాగి ఉంటే 2021నాటికి ప్రాజెక్టు పూర్తి అయ్యేదని, పట్టిసీమ లేకుండా ఉంటే కృష్ణ డెల్టా ఎడారిగా మారేదన్నారు. ఒక వ్యక్తి అలసత్వానికి పోలవరం ఒక నిదర్శనమని, నాశనం అయినా ప్రాజెక్టు ను గాడిలో పెట్టడమే కాకుండా పూర్తి చేయడం లక్ష్యమన్నారు సీఎం చంద్రబాబు. తెలిసి చేసినా , తెలియక చేసినా తప్పు తప్పే అని చంద్రబాబు అన్నారు.ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కూడా రాష్ట్రానికికి నీటి సమస్య ఉండదని తెలిపారు. చైనాలో ఉండే త్రీ జాగార్జెస్ డ్యాం కంటే పోలవరం ఎత్తయిన ప్రాజెక్టు అని చెప్పుకొచ్చారు. 2014లో తెలంగాణాలోని ఏడు మండలాలు ఇస్తేనే ప్రమాణం చేస్తానంటే, కేంద్రం ఆ మండలాలను విలీనం చేశారని తెలిపారు. అప్పట్లో డయాఫ్రం వాల్‌ను460 కోట్లతో బావర్ సంస్థ నిర్మించిందని.. మొత్తం మీద 72 శాతం పనులు చేశామన్నారు. 30 సార్లు పోలవరం వచ్చానని.. అలాగే 80 సార్లు వర్చువల్‌గా రివ్యూ చేసినట్లు తెలిపారు. అటువంటి ప్రాజెక్టును వైసీపీ సర్వనాశనం చేసిందని మండిపడ్డారు. 2020లో కాపర్ డ్యాం గ్యాప్‌ను కట్టకపోవడంతో వరద వలన డయాఫ్రం వాల్ దెబ్బతిందని.. ఇప్పుడు డీ వాల్ కట్టాలంటే రూ.2400 కోట్లు అదనంగా అవుతుందన్నారు. రూ.440 కోట్లు అప్పటి డి వాల్‌కు అయ్యిందని.. కేంద్రం పోలవరంకు ఇచ్చిన నిధులను మళ్ళించారన్నారు. ప్రాజెక్టుకు సంబంధించి సివిల్ వర్క్స్ 71.3 శాతం తాము చేస్తే, వారు కేవలం 3.5 శాతం మాత్రమే చేశారని వెల్లడించారు. రూ.12,150 కోట్లను మొదటిదశ గా కేంద్రం మంజూరు చేసిందని.. రూ.2150 కోట్లు నిధులను విడుదల చేశారన్నారు. ప్రాజెక్టు పూర్తి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశామని.. పనులను వేగవంతం చేయనున్నామన్నారు. 'వచ్చే ఏడాది జనవరి 2 న డయాఫ్రం వాల్ పనులు ప్రారంభిస్తాం.. 2026 మార్చి నాటికి పూర్తవుతాయని అధుకారులు అంటున్నారు. 2025 డిసెంబర్ నాటికి డయాఫ్రం వాల్ నిర్మాణం జరగాలి అని అంటున్నా.. 2027 నాటికి ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేస్తామంటున్నారు. ఇంకా ముందే పూర్తి చేయాలని అధికారులకు చెప్పా. 2026 నాటికి నీటిని నిల్వ చేసే పరిస్థితి రావాలని అంటున్నాను. ఆర్అండ్ఆర్ ప్యాకేజ్‌ను 2026 నాటికి పూర్తి చేస్తాం. ప్రాజెక్టును 2026 అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. నదుల అనుసంధానం జరగాల్సి ఉంది. ఇతర రాష్ట్రాలతో కొంత వివాదాలు ఉన్నాయి.. వాటిని పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం' అని తెలిపారు. 'మంచి చేసే వారితో పాటు చెడు చేసేవారిని గుర్తుంచుకోవాలి. విధ్వంసం చేశారు.. చూస్తుంటే చాలా బాధ అనిపిస్తుంది. 2019తరువాత కూడా టీడీపీ అధికారంలో ఉంటే 2021నాటికు ప్రాజెక్టు పూర్తయ్యేది. ఒక వ్యక్తి మూర్ఖత్వానికి , రాక్షసత్వానికి ప్రాజెక్టు బలయ్యింది. నాశనం చేసిన ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యతను దేవుడు నాకు అప్పగించింది. అయిదేళ్ల కాలంలో ప్రాజెక్టు పనులు చేయకపోవడం వలన రూ.15 వేల కోట్ల వరకు నష్టం వచ్చి ఉంటుంది. ప్రాజెక్టు పూర్తయితే, ఆ లాభం కూడా వచ్చి ఉండేది. అది కూడా నష్టపోయారు. హైదరాబాద్ ఆదాయం వలన సరాసరి ఆదాయంలో తెలంగాణ దేశంలో మొదట స్థానంలో ఉంది. పోలవరం, అమరావతి రెండు కళ్లను పొడిచేసి, నాశనం చేశారు. ప్రజలు వారికి శిక్ష విధించారు. 11 సీట్లు ఇచ్చారు.. కాని నష్టపోయిన దానిని రికవరీచేయలేం. రాష్ట్రంలో గత ఆరునెలలుగా బూతులు లేవు . అంతకుముందు ప్రతీ రోజు బూతులు మాట్లాడేవారు. ఇప్పుడు అక్కడక్కడ మాత్రమే వినిపిస్తున్నాయి. వాటిని కట్టడి చేయగలిగాం కానీ, నష్టాన్ని భర్తీ చేయలేకపోతున్నాం. పోలవరం ప్రాజెక్టుకు నేను ఇచ్చిన అన్ని డెడ్ లైన్లను పూర్తిచేశాం. ఒక్కొక్కసారి విధి డెడ్ లైన్‌ను మార్చుతుంది. ఆర్అండ్ఆర్ ప్యాకేజ్‌ను రెండు దశల్లో పూర్తి చేస్తాం. మొదటి దశలో 41.15మీటర్ల ఎత్తులో ముంపుకు గురయ్యే నిర్వాసితులకు, రెండవ దశలో 45.75మీటర్ల ఎత్తులో ముంపుకు గురయ్యే నిర్వాసితులకు పూర్తి చేస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పోలవరంలో పర్యటన ముగిసిన తర్వాత సీఎం చంద్రబాబు తిరిగి అమరావతికి బయలుదేరి వెళ్లారు. ఆయనవెంట మంత్రి నిమ్మల రామానాయుడు తదితరులు ఉన్నారు.





# కొడాలి,వల్లభనేనిల ఆచూకీ చెబితే బహుమానం

**టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న**

**విజయవాడ,డిసెంబర్16తెలుగు వెలుగు:**



కనిపించకుండా పోయిన వైసీపీ నేతలు కొడాలి నాని, వల్లభనేని వంశీల ఆచూకీ తెలిపితే రూ.1,116 బహుమతిగా ఇస్తానని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న ప్రకటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటివరకూ రెచ్చిపోయిన వారిద్దరూ సైలెంట్ అయిపోయారని ఆయన అన్నారు. వైసీపీ అధినేత జగన్ విధానాలు, పోకడలు నచ్చకే ఆ పార్టీని అనేక మంది నేతలు వీడుతున్నట్లు చెప్పారు. మరికొన్ని రోజుల్లో వైసీపీ ఖాళీ అవ్వడం ఖాయమని బుద్దా వెంకన్న జోస్యం చెప్పారు.ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి హాజరుకాని 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు తక్షణమే రాజీనామా చేయాలని బుద్దా వెంకన్న డిమాండ్ చేశారు. అసెంబ్లీకి రాకుండా ప్రతినెలా వారు రూ.1.75 లక్షల జీతం తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంత జీతం తీసుకుంటున్నా వారు ప్రజల గురించి ఏ ఒక్కరోజూ మాట్లాడలేదన్నారు. అసెంబ్లీకి హాజరుకాని వైసీపీ ఎమ్మెల్యేలను మేకలుగా పరిగణిస్తామని, వైసీపీలో 11మేకలు ఉన్నాయని, అవి ప్రజాధనాన్ని శుభ్రంగా మేస్తున్నాయని బుద్దా ఎద్దేవా చేశారు. వాటిలో పెద్ద మేక ఎప్పుడు ఏం మాట్లాడుతుందో తెలియదని, గతంలో సీఎంగా పనిచేసిన ఆ వ్యక్తికి ప్రజలు తగిన బుద్ధి చెప్పటంతో బెంగళూరుకు పారిపోయాడని ఆయన విమర్శించారు. వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరు రాకుండా ఎన్నుకున్న ప్రజలను అవమానిస్తున్నారని బుద్దా వెంకన్న మండిపడ్డారు.

# పేర్ని నాని సతీమణ ముందస్తు బెయిల్

**విచారణ 19కి వాయిదా వేసిన కోర్టు**

**విజయవాడ,డిసెంబర్16తెలుగు వెలుగు:**

వైసీపీ మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి జయసుధ ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ ఈనెల 19కి వాయిదా పడింది. 185 టన్నుల రేషన్ బియ్యాన్ని మాయం చేశారనే అభియోగాలపై పేర్ని నాని సతీమణి జయసుధపై మచిలీపట్నం తాలుకా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఈ కేసులో పోలీసులు అరెస్టు చేయకుండా తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ ఆమె గత శుక్రవారం జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ పిటిషన్‌ను తొమ్మిదవ అదనపు జిల్లా కోర్టుకు జిల్లా జడ్జి బదిలీ చేశారు. కాగా, నేడు విచారణ చేపట్టిన న్యాయస్థానం పోలీసుల నుంచి సీడీ ఫైల్ రాకపోవటంతో విచారణను ఈనె 19కి వాయిదా వేసింది. అయితే గత వారం రోజులుగా పేర్ని నాని కుటుంబం అజ్ఞాతంలోకి వెళ్లిపోయింది. ఆయన కుటుంబ సభ్యుల కోసం బందరు పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. నాని సన్నిహితుల కాల్ డేటాను సైతం పోలీసులు పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది.



# ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్

**రుణాలపై తప్పులు నివేదిక సమర్పించిన కాంగ్రెస్**

**రూ.3.89 లక్షల కోట్లు ఉందని ఆర్‌బిఐ చెబితే రూ.7 లక్షల చూపి తప్పుదోవ**

**విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి కేటీఆర్**

**హైదరాబాద్, డిసెంబర్ 16 తెలుగు వెలుగు:**

కాంగ్రెస్ ప్రభుత్వం తమ రాజకీయ ప్రయోజనాల కోసం బీఆర్‌ఎస్‌పై తప్పుడు నివేదికలు వెల్లడించిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఆర్థిక మంత్రి ప్రసంగం పూర్తిగా అవాస్తవమని "హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆన్ ఇండియన్ స్టేట్స్" పేరుతో ఆర్బీఐ విడుదల చేసిన నివేదికలో నిరూపితమైందని కేటీఆర్ అన్నారు. 2014-15లో తెలంగాణ మొత్తం రుణాలు రూ.72 వేల 658 కోట్లు ఉండగా, 2024 మార్చి నాటికి ఈ రుణాల మొత్తం రూ. 3,89, 673 కోట్లకు చేరిందని ఆర్‌బీఐ వెల్లడించిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ అప్పులు కేవలం రూ.3.89 లక్షల కోట్లు అని ఆర్బీఐ నివేదికలో స్పష్టం చేస్తే.. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రూ.7లక్షల కోట్లు అంటూ తప్పుదోవ పట్టిస్తుందని విమర్శించారు. రాష్ట్ర అప్పులపై ఆర్థిక మంత్రి ఉద్దేశపూర్వకంగానే తప్పుడు సమాచారమిచ్చి, గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగించారని అన్నారు. అందుకే తెలంగాణ శాసనసభ కార్య విధాన మరియు కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని 168 (1) నిబంధన ప్రకారం బీఆర్‌ఎస్ శాసనసభా పక్షం తరఫున ఆర్థిక మంత్రిపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసులు ఇస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యేల హక్కులకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్న అంశంలోనూ సభా హక్కుల నోటీసులు ఇచ్చామని తెలిపారు. లగచర్ల వంటి బాధాకరమైన సంఘటన జరిగినప్పుడు, టూరిజంపైన అసెంబ్లీలో చర్చ పెట్టడం ప్రభుత్వ ప్రాధాన్యతలకు అద్దం పడుతుందని కేటీఆర్ విమర్శించారు. లగచర్ల అంశంపై శాసనసభలో చర్చించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశామని తెలిపారు. అసలైన అప్పులతో రాష్ట్ర ప్రభుత్వం సవరణ స్టేట్‌మెంట్ ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. సవరణ ఇవ్వని పక్షంలో సభా హక్కుల ఉల్లంఘన తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని కోరారు. గతంలో తానే స్వయంగా అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిపై ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్‌ను అప్పటి స్పీకర్ మనోహర్ అంగీకరించారని గుర్తుచేశారు. దానిపై అప్పుడు సభలో చర్చ జరిగిందని పేర్కొన్నారు. గతంలో ఉన్న పద్ధతులు, సాంప్రదాయాలకు అనుగుణంగా ప్రివిలేజ్ మోషన్ కు అనుమతి ఇవ్వాలని స్పీకర్‌ను విజ్ఞప్తి చేశామని తెలిపారు. గతంలో ఉన్నటువంటి సాంప్రదాయాలను పరిగణలోకి తీసుకుని సభా హక్కుల ఉల్లంఘన తీర్మానానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ శాసనసభలో అనుమతి ఇస్తారని ఆశిస్తున్నానని అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర కాంగ్రెస్ నేతలు అప్పులపై బయట కూడా అడ్డగోలుగా మాట్లాడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. 7 లక్షల కోట్ల అప్పు అంటూ లేని అప్పు గురించి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీళ్లు చెబుతున్న అప్పుల లెక్కలు తప్పు కాబట్టి.. ఈ ప్రభుత్వం కడుతున్నామని చెబుతున్న నెలకు 6వేల 500 కోట్ల వడ్డీ లెక్కలు కూడా తప్పే అని స్పష్టం చేశారు. ఏడాదికి కేవలం రూ.22 వేల కోట్ల వడ్డీ మాత్రమే కడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో అనేక సమస్యలు ఉండగా కేవలం టూరిజంపైనే రాష్ట్ర ప్రభుత్వం చర్చకు స్వీకరించడం బాధాకరమని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో ఢిల్లీ టూరిజం, జైలు టూరిజం బాగా నడుస్తున్నాయని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు ఢిల్లీకి 100కి పైగా చేసిన పర్యటనలతో ఢిల్లీ టూరిజం బాగా పెరిగిందని విమర్శించారు. మరోవైపు 40 మంది లగచర్ల రైతులను జైలులో పెట్టడం, ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న సోషల్ మీడియా కార్యకర్తల నుంచి మొదలుకొని పార్టీ నాయకులను జైల్లో పెడుతున్న జైలు టూరిజం.. బెయిల్ వచ్చిన తర్వాత కూడా నటులను జైలులో ఉంచుతున్న జైలు టూరిజం.. ప్రభుత్వ పథకాలపై మాట్లాడుతుంటే జైలుకు పంపిస్తామని ముఖ్యమంత్రి చేస్తున్న జైలు టూరిజం.. ఈ విధంగా తెలంగాణలో జైలు టూరిజం బాగా నడుస్తుందని అన్నారు. సర్పంచ్‌ల సమస్యలపై కూడా శాసన సభలో చర్చకు లేవనెత్తామని కేటీఆర్ తెలిపారు. సర్పంచ్‌లకు ఇవ్వాల్సిన రూ.600 కోట్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్‌ఎస్ తరఫున డిమాండ్ చేశామన్నారు. గత నెలలో బడా కాంగ్రాక్టర్లకు ఇచ్చిన రూ.1200 కోట్ల నిధుల్లో సగం ఇస్తే.. సర్పంచ్‌ల సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాలని స్పీకర్ కు కూడా విజ్ఞప్తి చేశామని నచెప్పారు. లగచర్ల అంశంపై కూడా సభలో చర్చించాలని స్పీకర్‌ను కోరినట్లు కేటీఆర్ తెలిపారు. రైతులను అక్రమంగా జైలులో ఉంచిన కాంగ్రెస్ సర్కార్ తీరుపై రాష్ట్ర ప్రజలు ఆవేదన చెందుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రభుత్వ వైఖరిని శాసన సభలో తెలియజేయాలని డిమాండ్ చేశారు.



# అసెంబ్లీలో రైతుల అరెస్టులపై చర్చించాలి

**జైల్లో ఉండాల్సిన తప్పుడు రైతులు ఏం చేశారు : పాడి కౌశిక్‌రెడ్డి**

**హైదరాబాద్, డిసెంబర్ 16 తెలుగు వెలుగు:**

అసెంబ్లీలో చర్చించాల్సింది టూరిజంపై కాదని లగచర్లలో రైతులను అక్రమంగా అరెస్టు చేయడంపై చర్చించాలని బీఆర్‌ఎస్ నేత, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. లగచర్ల రైతులు చేసిన తప్పేంటని ప్రశ్నించారు. నెల రోజులుగా జైల్లో వేసేంత తప్పు అన్నదాతు ఏం చేశారని నిలదీశారు. గుండెపోటు వచ్చిన హీరా నాయక్‌ను బేడీలు వేసి దవాఖానకు తీసుకెళ్లారని మండిపడ్డారు. తద్వారా యావత్ తెలంగాణ రైతులను అవమానించారని చెప్పారు. లగచర్లలో జరిగిన టెర్రర్‌పై చర్చ జరగాలని వాయిదా తీర్మానం ఇచ్చామన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌తో కలిసి ఆయన అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. అదానీ, అల్లుడు, అన్నదమ్ముల కోసం రేవంత్ భూసేకరణ చేస్తున్నారని ఆరోపించారు. సీఎం ఢిల్లీ టూరిజం, జైలు టూరిజం తప్ప రాష్ట్రంలో ఏమీ లేదని విమర్శించారు. వెంటనే ఎన్నికలు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. ఎన్నికలు వస్తే రేవంత్ పీడ వదలిపోతుందని రైతులు అనుకుంటున్నారని చెప్పారు. ముఖ్యమంత్రిపై 75 లక్షల మంది రైతులు ఆగ్రహంతో ఉన్నారన్నారు. అప్పులపై కాంగ్రెస్ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు. ఆర్బీఐ హ్యాండ్ బుక్‌లో పేర్కొన్నదాని ప్రకారం తెలంగాణ అప్పు రూ.3 లక్షల 17 వేల కోట్లే. కానీ, అప్పు రూ.7 లక్షల కోట్లంటూ రాష్ట్ర ఆర్థిక మంత్రి అసెంబ్లీని తప్పుదోవ పట్టించారని చెప్పారు. మంత్రి భట్టి విక్రమార్కపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసులిస్తామని వెల్లడించారు.



# హైదరాబాద్‌లో ఆగని డ్రగ్స్ దందా

## మీర్‌పేట్‌లో భారీగా పట్టుబడ్డ డ్రగ్స్

**హైదరాబాద్,డిసెంబర్16తెలుగు వెలుగు:**



తెలంగాణ నార్కోటిక్ అధికారులు డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నా.. హైదరాబాద్‌లో డ్రగ్స్ దందా మాత్రం ఆగడంలేదు. తాజాగా మీర్‌పేట్‌లో భారీగా డ్రగ్స్ పట్టుబడడం కలకలం రేపుతోంది. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మీర్‌పేట్‌లో డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేశారు టాస్క్‌ఫోర్స్ పోలీసులు. వారి నుంచి 53 కేజీల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ విక్రయానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు పోలీసులు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో భారీగా రక్షణ స్వాధీనం చేసుకున్నారు ఎల్బీనగర్ జోన్ ఎస్‌వోటీ పోలీసులు. మీర్‌పేట్ పోలీసులతో కలిసి సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టారు. ఈ తనిఖీల్లో పెద్ద మొత్తంలో మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు నిందుతుల నుంచి కోటి 25 లక్షల రూపాయల విలువచేసే 53.5 కిలోల పప్పీస్ట్రా డ్రగ్ సీజ్ చేశారు రాచకొండ పోలీసులు.రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపిన వివరాల ప్రకారం ఈజీ మనీ కోసం అలవాటు పడిన నిందితులు నార్కోటిక్ డ్రగ్స్ ను విక్రయించాలని ప్లాన్ చేశారు. ఇందులో భాగంగా రాజస్థాన్‌కు చెందిన మంగీలాల్, బిష్ణోయ్ మంకీలాల్ దాకా రామ్ ముగ్గురు నిందితులు మధ్యప్రదేశ్‌కు చెందిన పింటూ అనే వ్యక్తి నుంచి పప్పీస్ట్రా మాదకద్రవ్యాలని తక్కువ ధరకు కొనుగోలు చేసి హైదరాబాదులో విక్రయిస్తున్నారు. పక్కా సమాచారం తెలుసుకున్న రాచకొండ ఎస్‌వోటీ పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్టు చేశారుఅయితే ఈ మాదకద్రవ్యాలను లారీలు, బస్సులు, ట్రైన్ ద్వారా నగరానికి తీసుకువచ్చి కస్టమర్లకు అమ్ముతున్నారని రాచకొండ సీపీ తెలిపారు 2023లో మంకీలాల్ బిష్ణోయ్‌ను హయత్ నగర్ పోలీసులు డ్రగ్స్ కేసులో అరెస్టు చేసినట్టు సీపీ తెలిపారు. ఇతనిపై పీడీ యాక్ట్ కూడా నమోదు చేస్తామని సీపీ తెలిపారు. కాగా మెయిన్ పెడ్లర్ గా ఉన్న పింటూను పట్టుకోవడం కోసం ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. అంతేకాకుండా మరో ముగ్గురు నగరంలో స్థానిక రిసీవర్సుగా ఉన్నారని, వారిని త్వరలో పట్టుకుంటామని రాచకొండ సీపీ తెలిపారు. అయితే ఈ పప్పీస్ట్రాను పాలు వాటర్, ఛాయ్‌లో కలుపుకుని తాగుతారు. మరోవైపు, ఈ కేసు ఇంకా విచారణలో ఉందని, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని రాచకొండ సిపి సుధీర్ బాబు వెల్లడించారు.

# ఫోన్ కోసం అన్నదమ్ముల మధ్య లొల్లి

## యాసిడ్ తాగి ఆత్మహత్యకు పాల్పడ్డ అన్న

## జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఘటన

**హైదరాబాద్,డిసెంబర్16తెలుగు వెలుగు:**



నేటి కాలంలో పిల్లలు, యువత ఫోన్‌లకు అడిక్ట్ అయిపోతున్నారు. కాసేపు కూడా ఫోన్ వదలలేని స్థితికి వస్తున్నారు. నిద్రలేచింది మొదలు.. రాత్రి నిద్రకు ఉపక్రమించే వరకూ చేతిలో ఫోన్ ఉండాల్సిందే. పొరబాటున ఎవరైనా ఫోన్ లాక్కుంటే వారిపై దాడికి తెగబడటం.. లేదంటే తమను తామే గాయపరచుకోవడం, ఆత్మహత్య చేసుకోవడం వంటి పనులు చేస్తున్నారు. ఇటువంటి ఘటనలు ఇటీవల కాలంలో భారీగా పెరిగిపోతున్నాయి. ఆ మధ్య కాలేజీలో ఓ టీచర్ విద్యార్థి వద్ద ఫోన్ లాక్కున్నందుకు ఏకంగా తరగతి గదికి కత్తి తీసుకొచ్చి.. టీచర్‌ను పొడిచాడు. మరో ఘటనలో ఫోన్ చూడొద్దని తల్లి మందలించిందని ఓ యువతి ఇంట్లోకెళ్లి ఫ్యాన్కు ఉరి పెట్టుకుంది. దేశ నలుమూలలగా ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతూనే ఉన్నాయి. తాజాగా హైదరాబాద్‌లోనూ ఈ తరహా ఘటన వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకెళ్తే.. ఫోన్ విషయంలో అన్నదమ్ముళ్లు గొడవపడ్డారు. ఇద్దరినీ తండ్రి మందలించడంతో మనస్థాపం చెందిన తమ్ముడు యాసిడ్ తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి జమ్మిగడ్డలో చోటుచేసుకున్నది. ఎస్‌హెచ్‌వో సైదయ్య తెలిపిన ప్రకారం.. హైదరాబాద్‌లోని జమ్మిగడ్డలోని బీజేనగర్ కాలనీలో వెంకటేశ్ కుటుంబంతో సహా కాపురం ఉంటున్నాడు. ఇతడికి భార్య, ముగ్గురు కుమారు ఉన్నారు. కుమారులు సాయికృష్ణ, సాయికుమార్, రాకేశ్ స్థానికంగా చదువుకుంటున్నారు. అయితే డిసెంబర్ 14న ఫోన్ విషయంలో కుమారులు సాయికృష్ణ, సాయి కుమార్ గొడవపడుతుండటంతో వద్దని తండ్రి వారించాడు. ఈ క్రమంలో పెద్దవాడు అయిన సాయికృష్ణను తండ్రి మందలించి, ఏదో ఒక పని చేసుకుని బతకాలని, ఫోన్ చూస్తూ కాలక్షేపం చయవద్దని చెప్పడంతో సాయికృష్ణ తీవ్రంగా మనస్థాపం చెందాడు. అనంతరం అదేరోజు రాత్రి 9 గంటల సమయంలో సాయికృష్ణ(18) యాసిడ్‌ని తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు సాయికృష్ణను సమీపంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం గాంధీ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# దక్షిణ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం

## ఎపికి మూడ్రోజులపాటు వర్ష సూచన

**అమరావతి,డిసెంబర్16తెలుగు వెలుగు:**

దక్షిణ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా మూడురోజులపాటు ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమలోని పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. వాతావరణ శాఖ అధికారుల వివరాల మేరకు ఆగ్నేయ బంగాళాఖాతంలోని ఉపరితల ఆవర్తనం ప్రభావంతో సోమవారం ఉదయం దక్షిణ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దీని అనుబంధ ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తు వరకు వరకు విస్తరించింది. తరువాత రెండు రోజులలో బాగా గుర్తించబడిన అల్పపీడనంగా బలపడి పశ్చిమ-వాయువ్య దిశగా తమిళనాడు తీరం వైపు కదిలే అవకాశముంది. పలుచోట్ల ఈశాన్య గాలులు వీస్తాయి. వీటి ఫలితంగా ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలలో, దక్షిణ కోస్తా, రాయలసీమలోనూ ఈ మూడు రోజులపాటు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.





# ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

## భోగివరకు ఆలయాల్లో తిరుప్పావై ప్రవచనాలు

**తిరుమల,డిసెంబర్16తెలుగు వెలుగు:**

ఆలయాల్లో ధనుర్మాసం ప్రారంబం అయ్యింది. ప్రతిరోజూ వైష్ణవాలయాల్లో గోదాదేవి పాశురాలు పఠిస్తారు. వణికిస్తున్న చలిలో ప్రజలంతా ఉదయాన్నే లేచి తలస్నానమాచరించి ధనుర్మాస పూజలు ప్రారంభించారు. వైష్ణవాలయాల్లో పాశురాలు జపించి గోదాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. ధనుర్మాసం భోగి పండగ వరకు ఉంటుంది. రోజూ గోదాదేవికి భక్తులు పూజలు చేస్తారు. ఆఖరి రోజున అంటే భోగి పండగ నాడు గోదాశ్రీరంగనాథుల కల్యాణం నిర్వహించి పూజను ముగిస్తారు. మధ్యలో వచ్చే ముక్కోటి ఏకాదశి నాడు ఉపవాస దీక్షలు చేస్తారు. అది ఈసారి డిసెంబల్ 26న వచ్చింది.సంక్రాంతి వేడుకలు ప్రారంభానికి సూచికగా ధనుర్మాసనం ప్రారంభం రోజునే నెల గంట మోగుతుంది. ఇవాళ్టి నుంచే గ్రామాల్లో హరిదాసుల కీర్తనలు వినిపిస్తాయి. డూడూ బసవన్న విన్యాసాలు కనిపిస్తాయి. ఇంటి ముంగిట రంగవల్లులు దర్శనమిస్తాయి. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించే వరకు కాలాన్ని ధనుర్మాసంగా చెబుతారు. ఈ టైంలో సూర్యుడు ధనుస్సులోకి ప్రవేశిస్తాడు దాన్ని సూచించేలా ఆలయాల్లో గంటను మోగిస్తారు. దీన్నే నెల గంట అంటారు. అప్పటి నుంచి ప్రతి రోజూ వైష్ణవ ఆలయాల్లో వేకువ జామున 4గంటల నుంచి పూజలు చేస్తారు. తిరుమలలోని వెంకటేశ్వర స్వామి ఆలయం, యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహా స్వామి వారి దేవస్థానంలో కూడా ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. యాదగిరిగుట్ట ఆలయంలో ఉదయం నుంచి 30 రోజుల పాటు ఉదయం 5 గంటలకు తిరుప్పావై నిర్వహిస్తారు. జనవరి 13న గోదా కళ్యాణం, 14 న ఒడిబియ్యం కార్యక్రమంతో జరగుతుంది. తిరుమల వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఏడాది పొడవునా సుప్రభాత సేవను తెల్లవారుజామున సమర్పించినప్పటికీ ఈ నెల రోజుల పాటు మాత్రం సుప్రభాతం కాకుండా తిరుప్పావై పారాయణం చేస్తారు. తనను తాను ద్వాపర యుగానికి చెందిన శ్రీదేవి చిన్న విగ్రహం పక్కనే ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి వక్షస్థలంపై ధనుర్మాసం చివరి వరకు బంగారు చిలుకను అలంకరిస్తారు. తిరుప్పావై పూర్తిగా ఏకాంతంగా పఠిస్తారు. ధనుర్మాస సమయంలో భగవంతుడికి సహస్ర నామార్చన కోసం పవిత్రమైన



తులసికి బదులుగా బిల్వ ఆకులను ఉపయోగిస్తారు. పవిత్ర ధనుర్మాసాన్ని జనవరి 13వ తేదీ వరకు తిరుపతితోపాటు దేశవ్యాప్తంగా 232 కేంద్రాల్లో తిరుప్పావై ప్రవచనాలు చేయనున్నారు. టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసింది. తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరం, కెటి రోడ్డులోని శ్రీ వరదరాజస్వామివారి ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలు పారాయణం చేశారు. భాగవతం దశమ స్కందంలో చెప్పినట్టు 12 మంది ఆళ్వారులలో ఒకరైన శ్రీ గోదాదేవి ధనుర్మాసం వ్రతం చేశారు. ఈ వ్రతం చేయడం వల్ల దేశం సమృద్ధిగా, సుభిక్షంగా ఉంటుంది. ద్వాపరయుగంలో గోపికలు ఈ వ్రతాన్ని ఆచరించి శ్రీకృష్ణుని కృపకు పాత్రులయ్యారని చెబుతారు. ఈ వ్రతం ఎలా చేయాలనే విషయాన్ని శ్రీ గోదాదేవి 30 పాశురాలతో కూడిన తిరుప్పావై దివ్యప్రబంధాన్ని లోకానికి అందించారు. భగవంతునికి సేవ చేయడమే ఈ తిరుప్పావై సారాంశం. ఈ వ్రతం ఒకరు చేయడం కంటే అందరినీ కలుపుకుని చేస్తే ఫలితం ఉంటుందని పండితులు చెబుతారు . ఈ సంప్రదాయం ప్రకారం దేశవ్యాప్తంగా గల అన్ని వైష్ణవ దేవాలయాల్లో తిరుప్పావై శాత్తు మొర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

# సంగీత ప్రపంచంలో ధృవతార

## జాకీర్ హుస్సేన్ మరణంపై ప్రముఖుల నివాళి

## వాహ్ తాజ్ ..ప్రకటనతో మరింత చేరువ

**న్యూఢిల్లీ,డిసెంబర్16తెలుగు వెలుగు:**

తబలా ఖ్యాతిని ప్రపంచస్థాయికి తీసుకెళ్లిన విద్వాంసుడు జాకిర్ హుస్సేన్ (73) తుదిశ్వాస విడిచారు. ఆయన మృతిపై ప్రధాని మోదీ తదితర ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ... సంతాపం తెలియజేశారు. జాకిర్ హుస్సేన్ మరణం చాలా బాధాకరమని పేర్కొన్నారు. శాస్త్రీయ సంగీత ప్రపంచంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన నిజమైన మేధావి అని కొనియాడారు. జాకిర్ హుస్సేన్ మరణం తీవ్ర బాధను కలిగిస్తోంది. భారతీయ శాస్త్రీయ సంగీత ప్రపంచంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన నిజమైన మేధావిగా ఆయన ఎప్పటికీ గుర్తుండిపోతారు. తన అసమానమైన ప్రతిభతో లక్షలాది మందిని ఆకర్షించారు. తబలాకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపుతెచ్చారు. భారతీయ శాస్త్రీయ సంప్రదాయాలను ప్రపంచ సంగీతంతో మిళితం చేసి సాంస్కృతిక ఐక్యతకు చిహ్నంగా మారారు. ఆయన ప్రదర్శనలు ఎన్నోతరాల సంగీత విద్వాంసులతో పాటు ఎంతోమంది సంగీతప్రియుల్లో కూడా స్ఫూర్తినింపాయి. జాకిర్ హుస్సేన్ కుటుంబంతో పాటు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులకు నా సానుభూతి అని ప్రధాని మోదీ సంతాపం తెలిపారు. జాకిర్ హుస్సేన్.. భారతీయ శాస్త్రీయ సంగీతంలో మహోన్నత వ్యక్తి. ఆయన అద్భుతమైన సంగీత ప్రదర్శనలు తరతరాల సంగీత ప్రియులకు స్ఫూర్తినిచ్చాయి. ఆయన వారసత్వం సంగీత ప్రపంచంపై ప్రభావం చూపడంతో పాటు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. 'ప్రఖ్యాత సంగీత విద్వాంసుడు జాకిర్ హుస్సేన్ అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఆయన మరణం దేశానికి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది అభిమానులకు తీరని నష్టం. ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి అని బెంగాల్ సిఎం మమతా బెనర్జీ పేర్కొన్నారు. జాకిర్ హుస్సేన్ సంగీతం ఎప్పటికీ హృదయాల్లో ప్రతిధ్వనిస్తూనే ఉంటుంది. ఆయన మరణం సంగీత ప్రపంచానికి తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నానని ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. 'పద్మ విభూషణ్ జాకిర్ హుస్సేన్ మరణం సంగీత ప్రపంచానికి తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలి. ఆయన కుటుంబానికి ఈ లోటును తట్టుకొనే ధైర్యాన్ని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని యూపి సిఎం యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. ప్రఖ్యాత తబలా విద్వాంసుడు జాకిర్ హుస్సేన్ (73) కన్నుమూశారు. రక్తపోటు సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన రెండు వారాల క్రితం శాన్ ఫ్రాన్సిస్కోలోని ఆసుపత్రిలో చేరారు. పరిస్థితి విషమించడంతో ఐసీయూలో చికిత్స పొందారు. ఈక్రమంలోనే తుదిశ్వాస విడిచారు. తబలా మ్యాస్ట్రోగా ప్రఖ్యాతిగాంచిన జాకిర్ హుస్సేన్ 1951 మార్చి 9న ముంబయిలో జన్మించారు. ప్రముఖ తబలా వాయిద్యకారుడు అల్లారఖా పెద్ద కుమారుడైన జాకిర్‌హుస్సేన్ చిన్నప్పటి నుంచే తండ్రి బాటలో నడిచారు. ఈ క్రమంలో హిందుస్థానీ క్లాసికల్ మ్యూజిక్, జాజ్ ఫ్యూజన్‌లో నైపుణ్యం సాధించి తనదైన ముద్ర వేశారు. తొలుత ఆదివారం రాత్రి ఆయన చనిపోయినట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అయితే ఆయన చనిపోలేదని, పరిస్థితి విషమంగా ఉందని, చికిత్స అందుతోందని కుటుంబ సభ్యులు



తెలిపారు. తాజాగా ఆయన మరణాన్ని ధ్రువీకరించారు. 1990లో సంగీత్‌నాటక అకాడమీ అవార్డు, 2009లో గ్రామీ పురస్కారం అందుకున్నారు. 1988లో పద్మశ్రీ, 2002లో పద్మభూషణ్, 2023లో పద్మవిభూషణ్‌తో కేంద్ర ప్రభుత్వం ఆయన్ను గౌరవించింది. జాకిర్ హుస్సేన్ భారత్‌తోపాటు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. మొత్తంగా ఐదు గ్రామీ అవార్డులు గెలుచుకున్న ఆయన.. ఈ ఏడాది ప్రారంభంలో 66వ గ్రామీ అవార్డుల్లో మూడింటిని కైవసం చేసుకున్నారు. ఆరు దశాబ్దాల పాటు సాగిన సంగీత ప్రయాణంలో.. మన దేశంతోపాటు ఎంతో మంది అంతర్జాతీయ కళాకారులతో కలిసి పనిచేశారు. తబలా మ్యాస్ట్రో జాకిర్ హుస్సేన్.. ఆరు దశాబ్దాల తన సుదీర్ఘ సంగీత ప్రయాణంలో ఎంతోమంది సంగీతప్రియులకు ఆరాధ్యమైన విద్వాంసుడు. శాస్త్రీయ సంప్రదాయాలను ప్రపంచ సంగీతంతో మిళితం చేసి సాంస్కృతిక ఐక్యతకు చిహ్నంగా నిలిచిన కళాకారుడు. అయితే, చాలామందికి జాకిర్ హుస్సేన్ అంటే ఠక్కున గుర్తొచ్చేది మాత్రం 'వాహ్ తాజ్ అనే పదమే. దీంతోనే ఆయన సంగీతప్రియులకే కాకుండా యావత్ దేశంలోని ప్రతీ ఇంటికీ చేరువయ్యారు అనడంలో ఏ సందేహం లేదు..! అదే 1990ల్లో ఆయన నటించిన బ్రూక్‌బాండ్ తాజ్‌మహల్ టీ యాడ్. జాకిర్ హుస్సేన్ తబలా వాయిస్తుంటే చెవుల్లో తేనె పోసినట్లు ఉంటుందంటారు సంగీతప్రియులు. వర్షపు చినుకుల సవ్వడి నుంచి పరమశివుడి ఢమరుకం ధ్వని వరకు ప్రతి శబ్దాన్ని తన తబలపై ఆయన పునఃసృష్టి చేసేవారు. అందుకే ఆయన ప్రదర్శనను తిలకించే వీక్షకులంతా 'వాహ్ ఉస్తాద్' అంటూ కొనియాడేవారు. దీన్ని ఆధారంగా చేసుకొనే హిందుస్థాన్ థాంప్సన్ అసోసియేట్స్ కంపెనీ ఓ యాడ్ రూపొందించింది. అదే 'బ్రూక్‌బ్రాండ్ తాజ్ మహల్ టీ' యాడ్. ఇందులో ఆగ్రాలోని ప్రఖ్యాత కట్టడం తాజ్‌మహల్ ముందు జాకిర్ హుస్సేన్ కూర్చుని తబలా వాయిస్తుంటారు. 'తన కళను ఉత్తమంగా తీర్చుకునేందుకు ఈ మ్యాస్ట్రో సాధన చేస్తారు. అలాగే తాజ్‌మహల్ టీని కూడా ఉత్తమంగా అందించేందుకు ఎన్నోరకాల నాణ్యతా పరీక్షలు చేశాం' అంటూ బ్యాక్‌గ్రౌండ్‌లో వాయిస్ వినిపిస్తుంది. వీడియోలో చివరగా ఆయన వాయిద్యానికి మైమర్చిపోయిన ఓ అమ్మాయి జాకిర్‌కు ఓ కప్పు టీ అందిస్తూ 'వాహ్ ఉస్తాద్' అని అంటుంది. దానికి ఆయన బదులిస్తూ 'వాహ్ ఉస్తాద్ కాదు.. వాహ్ తాజ్ అనండి' అని అంటారు.

# మేడారం ఆలయాలకు మహర్దశ

## అభివృద్ధి పనులకు భారీగా నిధులు కేటాయింపు

## నిర్మాణానికి ప్రభుత్వం రూ.1.92 కోట్లు మంజూరు

## పునర్నిర్మాణానికి టెండరు ప్రక్రియ పూర్తి

## 2026లో జరిగే మహాజాతర నాటికి పనులు పూర్తి

**హైదరాబాద్,డిసెంబర్16తెలుగు వెలుగు:**

మేడారం సమ్మక్క, సారలమ్మ ఆలయాల పునర్నిర్మాణానికి టెండరు ప్రక్రియ పూర్తయ్యింది. త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. 2026లో జరిగే మహాజాతర నాటికి పనులు పూర్తి చేయాలని అధికారులు పట్టుదలగా ఉన్నారు. ఈ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.1.92 కోట్లు మంజూరు చేసింది. దీంతో పనులు వేగంగా జరుగుతాయని అధికారులు చెబుతున్నారు. 1971లో దేవాదాయశాఖ వనదేవతలిద్దరికీ ఆలయాలు నిర్మించింది. అవి చిన్నగా ఉండటం, ప్రస్తుతం భక్తుల రాక పెరగడంతో పూజా కార్యక్రమాలకు ఇబ్బందిగా మారింది. దీంతో నూతన నిర్మాణాలు చేపట్టాలని పూజారులు ప్రభుత్వాన్ని కోరుతూ వస్తున్నారు. దీనిపై దృష్టిసారించిన దేవాదాయశాఖ.. ఈ ఏడాది మహాజాతర ముగిసిన తర్వాత మార్చిలో ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ఈ నేపథ్యంలో.. నవంబరులో రూ.1.92 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. ఈ నెల 12న టెండరు ప్రక్రియ ముగిసింది. త్వరలోనే పనులు ప్రారంభించి మహాజాతర కంటే ముందే నిర్మాణం పూర్తి చేస్తామని.. మేడారం ఆలయ కార్యనిర్వహణాధికారి స్పష్టం చేశారు. మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర.. దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర. రెండేళ్లకోసారి జరిగే ఈ వనదేవతల జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. గతంలో కేవలం జాతర సమయంలోనే భక్తులు వచ్చేవారు. కానీ ఇప్పుడు నిత్యం వేల మంది అమ్మవార్ల దర్శనం కోసం వస్తున్నారు. మేడారంలోని దేవతల గద్దెల ప్రాంగణం విస్తరణకు మాస్టర్ ప్లాన్ రూపొందనుంది. నాలుగు దశాబ్దాల కిందట దాతలు నిర్మించిన గద్దెల ప్రాంగణమే ఇప్పటికీ అందుబాటులో ఉంది. జాతరకు ముందు అప్పుడప్పుడు మార్పులు, చేర్పులు చేస్తున్నారు. కానీ శాశ్వతంగా అభివృద్ధి చేయడం లేదు. గద్దెల ప్రాంగణం వద్ద ఎలాంటి మార్పులు చేయకపోవడంతో.. జాతర సమయంలో భక్తుల నియంత్రణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్పటికే మేడారం వెళ్లే రహదారుల అభివృద్ధికి రూ.17.50 కోట్లు, గెస్ట్ హౌస్‌ల నిర్మాణాలకు రూ.3.50 కోట్లు మంజూరు చేసి.. పనులు చేపట్టారు. తాజాగా.. వనదేవతల గద్దెల ప్రాంగణంలో భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందినట్లు అధికారులు చెబుతున్నారు. సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొనేందుకు పస్రా, చింతల్, కొండాయి, తాడ్వాయి మీదుగా మేడారంలో ప్రవేశించి.. గద్దెల ప్రాంగణానికి చేరుకొనేందుకు వీలుగా రోడ్ల నిర్మాణానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు.

# పావురాలతో మనుషులకు ప్రమాదమా?

**తెలుగు వెలుగు ప్రతినిధి**

నగర వాతవరణంలో పక్షుల మనగడ కష్టమవుతోంది. ఇప్పటికే అనేక రకాల పక్షులు నగరాల్లో కనుమరుగయ్యాయి. అయితే పావురాలకు మాత్రం ఇది వర్తించదు. పల్లె ప్రాంతాల్లో కన్నా నగరా ల్లోనే మనం పావురాను ఎక్కువగా చూస్తాం. సిటీస్‌లో వాటికి నీరు, ఆహారం అందుబాటులో ఉంటాయి. వాటిని చంపితినే జంతువులు దాదాపు ఉండవు. ఉన్నా చాలా తక్కువ. వీటికి తోడు ఎత్తయిన బిల్డింగులు, కిటికీలు, పైకప్పులు, వంతెనలు, ఫ్లైఓవర్లు, గోదాములు..ఇలా ఒకటేంటి, అవి నివసించడానికి ఎన్నో అనువైన ప్రదేశాలున్నాయి. అయితే, మెట్రో సిటీస్‌లో వీటి సంఖ్య పెరగటం మనుషులకు ప్రమాదంగా పరిణమిస్తోంది. పావురాల వల్ల కలిగే ఆరోగ్య ప్రమాదాలను పరిగణనలోకి తీసుకున్న పుణె మున్సిపల్ కార్పొరేషన్, వాటిని పోషించే వారిపై చర్యలు ప్రారంభించింది.పావురాల రెట్టలు, ఈకలు శ్వాసకోశ ఇన్ఫెక్షన్లకు కారణమవుతాయి. వీటితోపాటు చర్మ సమస్యలు, అలర్జీలు, సైనసైటిస్ ప్రమాదం పెరుగుతుంది. కానీ, ఏదైనా ఒక జీవి జనాభా విపరీతంగా పెరిగితే అది పర్యావరణంపైనా ప్రభావం చూపుతుంది. పావురాల సంఖ్య పెరగడం పర్యావరణంలో అసమ తుల్యతకు సంకేతం.పావురాలు స్థానిక జాతులే. ఇళ్లలో పెంచుకోవడానికి పావురాలను మనుషులు అడవుల నుంచి గ్రామాలు, పట్టణాలకు తీసుకొచ్చారు. అంతకు ముందు అవి కొండా కోనల్లో తిరుగుతూ, పెద్ద పెద్ద బండరాళ్ల మధ్య గూళ్లు పెట్టుకుని జీవించేవి. చిన్న చిన్న పురుగులు, పండ్లు తిని బతికేవి. వీటి రెట్టల ద్వారా పండ్ల విత్తనాలు అడవి అంతటా వ్యాపించేవి. కానీ, ఇప్పుడు పక్షులకు అడవులలో తిండి సరిగా దొరకడం లేదు. పావురాలను డేగలు, గద్దలు వేటాడి చంపి తింటుంటాయి. తోడేళ్లు, నక్కలకు కూడా ఇవి చాలా ఇష్టమైన ఆహారం. తరచూ మనుషులు కూడా వీటిని వేటాడుతుంటారు. ఇంతకు ముందు ఈ పక్షులు అడవుల్లో చాలా ఎక్కువగా ఉండేవి. ఇప్పుడు చాలా తగ్గాయి. నగరాల్లో వీటికి శత్రువులు పెద్దగా లేకపోవడం, రక్షణ ఎక్కువగా ఉండటం వాటి సంఖ్య పెరగడానికి కారణమైంది. పైగా ప్రజలు వాటికి తిండిగింజలు వేస్తూ వేటాడే శ్రమను తగ్గిస్తున్నారు. దీంతో సహజంగానే సంతానోత్పత్తి సులభమవుతోంది. పౌల్ట్రీలలో కోళ్లు పెరిగినట్లే, ఇక్కడ పావురాలు కూడా పెరుగుతున్నాయి. నగరాలు పెద్ద పౌల్ట్రీఫ్రామ్‌గా మారాయి. పావురాల సంఖ్య పెరిగేకొద్దీ ప్రకృతిలోని ఇతర జీవులపై దాని ప్రభావం పడుతుంది. ఇవి తమకంటే చిన్నసైజులో ఉండే పిచ్చుకల్లాంటి వాటిని వేధిస్తుంటాయి. అవి కట్టుకున్న గూళ్లను




ఆక్రమిస్తుంటాయి. వాటి ఆహారాన్ని తినేస్తాయి. దీనివల్ల ఆహారపు కొరతతో చిన్నపక్షులు నశిస్తుంటాయి.ఒక్క పావురానిదే కాదు, ఏ పక్షి మల మూత్రాలైనా మన చుట్టూ ఎక్కువగా ఉంటే, అవి మనిషి ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి.ఇక, పర్యావరణంలో పావురాలు కూడా కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, అవి పెద్ద సంఖ్యలో పెరగడం వల్ల ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుందని పర్యావరణవేత్తలు చెబుతున్నారు. ఏ ప్రదేశంలో ఎన్ని పక్షులు నివసించాలి అన్నదానిపై ఒక నిర్దిష్ట పరిమితి ఉంది. ఒక రకం జీవరాశి అధికంగా పెరిగితే, దానివల్ల ఇతర జీవులకు లభించే ఆహారం, నివాసం, ఎగిరే స్థలం తగ్గుతాయి. అది వాటి జనాభా మీద ప్రభావం చూపిస్తుంది. పావురాలు అన్ని పరిస్థితులను తట్టుకుంటాయి. కొన్ని ఇతర పక్షుల మాదిరిగా కాకుండా, ఏ సమయంలోనైనా గుడ్లు పెట్టి సంతానోత్పత్తి చేయగలవు.నివాసానికి అనుకూల స్థలం, పుష్కలంగా ఆహారం, వేటాడే జంతువులు లేకపోవడంలాంటివి పావురాలు విపరీతంగా పెరగడానికి కారణమవుతున్నాయి. ఇప్పుడు నగరాలలో చాలా ప్రాంతాలను పావురాలు ఆక్రమించినట్లు కనిపిస్తుంది. వీటి కారణంగానే కాకులు, పిచ్చుకల్లాంటి కొన్ని పక్షులు కనిపించకుండా పోతున్నాయి. అయితే పావురాల సంఖ్య పెరగడం వల్లే ఇతర పక్షుల తగ్గిపోతున్నాయని చెప్పడం పూర్తిగా నిజంకాకపోవచ్చు. పట్టణీకరణతోపాటు, మరికొన్ని ఇతర కారణాల వల్ల కూడా ఇలాంటి పక్షులు కనుమరుగవుతున్నాయి. ఈ రెండింటిలో ఏది ఎంత వరకు కారణమన్నదాన్ని పరిశోధించాల్సి ఉంది.

# బాలీవుడ్ షో మ్యాన్‌కు శత నివాళి

**తెలుగు వెలుగు ప్రతినిధి**

భారతీయ సినిమాకు అసలు సిసలు షో మ్యాన్. బాలీవుడ్‌లో అత్యంత ప్రియతమ నటుడుగా నిలిచిపోయారాయన. 1947లో తొలి సినిమాతో మొదలై 1970ల మధ్య కాలం వరకూ ఇంకా కచ్చితంగా చెప్పాలంటే ఎమర్జన్సీకి కాస్త ముందు వరకూ ఆయన జైత్రయాత్ర సాగింది. ఈ కాలంలో తన చిత్రాలు, పాత్రలు ఈ దేశపు బహుళత్వానికి, సామాన్య ప్రజల సంస్కారానికీ సాహసానికి ప్రతీకగా నిలిచాయి. 'మేరా జూటా హై జాపానీ'తో మొదలుపెట్టి 'సర్ పే లాల్ టోపీ రూసీ' అంటూ అంతర్జాతీయతనూ ప్రవేశపెట్టాయి. ఇన్నిటితోనూ కలిపి చివరకు 'ఫిర్ భీ దిల్ హై హిందూస్తానీ' అన్నారు. రాజ్‌కపూర్, నర్గీస్‌లతో కూడిన ఆర్.కె స్టూడియో లోగో ఒక తరం హిందీ సినిమా వైభవానికి చిహ్నంగా చరిత్రలో స్థానం సంపాదించింది. బహుశా మరే నట దర్శకుడికీ దక్కని అరుదైన స్థానం ఆయనది. 'జీనా యహా మర్నా యహా ఇస్కే శివా జానా కహా?' అంటూ రాజ్‌కపూర్ పాడిన పాట జీవన యాత్రలో మనిషి నిబద్ధతకూ నిశ్చయానికీ నిర్వేదానికి కూడా నిదర్శనం. ప్రపంచ సినిమాలో ప్రజా నటుడుగా సుస్థిర స్థానం పొందిన చార్లీ చాప్లిన్‌ను కూడా భారతీయ తెర రూపంలో ఇమిడ్చిన ఘనుడు రాజ్ కపూర్ . 24 ఏళ్ల వయస్సులోనే దర్శకత్వం చేపట్టిన రాజ్‌కపూర్ 'బర్సాత్' చిత్రంతో జనరంజక చిత్రాలకు కొత్త వ్యాకరణం సమకూర్చారు. నిజానికి తన మనసంతా సినిమానే వుంది గనక చదువు అబ్బదని తండ్రి పృథ్వీరాజ్ కపూర్‌ను ఒప్పించి సినిమాల్లోకి ప్రవేశించినపుడు రాజ్‌కపూర్ ఈ రంగానికే అంటిపెట్టుకుని వుంటానని, ఇచ్చిన మాట అక్షరాలా పాటించాడు. తను రూపొందించిన తొలి చిత్రం 'ఆగ్' వాణిజ్య విజయం సాధించలేకపోయింది. కానీ నర్గీస్‌తో కలసి చేసిన 'బర్సాత్' విజయఢంకా మోగించింది. హిందీ సినిమాలో ఒక జంట అలా చెరగని ముద్ర వేయడం వారిద్దరితోనే మొదలైంది. ఆ చిత్రంతోనే టైటిల్ సాంగ్ అనే కాన్సెప్ట్ కూడా వచ్చింది. శంకర్ జై కిషన్ల కలయిక కూడా సంగీత ప్రపంచంలో మొదటి ప్రయోగం. శైలేంద్ర సింగ్ నేపథ్య గానం. రాజ్‌కపూర్ తన టీమ్ ని వదలిపెట్టలేదు. అన్ని చిత్రాలకూ వారినే తీసుకుంటూ ఒక వరవడి పెట్టారు. విదేశాలలో షూటింగ్, ట్రయాంగల్ లవ్ వంటివి హిట్ ఫార్ములాలుగా చేశారు.సినీ రంగంలో కపూర్ గురించి చాలా చెప్పుకోవచ్చు గాని అంతకంటే కీలకమైంది సామాజిక కోణం. 'తొలి ప్రధాని నెహ్రూ చేపట్టిన విధానాలు, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తికి




కొనసాగింపుగా స్వావలం బన బాట ఆయనపై గొప్ప ప్రభావం చూపాయి. బందిపోటు దొంగల పరివర్తన కోసం 'జిస్ దేశ్ మె గంగా బహతీ హై' అంటూ సంస్కరణ పంథా తీసుకున్న రాజ్‌కపూర్ దాంతో పాటు లౌకికతత్వం, చైతన్యం ప్రతి చిత్రంలోనూ అంతర్లీనంగా జొప్పించారు. కొత్తగా పెత్తనం చేపట్టిన బడా నేతల అవినీతి పోకడలను ఆక్షేపిస్తూ 'శ్రీ 420' తీశారు. ఇప్పటికీ 420 అనేది భారత రాజకీయాలలోనూ మీడియాలోనూ జనం నోళ్లలోనూ నానుతూనే వుంటుంది. 420లే ఘరానాగా శ్రీ తగిలించుకుని పాలిస్తున్నారనే భావన వినూత్నమైంది. 'ఆవారా' కూడా అలాంటిదే. పుట్టుకతో ఎవరూ గొప్పవారు కాదనే కీలక సందేశం ఇస్తారందులో. ఇవన్నీ ఇప్పుడు తెలిసిపోయిన ఫార్ములాలే గాని ఆనాటికి నవ్య ప్రయోగాలు. 'జాగ్తే రహో'లో అప్పటికే మహా నగరమైన కలకత్తాలో పెద్ద అపార్ట్‌మెంట్‌లోకి అనుకోకుండా ప్రవేశించిన రైతు చూసే దృశ్యాలను ఆలంబనగా చేసుకుని మొత్తం సమాజ స్వరూపాన్ని కళ్లకు కట్టారు. అది మామూలు తరహాలో తీసిన ఆర్ట్ ఫిలిం లాంటిది. నాయికగా కాకున్నా తనతో నర్గీస్ చివరిగా కనిపించిన చిత్రం కూడా అదే. ఇలా చూస్తే నవ భారతంలో రెండు పార్శ్వాలనూ ఆయన ఆవిష్కరించారని చెప్పాలి. చాప్లిన్ తరహాలో అమాయకంగా కనిపించే గడుసుతనం

# కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా అసెంబ్లీలో ప్రివిలేజ్

## అప్పులపై తప్పుడ నివేదిక వెల్లడించారని ఆరోపణ

**హైదరాబాద్, డిసెంబర్ 16 తెలుగు వెలుగు:**

రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా శాసనసభలో ప్రివిలేజ్ మోషన్ పెట్టాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు. రాష్ట్ర అప్పులపై శాసన సభను, ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తుందని ఆరోపించారు. తెలంగాణ అప్పులు కేవలం రూ.3.89 లక్షల కోట్లు అని ఆర్‌బీఐ తన నివేదికలో స్పష్టం చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రూ.7లక్షల కోట్ల అప్పులు ఉన్నాయంటూ తప్పుదోవ పట్టిస్తున్నాయని చెప్పారు. అందుకే సభాహక్కుల నోటీసు ఇస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ అప్పులపై ఆర్థిక మంత్రి ప్రసంగం పూర్తిగా అవాస్తవమని ఇటీవల "హ్యాండ్‌బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆన్ ఇండియన్ స్టేట్స్" పేరిట రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన నివేదిక నిరూపించిందని స్పీకర్ దృష్టికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తీసుకెళ్లారు. 2014-15లో తెలంగాణ మొత్తం రుణాలు రూ.72 వేల 658 కోట్లు ఉండగా, 2024 మార్చి నాటికి ఈ రుణాల మొత్తం రూ. 3,89, 673 కోట్లకు చేరిందని ఆర్‌బీఐ వెల్లడించిందని తెలిపారు. రాష్ట్ర అప్పులపై ఆర్థిక మంత్రి ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇచ్చి గత బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించారని తెలిపారు. కావున తెలంగాణ శాసనసభ కార్య విధాన, కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని 168 (1) నిబంధన ప్రకారం భారత రాష్ట్ర సమితి శాసనసభా పక్షం తరఫున ఆర్థిక మంత్రిపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇస్తున్నామని తమ పిటిషన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వివరించారు.



# మయోట్‌ను అతలాకుతలం చేసిన తుపాను

## 300మందికి పైగా గాయాలు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 16 తెలుగు వెలుగు:**

హిందూ మహాసముద్ర ద్వీపసమూహమైన మయోట్‌ను అత్యంత శక్తిమంతమైన తుపాను అతలాకుతలం చేసింది. ఈ తుపాను ధాటికి వేల సంఖ్యలో ప్రజలు మరణించి ఉంటారని స్థానిక మీడియా అంచనా వేసింది. ఆగ్నేయా హిందూ మహాసముద్రంలో ఏర్పడిన చిడో తుపాను గత రాత్రి మయోట్‌ను తాకింది. ఆ సమయంలో గంటలకు 200 కిమీ కంటే ఎక్కువ వేగంతో గాలులు వీచాయి. ఈ గాలుల ధాటికి ఇళ్లు, ప్రభుత్వ భవనాలు, ఆసుపత్రులు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ భారీ తుపాను ధాటికి భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఇప్పటి వరకూ పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. 300 మందికిపైగా గాయపడ్డారు. అయితే, మృతుల సంఖ్య అసాధారణ రీతిలో ఉంటుందని స్థానిక అధికారులు పేర్కొంటున్నారు. వందలు, వేల సంఖ్యలో ప్రజలు మరణించి ఉంటారని ఫ్రాన్స్ అంతర్గత మంత్రిత్వ శాఖ తెలిపింది. 'బాధితులను లెక్కించడం కష్టం. మృతుల సంఖ్య కచ్చితంగా వందల్లోనే ఉంటుదని భావిస్తున్నాం. బహుశా వేలల్లో కూడా ఉండొచ్చు' అని పేర్కొంది. కాగా గత 90 ఏళ్లలో ఇంత బీభత్సమైన తుపాను చూడలేదని స్థానిక అధికారులు చెబుతున్నారు.



# ట్రాక్టర్లతో ర్యాలీగా శంభూ బార్డర్ రైతులు

## వీడియో వైరల్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 16 తెలుగు వెలుగు:**

కేంద్ర ప్రభుత్వం తమ డిమాండ్‌లను నెరవేర్చాలంటూ రైతులు చేపట్టిన ఆందోళన కొనసాగుతోంది. పంజాబ్-హర్యానా మధ్యనున్న శంభూ బార్డర్‌లో రైతులు తమ ఆందోళన కొనసాగిస్తున్నారు. రైతులు ఢిల్లీ లోపలికి ప్రవేశించకుండా భద్రతా బలగాలు అడ్డుకుంటుండటంతో.. వారు అక్కడే మకాం వేసి ఆందోళన చేస్తున్నారు. సోమవారం పంజాబ్ నుంచి రైతులు ర్యాలీగా ట్రాక్టర్‌లపై శంభూ బార్డర్‌కు బయలుదేరారు. ఈ నేపథ్యంలో భద్రతాబలగాలు శంభూ బార్డర్‌లో భద్రతను కట్టుదిట్టం చేశాయి. రైతులు ఢిల్లీ లోపలికి ప్రవేశించకుండా బారికేడ్లను మరింత పెంచారు. పంటకు కనీస మద్దతు ధర సహా పలు డిమాండ్‌ల పరిష్కారం కోసం రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్నారు. కానీ కేంద్ర సర్కారు మాత్రం వారి ఆందోళనను పట్టించుకోవడం లేదు. పైగా పోలీసులతో వారిపై దాడి చేయిస్తోంది. కాగా, కేంద్రం తీరుకు నిరసనగా ఈ నెల 18న పంజాబ్‌లో రైల్‌రోకో నిర్వహించనున్నట్లు రైతులు ఇప్పటికే హెచ్చరించారు.



# హైదరాబాద్‌లో పడిపోతున్న ఉష్ణోగ్రతలు

## గతంల ఎన్నడూ లేనంతగా 7.1 డిగ్రీలుగా నమోదు

**హైదరాబాద్, డిసెంబర్ 16 తెలుగు వెలుగు:**

హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. గత ఆరేండ్లలో ఎన్నడూ లేనంతంగా కనిష్టానికి పడిపోయాయి. హెచ్‌సీయూ, మౌలాలీలో అత్యల్పంగా 7.1 డిగ్రీలు, బీహెచ్ఈఎల్‌లో 7.4, రాజేంద్రనగర్‌లో 8.2, గచ్చిబౌలి 9.3, వెస్ట్ మారేడుపల్లి 9.9, కుత్బుల్లాపూర్, మచ్చబొల్లారం 10.2, శివరాంపల్లి 10.3, జీడిమెట్ల 11.4, బాలానగర్ 11.5, పటాన్‌చెరు 11.7, షాపూర్‌నగర్ 11.7, లింగంపల్లి 11.8, బోయిన్‌పల్లి 11.9, బేగంపేట 12, ఆసిఫ్‌నగర్ 12, నేరెడ్‌మెట్ 12.1, లంగర్‌హౌస్ 12.2, మోండా మార్కెట్ 12.4, చందానగర్ 12.7, షేక్‌పేట 12.8, మాదాపూర్ 12.8, ముషీరాబాద్ 12.9, చాంద్రాయణగుట్ట 13, కూకట్‌పల్లి 13.1, గోల్కొండ 13.2, సఫిల్‌గూడ, హయత్‌నగర్ 13.3, ఉప్పల్ 13.4, మల్లాపూర్ 13.5, ఆదర్శ్‌నగర్ 13.5, తిరుమలగిరి, చర్లపల్లి 13.6 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రాష్ట్రంలోనే అతితక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా బేలాలో 6.3 డిగ్రీలు రికార్డయ్యాయి. నిర్మల్ జిల్లా తాంద్రలో 6.3, ఆదిలాబాద్ జిల్లా పోచర 6.4, జైనాథ్ 6.5, అర్లి (టీ) 6.6, చాప్రాల్ 6.6, సంగారెడ్డి జిల్లా సత్వార్ 6.6, వికారాబాద్‌లోని బంట్వారం 6.7, సంగారెడ్డిలోని న్యాల్కల్‌లో 6.7, ఎలిమినేడు, రాచలూరు (రంగారెడ్డి) 6.7, సిర్పూర్ యూ (ఆసిఫాబాద్) 6.7, చందనపల్లి (రంగారెడ్డి) 6.7, కోహిర్ (సంగారెడ్డి) 6.7, మర్పల్లి (వికారాబాద్) 6.8, వికారాబాద్ జిల్లాలోని నగరం (టీ), మన్నెగూడలో 6.8, నల్లవెల్లి (సంగారెడ్డి) 6.8, పోతరరెడ్డిపేట (సిద్దిపేట) 6.9, జహీరాబాద్ (సంగారెడ్డి) 6.9, మెనూర్ (కామారెడ్డి) 6.9, రాఘవపేట (జగిత్యాల) 7.3, కెరమెరి (ఆసిఫాబాద్) 7.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉత్తరాది నుంచి ఈదురుగాలులు, శీతల పవనాలు వీస్తుండటంతో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. దీంతో ప్రజలు బయటకు రావడానికి జంకుతున్నారు.




# పురిటినొప్పులతో గ్రూప్-2 పరీక్ష

## గర్భిణికి అండగా అధికార యంత్రాంగం

**నాగర్‌కర్నూల్,డిసెంబర్16తెలుగు వెలుగు:**

నాగర్‌కర్నూల్ జిల్లాలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. పురిటి నొప్పులతోనే ఓ అభ్యర్థి గ్రూప్-2 పరీక్ష రాశారు. బల్మూరు మండలం బాణాల గ్రామానికి చెందిన రేవతి నాగర్ కర్నూల్ పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో గ్రూప్-2 పరీక్ష రాసేందుకు వెళ్లారు. పరీక్ష రాస్తున్న సమయంలోనే ఆమెకు పురిటి నొప్పులు వచ్చాయి. అప్రమత్తమైన పరీక్ష నిర్వహణ సిబ్బంది.. ఆమెను ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. అందుకు ఆమె అంగీకరించలేదు. పరీక్ష రాస్తానని చెప్పారు. ఆమె కాన్పు తేదీ ఇవాళే కావడంతో అందరూ కాస్త ఆందోళనకు గురయ్యారు. అయినా, ఆమె పట్టు వదలకుండా పరీక్ష రాస్తానని చెప్పడంతో.. అధికారులు ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ సంతోష్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ ఆదేశాల ప్రకారం.. పరీక్ష కేంద్రంలో 108 అత్యవసర వాహనాన్ని అందుబాటులో ఉంచారు. ప్రత్యేక వైద్య సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఆమెకు ఎప్పుడు తీవ్ర నొప్పులు వచ్చినా.. ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు అన్నీ సిద్ధంగా ఉంచారు. రేవతి భర్త, ఆమె తల్లి అందుబాటులో ఉన్నారు.



# 21 వరకు అసెంబ్లీ సమావేశాలు

బిఎఎసిలో స్పీకర్ నిర్ణయం

వాకౌట్ చేసిన బిఆర్ఎస్, ఎంఐఎం

బిస్కట్ అండ్ చాయ్‌గా సమావేశం అంటూ హరీష్ విమర్శలు

**హైదరాబాద్,డిసెంబర్16తెలుగు వెలుగు:**



తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మరో ఐదు రోజుల పాటు జరుగనున్నాయి. ఈ మేరకు బీఏసీలో నిర్ణయం తీసుకున్నారు. ఈనెల 21 వరకు అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయి. సోమవారం మధ్యాహ్నం అసెంబ్లీలోని స్పీకర్ ఛాంబర్‌లో బీఏసీ సమావేశమైంది. అయితే బీఏసీ సమావేశం నుంచి బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు వాకౌట్ చేశారు. సభా పని దినాలు, సబ్జెక్ట్‌పై క్లారిటీ ఇవ్వనందుకు వాకౌట్ చేసిన బీఆర్ఎస్ ప్రకటించింది. మరోవైపు టీ షర్ట్స్‌పై బీఏసీలో వాడి వేడి చర్చ జరిగింది. టీ షర్ట్స్ వేసుకుని వస్తే తప్పేంటని బీఆర్ఎస్ సభ్యులు ప్రశ్నించారు. పార్లమెంట్‌కు రాహుల్ గాంధీ టీ షర్ట్స్ వేసుకుని వెళ్లడం లేదా అని సమావేశంలో హరీష్ రావు ప్రశ్నించారు. బీఏసీ సమావేశంపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. గంట సేపు సమావేశం జరిగినా సభ పనిదినాలపై స్పష్టత ఇవ్వడం లేదని ఆయన అన్నారు. అందుకే బీఏసీ నుంచి వాకౌట్ చేసినట్లు మాజీ మంత్రి తెలిపారు. 'మేము 15రోజులు సభ పెట్టాలని అడిగాము. సభను నాలుగైదు రోజులే నడిపే మూడ్‌లో ఉనాన్నరు. మమ్మల్ని అడ్వయిజ్ మాత్రమే ఇవ్వాలని సీఎం అన్నారు. కేవలం సలహా మాత్రమే ఇవ్వాలని అంటున్నారు. ఇదే విషయంపై ఎంఐఎం కూడా వాక్ ఔట్ చేసింది. ప్రోటోకాల్ పాటించడం లేదని స్పీకర్‌కు చెప్పాం. బీఏసీ పెట్టకుండానే బిల్స్ ఎలా పెడతారు అని అడిగాము. పెళ్ళిళ్లు ఉన్నాయని సభ పెట్టకపోవడం ఏంటని అడిగాము. కనీసం 15 రోజులు ఈసారి సభ నడపాలని బీఆర్ఎస్ నుంచి అడిగాం. ప్రతిరోజూ జీరో అవర్ పెట్టాలని అడిగాం. టీషర్ట్‌లతో ఎందుకు రానియడం లేదని గట్టిగా అడిగాము. మీ నాయకుడు రాహుల్ గాంధీ టీ షర్ట్‌లతో వెళ్ళాడు కదా అని గుర్తు చేశాము. బీఏసీ అంటే బిస్కెట్ అండ్ చాయ్ లాగా చేశారు' అంటూ హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు.బీఏసీ అంటే బిస్కెట్ అండ్ చాయ్ లాగా చేశారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. స్పీకర్ ఛాంబర్ లో బీఏసీ భేటీ జరిగింది. ఈ సభలో సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం హరీష్ రావు, ఎంఐఎం సభ్యులు హాజరయ్యారు. కాగా.. సభలో మీరు కేవలం సలహా మాత్రమే ఇవ్వాలని అనడంతో బీఆర్ఎస్ వాకౌట్ చేసిందన్నారు. ఇదే విషయంపై ఎంఐఎం కూడా వాక్ ఔట్ చేసిందని హరీష్ రావు తెలిపారు. సభ పని దినాలు అజెండా పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని నిరసన తెలిపామన్నారు. సభ గంటన్నర పాటు కొనసాగిందన్నారు.

# పంచాయితీలకు బిల్లుల చెల్లింపు

అసెంబ్లీలో వాడీవేడిగా చర్చ

ప్రభుత్వం తీరుకు నిరసనగా బిఆర్ఎస్ వాకౌట్

బకాయిల రాష్ట్రమితి అంటూ సీతక్క కౌంటర్

**హైదరాబాద్,డిసెంబర్16తెలుగు వెలుగు:**



తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో గ్రామ పంచాయతీలకు చెల్లించాల్సిన బకాయిల విషయంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య వాడి వేడిగా చర్చ జరిగింది. రాష్ట్రంలో బడా కాంట్రాక్టర్లకు మాత్రం బిల్లులు విడుదల చేస్తున్నారని..కానీ సర్పంచులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. రూ.691 కోట్ల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. దీనికి మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు. గత ప్రభుత్వమే ఈ బకాయిలు చెల్లించాల్సి ఉంటే బాగుండేదని చురకలంటించారు. బిఆర్ఎస్ అంటే బకాయిల రాష్ట్ర సమితిగా మారిందని దుయ్యబట్టారు. సర్పంచ్ ల బకాయిలు తమ ప్రభుత్వానికి బిఆర్ఎస్ వారసత్వంగా ఇచ్చిందని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రతి నెలా రూ.274 కోట్లు గ్రామ పంచాయతీలకు ఇచ్చామని హరీశ్ చెప్పారు. అయితే ప్రభుత్వ తీరునకు నిరసనగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. సోమవారం ఉదయం మళ్లీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు మాట్లాడుతూ.. సర్పంచుల పెండింగ్ బిల్లులపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రూ. 691 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని.. రాష్ట్రంలో బడా కాంట్రాక్టర్లకు మాత్రం బిల్లులు వస్తున్నాయి విమర్శించారు. ఏడాదిగా బిల్లులు చెల్లించకుండా సర్పంచులను గోస పెడుతున్నారని నిలదీశారు. గవర్నర్, మంత్రులను కలిసి సర్పంచులు మొరపెట్టుకున్నారని.. చలో అసెంబ్లీ చేపడితే నిరసనకారులను అరెస్టు చేశారని చెప్పారు. అయితే, సర్పంచుల పెండింగ్ బిల్లులపై ప్రభుత్వం సరైన సమాధానం ఇవ్వట్లేదని బిఆర్ఎస్ మెంబర్స్ నిరసన తెలుపుతూ..శాసనసభ నుంచి వాకౌట్ చేశారు.

# అసెంబ్లీ జరుగుతున్నప్పుడు విధాన ప్రకటనలా

భట్టి ప్రకటనలపై కెటిఆర్ అభ్యంతరం

**హైదరాబాద్,డిసెంబర్16తెలుగు వెలుగు:**

అసెంబ్లీ జరిగే సమయంలో విధాన పరమైన ప్రకటనలు అసెంబ్లీ ఆవరణలో చేయొద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ లాబీ వద్ద చిట్ చాట్ లో కేటీఆర్ మాట్లాడుతూ.. అసెంబ్లీ జరిగే సమయంలో విధాన పరమైన ప్రకటనలు బయట చేయొద్దని తెలిపారు. అసెంబ్లీ సమయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పై బయట మాట్లాడారని తెలిపారు. ఇది ఎంత వరకు సబబు అని స్పీకర్ ను ప్రశ్నించామన్నారు. వారు చేస్తే తప్పుకాదు.. అదేపని మేము చేస్తే తప్పా? అని ప్రశ్నించారు. ప్లే కార్డులు తేవద్దు అంటున్నారని మండిపడ్డారు. ఫోటోలు తీయొద్దు అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే లకు ప్రవేశం లేదు అంటున్నారని అన్నారు. గతంలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు.. కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యేలు మొత్తం ఇక్కడే తిరిగేవారని కేటీఆర్ గుర్తుచేశారు. 2009-14 వరకు అసెంబ్లీలో తప్పుదోవ పట్టిస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్ ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాము. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మీద జరుగుతున్న పరాజితం.. ఒడిపోయాన కాంగ్రెస్ అభ్యర్థులను వేదికలపై కూర్చోబెడుతున్నారని మండిపడ్డారుద. దీనిపై చర్య తీసుకోవాలని కోరామన్నారు. లాగచర్ల రైతుల అంశంపై చర్చకు అవకాశం ఇవ్వాలని కోరామని తెలిపారు. అప్పుల విషయంలో తప్పులు చెబుతున్నారని మండిపడ్డారు. ఆర్బీఐ రూ.3 లక్షల 90 వేళా కోట్లు అంటే, ప్రభుత్వమెమో రూ.6 లక్షల 90 వేళా కోట్లు అంటున్నారని , ఇది తప్పన్నారు. దీనిపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చామన్నారు. ఇది కూడా సభలో చర్చకు అనుమతి ఇవ్వాలని కోరామని చిట్ చాట్ లో కేటీఆర్ వివరించారు.



# హైదరాబాద్ రెండో రాజధాని దిశగా అడుగులు పడుతున్నయా?

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఈమధ్య సుప్రీంకోర్టు ఢిల్లీ నగరాన్ని ఏం చేయబోతున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కూడా ఢిల్లీలో కాలుష్యం తీవ్రంగా ఉందని,. తాను ఎప్పుడు ఢిల్లీకి వచ్చినా అనారోగ్యం పాలవుతున్నానని ఇటీవల చెప్పుకొచ్చారు. ఇలాంటి పరిణామాల మధ్య ఢిల్లీని దేశ రాజధానిగా ఇంకా కొనసాగించాలా అని సాక్షాత్తు సీనియర్ కాంగ్రెస్ నేత శశి థరూర్ ఈ మధ్య కాలంలో చేసిన వ్యాఖ్యలు ఆలోచింపదగినవి. థరూర్ వ్యాఖ్యలు దేశ రాజధానిపై మరోసారి దేశవ్యాప్త చర్చకు దారితీశాయి..దక్షిణాదిన రెండో రాజధాని ఉండాలన్న ప్రస్తావన చాలా దశాబ్దాలుగా వస్తున్నదే. దేశానికి రెండో రాజధానిగా హైదరాబాద్ ఉండాలన్న చర్చ స్వాతంత్యం వచ్చిన తొలినాళ్లలోనే వచ్చింది. ఈ ప్రతిపాదనను రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తన 'థాట్స్ ఆఫ్ లింగ్విస్టిక్ స్టేట్స్' అనే పుస్తకం 11వ అధ్యాయంలో హైదరాబాద్‌ను రెండో రాజధానిగా చేయాలని స్వయంగా ప్రతిపా దించారు. దీనికి అనుకూలంగా కొన్ని బలమైన కారణాలను కూడా చూపారు. మన శత్రు దేశాలైన పాకిస్తాన్, చైనా దేశ సరిహద్దుకు ఢిల్లీ కేవలం 300 కిలోమీటర్ల దూరంలో ఉందని. కానీ, హైదరా బాద్ సుదూరంగా ఉండటం దేశ భద్రతాపరంగా, అన్ని వాతావరణ పరిస్థితులకు అనువైన ప్రాంతమని గట్టిగా వాదించారు. ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ మారింది. గతంలో హైదరాబాద్‌లో ఎత్తైన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు హాజరైన అంబేద్కర్ మనవడు ప్రకాశ్ అంబేద్కర్ హైదరాబాద్‌ను రెండో రాజధానిగా అంబేద్కర్ గుర్తు చేసినప్పుడు కూడా ఈ చర్చ జరిగింది. మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు ఎప్పటికైనా హైదరాబాద్ దేశానికి రెండో రాజధానిగా అవుతుందన్న నమ్మకం ఉందన్నారు. ఇదిలావుంటే, గత ఏడాది రేవంత్ రెడ్డి సీఎంగా ప్రమాణం చేసిన తర్వాత నుంచి ముఖ్యమంత్రి హోదాలో తీసుకుంటున్న చర్యలన్ని భవిష్యత్తు దృష్ట్యా హైదరాబాద్‌ను మహా విశ్వనగరంగా మార్చే ప్రయత్నంలో తీసుకుంటున్నవే. ఢిల్లీ తరహా పరిస్థితులు తలెత్తకుండా హైదరాబాద్ రెండో రాజధాని ఖచ్చితంగా కావొచ్చనే ముందుచూపుతోనే హైడ్రాలాంటి కఠిన చర్యలు తీసుకుంటున్నారని రాజకీయ విమర్శకులు ప్రశంసిస్తున్నారు. అలాగే, కాలుష్యరహిత నగరంగా మార్చేందుకు డీజిల్/ పెట్రోల్ వాహనాలను తరలించి పొల్యూషన్ రహిత ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడం వెనక కారణం కూడా ఇదేనని కొందరి వాదన. అలాగే, ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల్లోని 258 ప్రపంచ నదులలో అత్యంత కాలుష్యంగా మూసీ నది 22వ స్థానంలో ఉన్నట్లు ది ప్రొసీడింగ్స్ ఆఫ్ నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ జర్నల్ లో ప్రచురితమైంది. కనీసం 70 కిలోమీ టర్ల మేర 48 రకాల క్యాన్సర్ కారకాలైన రసాయన అవశేషాలు లభించాయి. ఈ కలుషితమైన నీరు ప్రజల ఆరోగ్యానికి భారీగా హాని చేస్తోందనీ పరిశోధనలు తేల్చాయి. ప్రతిపక్షాల నుంచి ప్రభుత్వం ఎన్ని విమర్శలు ఎదుర్కొన్నా మూసీ పునరుజ్జీవానికి కట్టుబడి ఉంటామని ప్రకటించ డం, అలాగే ఉన్న నగరంపై మరింత జనసాంద్రత పెరగకుండా ఫోర్త్ సిటీ ఆలోచన కూడా వెనుక కూడా రెండో రాజధాని వ్యూహమే ఉన్నట్లు అనుకోవచ్చేమో! అలాగే, 2019 మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో రెండో రాజధాని ఆలోచనకు మద్దతు ఇచ్చారు.ఇక రెండో రాజధాని ఆలోచన బీజేపీకి ఖచ్చితంగా ఉందని ఆ నాయకుల వ్యవహార శైలి, మాటలు తదితర పరిణామాలతో వెల్లడవుతూ వస్తోంది. రీజనల్ రింగ్ రోడ్డు అనుమతి, విస్తరణ వెనుక బీజేపీ ఆలోచన లేకపోలేదనే అభిప్రాయం విశ్లేషకుల్లో ఉంది. తెలంగాణలో అధికారంలోకి రావాలని భావిస్తున్న బీజేపీ ఇక్కడ తన బలాన్ని పెంచుకునేందుకు అన్ని



అస్త్రశస్త్రాలు ప్రయో గించడానికి పావులు కదుపుతోంది. రెండో రాజధాని పేరుతో హైదరాబాద్ ను కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చితే తెలంగాణ మరోసారి భగ్గుమనే అవకాశం ఉంది. తెలంగాణకు గుండెకాయలాంటి హైదరాబాద్‌ను పూర్తిగా వేరు చేస్తే మాత్రం సమస్యే. హైదరాబాద్ లా అండ్ ఆర్డర్ లాంటి ఒకటి అరా వ్యవస్థలు కేంద్రం చేతిలో ఉంచుకొని, మిగతా పరిపాలన అంతా తెలంగాణ రాష్ట్ర పరిధిలో ఉంచితే సానుకూలత రావచ్చు. హైదరాబాద్ తెలంగాణకు దూరం కాకుండా చేయగలిగితేనే.. రెండో రాజధానికి ప్రజల నుంచి, పార్టీల నుంచి అభ్యంతరాలు రాకపోవచ్చు! ఇక, దేశానికి హైదరాబాద్ రెండో రాజధాని ప్రతిపాదన అంత ఆషామాషీ విషయం కాదు. తెలంగాణ రాష్ట్ర ఆదాయం 50శాతం పైగా కేవలం హైదరాబాద్ నుంచే ఉంది కాబట్టి ఆ ఆదా యం నిస్సంకోచంగా తెలంగాణ కే చెందేలా ఏర్పడాలి. ఇటు తెలంగాణకు రాజధానిగా ఉంటూనే, అటు దేశానికి రెండో రాజధానిగా ఉంటే మంచిదే. రెండో రాజధానితో హైదరాబాద్ నగరమే కా కుండా నగరం చుట్టూ నలువైపులా ఉన్న అనేక ప్రాంతాలు భారీ ఎత్తున లబ్ధి పొందే అవకాశాలు ఎక్కువ. అంతేకాదు, రెండో రాజధాని అందుబాటులో ఉండడం తెలంగాణ ప్రజల అభివృద్ధికి మంచి మార్గం కాగలుగుతుంది. ఒకవేళ రెండో రాజధానిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటే మాత్రం.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, ఆశయాలను ఏ మాత్రం విస్మరించకూడదు. రెండో రాజధాని విషయంలో అదే కీలకాంశం అవుతోంది. ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమిస్తున్న సమయంలో హైదరాబాద్ ను దేశానికి రెండో రాజధాని చేయాలనే ప్రతిపాదన శ్రీకృష్ణ కమిషన్ ముందుకు వచ్చింది. కానీ, అది పూర్తిగా తిరస్కరించినట్లు నాటి తెలంగాణ జేఏసీ చైర్మన్, ప్రొ. కోదండరాం చెప్పారు. హైదరాబాద్ ని దేశానికి రెండో రాజధా నిగా చేయాలనే ప్రతిపాదనను తాము స్వాగతిస్తామని ఆనాడు ముఖ్యమంత్రి హోదాలో 2018లో ఇండియా టుడే సదస్సులో కేసీఆర్ స్పష్టంగా చెప్పారు. కానీ, నేడు అదే పార్టీ హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేయాలని బీజేపీ కుట్రలు చేస్తోందని. దాన్ని అడ్డుకునే ధైర్యం కాంగ్రెస్‌కు లేదని 2024 ఏప్రిల్ 29న కరీంనగర్‌లో జరిగిన పార్లమెంటు ఎన్నికల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ద్వంద్వ వైఖరితో విరుచుకుపడిన విషయం తెలిసిందే. అధికారంలో ఉన్నప్పుడు ఒక రీతిగా, ప్రతిపక్ష స్థానంలో మరొక రీతిగా వ్యవహరించడం రాజకీయ అవకాశవాదానికి పరాకాష్టగా చెప్పుకోవచ్చు. ఇలాంటి అవకాశవాద రాజకీయాలు క్షేమకరం కాదని వారు గుర్తుంచుకోవాలి.

# మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నివాసంలో చోరీ

**హైదరాబాద్,డిసెంబర్16తెలుగు వెలుగు:**



బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నివాసంలో భారీ దొంగతనం జరిగింది. జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలోకి కొంతమంది దుండగలు చొరబడి దొంగతనానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఇంట్లో ఉన్న 7.5 లక్షల రూపాయల నగదును దుండగులు చోరీ చేసినట్లు సమాచారం. ఆదివారం రాత్రి ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న జైపాల్ యాదవ్ ఫిలిం నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆయన నివాసానికి వెళ్లి పరిశీలించారు. ఈ ఘటనపై విచార చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ ప్రతిభతో 'తబలా వాయిద్యం విశ్వవ్యాప్తం'

జాకీర్ హుస్సేన్‌కు ప్రధాని మోదీ సంతాపం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 16 తెలుగు వెలుగు:**

తబలా విద్వాంసుడు ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ మృతి పట్ల ప్రధాని మోదీ సంతాపం తెలిపారు. భారత సంప్రదాయ సంగీతంలో విప్లవం తీసుకువచ్చిన ఓ జ్ఞానిగా ఉస్తాద్ జకీర్ హుస్సేన్‌ను గుర్తు చేసుకుంటామన్నారు. ప్రధాని మోదీ తన ట్విట్టర్‌లో స్పందిస్తూ.. లెజెండరీ మ్యాస్ట్రో జకీర్ హుస్సేన్ మృతి బాధకు గురి చేసిందన్నారు. తబలా వాయిద్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన సంగీత కళాకారుడు అని పేర్కొన్నారు. తన తబలా మ్యూజిక్‌తో లక్షలాది మంది అభిమానుల్ని ఆకట్టుకున్నట్లు చెప్పారు. భారతీయ క్లాసికల్ సంప్రదాయాలను.. గ్లోబల్ మ్యూజిక్ తో సమ్మిళితం చేసి.. సాంస్కృతిక ఐకమత్యాన్ని ప్రదర్శించినట్లు తెలిపారు. జాకీర్ హుస్సేన్ ఇచ్చిన ప్రదర్శనలు.. రసభరితమైన బాణీలు.. రాబోయే తరాలకు చెందిన మ్యూజిక్ లవర్స్‌ను ప్రేరేపిస్తూనే ఉంటాయన్నారు. జాకీర్ కుటుంబసభ్యులు, స్నేహితులు, ప్రపంచ సంగీత లోకానికి సంతాపం చెబుతున్నట్లు మోదీ తన ట్వీట్‌లో వెల్లడించారు.



# బిఆర్ఎస్ ఖేల్ ఖతం అని తెలుసు

అందుకే కెసిఆర్ సభకు రావడం లేదు

మంత్రి కోమటిరెడ్డి సెటైర్లు

**హైదరాబాద్,డిసెంబర్16తెలుగు వెలుగు:**



ఐదుగురు ఉన్నప్పుడు ప్రతిపక్ష నేతగా భట్టి విక్రమార్క రోజూ సభకు వచ్చారని.. 38 మంది ఉన్న బీఆర్ఎస్ నాయకుడు కేసీఆర్ ఎందుకు రావడం లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ముఖ్యమంత్రి కంటే ఎక్కువ విలువ ప్రతిపక్ష నాయకుడికి ఉంటుందన్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ ఖతం అవుతుంది అని కేసీఆర్ ముందే తెలుసుకొని సభకు రావడం లేదన్నారు. అసెంబ్లీ లాబీల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మళ్లీ అధికారంలోకి వస్తామన్న నమ్మకం కేసీఆర్‌కు లేదని.. అందుకే అసెంబ్లీ వస్తలేరు అంటూ మంత్రి వ్యాఖ్యానించారు. కొడుకు , అల్లుడు , బిడ్డలను తాము పట్టించుకోమన్నారు. డీలిమిటేషన్‌లో 34 అసెంబ్లీ సీట్లు, 7 ఎంపీ సీట్లు పెరుగుతాయన్నారు. జమిలి డ్రాఫ్ట్ రెడీ అయిందన్నారు. మా సీఎం , మంత్రులు పబ్లిక్‌కి అందుబాటులో ఉంటున్నాము ప్రతిపక్ష హోదా లేకున్నా ఖర్గే, అదిర్ రంజన్ చౌదరి పార్లమెంట్‌కి వెళ్లారన్నారు. బ్జడెట్ సమావేశాల వరకు కొత్త మంత్రివర్గం రెడీ అవుతుందని ఆయన వెల్లడించారు.కాంగ్రెస్‌లో మంత్రి వర్గ విస్తరణలో ఎవరికి పదవులు అనేది ఎవరు చెప్పలేరన్నారు. ఈ విషయం పార్టీ అధిష్ఠానం, సీఎందే తుది నిర్ణయమన్నారు. పాలమూరు నుంచి శ్రీహరికి కచ్చితంగా మంత్రి పదవి.. ఇది మాత్రం చెప్పగలనన్నారు. నల్గొండలో 2018లో భూపాల్ రెడ్డిని వికలాంగుడు అనే సానుభూతితో గెలిపించారంటూ మంత్రి విమర్శించారు. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ ఓడారు.. నేనెంత అంటూ వ్యాఖ్యానించారు. కల్వకుర్తిలో ఎన్టీఆర్ మీద చిత్త రంజన్ ఇంట్లో నుంచి గెలిచారన్నారు. తన మీద గెలిచేందుకు బూర నర్సయ్య రూ.80 కోట్లు ఖర్చు పెట్టారని.. అయినా తానే గెలిచానన్నారు. ప్రతిపక్ష ఎంపీగా ఎన్నో రోడ్ ప్రాజెక్టులు తీసుకొచ్చామన్నారు. గడ్కరీ నిన్న సీఎంకు చెబుతూ.. వెంకన్న నాకు చోటా బాయ్ అన్నారన్నారు.

# రూ.79 వేల దిగువకు బంగారం.. రెండు సెషన్లలో రూ.4500 తగ్గిన వెండి..!

**తెలుగు వెలుగు ప్రతినిధి**



వరుసగా రెండో సెషన్‌లో బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.1,150 క్షీణించి రూ.78,350లకు చేరుకున్నది. శుక్రవారం 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.79,500 వద్ద ముగిసింది. 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.1,150 నష్టంతో రూ.77,950 వద్ద ముగిసింది. గత రెండు సెషన్లలో కిలో వెండి ధర రూ.4,500 తగ్గితే, తాజాగా సోమవారం రూ.300 పతనమై రూ.92,500లకు చేరుకున్నది. శుక్రవారం కిలో వెండి ధర రూ.92,800 వద్ద స్థిర పడింది. మార్కెట్లో అనిశ్చితికి తోడు అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైనప్పటి నుంచి బంగారం ధరలు దిగి వస్తున్నాయి.మల్టీ కమోడిటీ ఎక్ఛ్సేంజ్ (ఎంసీఎక్స్)లో ఫిబ్రవరి డెలివరీ తులం బంగారం ధర రూ.143 పతనమై రూ.77,279లకు చేరుకున్నది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో తులం బంగారం ధర రూ.76,904-రూ.77,295 మధ్య తచ్చాడింది. కిలో వెండి మార్చి డెలివరీ ధర రూ.319 పెరిగి రూ.91,320 వద్ద నిలిచింది. ఇక అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం 2.70 డాలర్లు వృద్ధి చెంది, 2,678.50 డాలర్లు పలికింది. కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ వెండి ధర 31.11 డాలర్ల వద్ద స్థిర పడింది.